జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 03 మే 2026 | సంపుటి: 19 | సంచిక: 56 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , వైశాఖ మాసము , తిథి: పూర్ణిమ - 22:55:30 వరకు నక్షత్రంస్వాతి - 28:35:51 వరకు కరణంవిష్టి - 10:03:09 వరకు, బవ - 22:55:30 వరకు పక్షంశుక్ల యోగంసిద్ధి - 21:12:02 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## బీమా రంగంలో వందశాతం విదేశీప్రత్యక్ష పెట్టుబడులు

**ఎల్ఐసిలో మాత్రం 20శాతానికే పరిమితం**

**చట్టానికి చేసిన మార్పులపై కేంద్రం నోటిఫై**

న్యూఢిల్లీ,మే2(ప్రజాజ్యోతి): బీమా రంగంలో ఆటోమేటిక్ రూట్‌లో 100 శాతం ఎఫ్‌డీఐ అంటే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను అనుమతిస్తూ

మిగతా1 2లో..

## కేసీఆర్ కోవర్ట్ ఉత్తమ్

**పౌరసరఫరాలో అత్యంత అవినీతి**

**నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ఆరోపణలు**

హైదరాబాద్,మే2(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ నేతలకు ఎంపీ ధర్మపురి అర్వింద్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. దేశవ్యాప్తంగా గ్యాస్ ధరలు పెరగడానికి కారణం తెలియక రాహుల్‌గాంధీ

మిగతా 2లో..

# లక్షల్లో లావాదేవీలు..

## విస్తరిస్తున్న ఆన్‌లైన్ బెట్టింగ్ భూతం




**ప్రమాదపుటంచున యువత జీవితం**

**ఆన్‌లైన్ బెట్టింగ్ బారిన పడుతున్న యువకులు, వ్యాపారస్తులు, ఉద్యోగులు సైతం**

**ఎంచుకున్న దారిలో గెలుపు కంటే నష్టాలే ఎక్కువ**

**బెట్టింగ్ కోసం భారీగా అప్పులు చేస్తున్న దుస్థితి**

**చాపకింద నీరులా విస్తరిస్తున్న అక్రమ బెట్టింగ్**

**ఆన్‌లైన్ బెట్టింగ్ కు అడ్డుకట్ట పడేదెలా..!?**

సమాజంలో మొబైల్ ఫోన్లు, ఇంటర్నెట్ విస్తరణతో పాటు ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ ప్రభావం ఆందోళనకర స్థాయికి చేరుతోంది. త్వరగా డబ్బు సంపాదించాలని ఆశపడి యువత పెద్దఎత్తున ఈ యాప్స్ వైపు ఆకర్షితులవుతున్నారని విశ్లేషకులు చెబుతున్నారు. క్రికెట్ మ్యాచ్‌లు, కాసినో గేమ్స్ పేరుతో నడిచే ఈ యాప్స్ ద్వారా రోజూ లక్షల రూపాయల లావాదేవీలు జరుగుతున్నట్లు సమాచారం. మొదట చిన్న మొత్తాలతో ప్రారంభించి గెలిచినట్లు భావించే యువత, తర్వాత భారీ మొత్తాల్లో పెట్టుబడులు పెట్టి తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. ఆశలు పెంచి, చివరికి అప్పుల బారిన పడేలా చేసే విధంగా ఈ యాప్స్ పనిచేస్తున్నాయని సామాజిక కార్యకర్తలు చెబుతున్నారు.

వనపర్తి, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి): సమాజంలో మొబైల్ ఫోన్లు, ఇంటర్నెట్ విస్తరణతో పాటు ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ ప్రభావం ఆందోళనకర స్థాయికి చేరుతోంది. త్వరగా డబ్బు సంపాదించాలని ఆశపడి యువత పెద్దఎత్తున ఈ యాప్స్ వైపు ఆకర్షితులవుతున్నారని విశ్లేషకులు చెబుతున్నారు. క్రికెట్ మ్యాచ్‌లు, కాసినో గేమ్స్ పేరుతో నడిచే ఈ యాప్స్ ద్వారా రోజూ లక్షల రూపాయల లావాదేవీలు జరుగుతున్నట్లు సమాచారం. మొదట చిన్న మొత్తాలతో ప్రారంభించి గెలిచినట్లు భావించే యువత, తర్వాత భారీ మొత్తాల్లో పెట్టుబడులు పెట్టి తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. ఆశలు పెంచి, చివరికి అప్పుల బారిన పడేలా చేసే విధంగా ఈ యాప్స్ పనిచేస్తున్నాయని సామాజిక కార్యకర్తలు చెబుతున్నారు.

**సిండికేట్‌గా నడుస్తున్న దందా..**

కొందరు గ్రూపులుగా ఏర్పడి ఇతర రాష్ట్రాల నుంచి బెట్టింగ్ యాప్స్‌కు అనుబంధంగా బుకీలుగా పనిచేస్తూ, సిండికేట్ ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నారని సమాచారం. వీరు యువకులు, వ్యాపారులు, ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని మొబైల్ బెట్టింగ్ ఐడీలు ఇచ్చి దందాలోకి లాగుతున్నారు. మొబైల్ రీచార్జ్ మాదిరిగా డబ్బులు తీసుకుని ఐడీల్లో అమౌంట్ జమ చేసి బెట్టింగ్ చేయిస్తున్నట్లు వినికిడి.

**కుటుంబాలపై తీవ్ర ప్రభావం**

ఈ బెట్టింగ్ వ్యసనం కారణంగా ఇప్పటికే జిల్లాలో పలు కుటుంబాలు అప్పుల బారిన పడుతున్నట్లు తెలుస్తోంది. కొందరు యువకులు రాత్రికి రాత్రే కోటీశ్వరులు కావాలనే ఆశతో అప్పులు చేసి బెట్టింగ్‌లో పాల్గొని ఆర్థికంగా దెబ్బతింటున్నారు. దీనివల్ల కుటుంబాల్లో కలహాలు, మానసిక ఒత్తిడి, ఆత్మహత్యా ప్రయత్నాల వంటి ఘటనలు పెరిగే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**యువత భవిష్యత్తు అంధకారం**

చదువు, ఉద్యోగాలపై దృష్టి పెట్టాల్సిన యువత ఈ వ్యసనానికి బానిసలవడం ఆందోళన కలిగిస్తోంది.

మిగతా 12లో..

## హర్మ్యూజ్ జలసంధిపై కొత్త నియమాలు

- పూర్తిగా మా ఆధీనంలోనే ఉండేలా చర్యలు
- ఇస్లామిక్ రివెల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ కీలక ప్రకటన



టెహ్రాన్,మే2(ప్రజాజ్యోతి): పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న ప్రస్తుత తరుణంలో ఇస్లామిక్ రివెల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ కీలక ప్రకటన చేసింది. చమురు సరఫరాలో కీలక మార్గమైన హోర్ముజ్ జలసంధిపై కొత్త సముద్ర నియమాలు అమలు చేయనున్నట్లు వెల్లడించింది. అరేబియా గల్ఫ్, హోర్ముజ్ జలసంధి మార్గాలపై తమ నియంత్రణను బలోపేతం చేసే ఉద్దేశంతో ఐఆర్‌జీసీ కొత్త నిబంధనలను అమలు చేయనున్నట్లు ఇరాన్ ప్రభుత్వ

మిగతా 12లో..



# ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

**రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం 6వేల కోట్లు చెల్లింపు**

**జూన్ 1లోగా ఆరోగ్య భద్రతా కార్డులను అందిస్తాం**

**ఉద్యోగ సంఘాలతో భేటీలో సీఎం రేవంత్ రెడ్డి**



హైదరాబాద్,మే2(ప్రజాజ్యోతి): వంద రోజుల్లో ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం రూ.6వేల కోట్లు చెల్లిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ నిధుల ఖర్చు ప్రాధాన్యతలు ఉద్యోగులే నిర్ణయిస్తారని చెప్పారు. ఉద్యోగుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం మరోమారు భరోసా ఇచ్చారు. ఈ మేరకు సంఘాల నాయకులతో శనివారం సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు పలు హామీలు ఇచ్చారు. పీఆర్సీపై తక్షణమే రిపోర్టు అందించాలని అధికారుల కమిటీని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. రిపోర్టు ఆధారంగా పీఆర్సీపై నిర్ణయం తీసుకుంటామని రేవంత్ భరోసా ఇచ్చారు. జూన్ 1లోగా ఆరోగ్య భద్రతా కార్డులనూ ఉద్యోగులకు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రతీ రెండు నెలలకోసారి గుర్తింపు సంఘాలు సమావేశమై సమస్యలపై ప్రభుత్వానికి రిపోర్టు అందించాలని

మిగతా 12లో..

## కర్మన్ ఘాట్ ఆంజనేయుడి సేవలో అభిషేక్ శర్మ

దర్శనం కల్పించిన ఆలయ అధికారులు



హైదరాబాద్,మే2(ప్రజాజ్యోతి): సన్‌రైజర్స్ హైదరాబాద్ స్టార్ ప్లేయర్ అభిషేక్ శర్మ హైదరాబాద్‌లోని కర్మన్‌ఘాట్ ఆంజనేయస్వామి ఆలయాన్ని సందర్శించాడు. శనివారం స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశాడు. అతడికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దీనికి సంబంధించిన ఫొటోలను అభిషేక్ శర్మ.. తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశాడు. దీంతో అవి సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. గతంలో కూడా అతడు నగరంలోని బల్కంపేట ఎల్లమ్మ, జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి దేవాలయాలను దర్శించుకున్నాడు. ఆదివారం సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు కోల్‌కతా నైట్ రైడర్స్‌తో ఉప్పల్ వేదికగా తలపడనుంది. ఈ నేపథ్యంలో నగరానికి వచ్చిన అభిషేక్ శర్మ.. ప్రముఖ ఆలయాలను దర్శించుకుంటున్నాడు. ఇదిలా

మిగతా 12లో..

## అమెరికాలోనే ఇంధన ధరల మోత

**సర్వీసులను నిలిపివేసిన స్పిరిటి ఎయిర్‌లైన్స్ సంస్థ**

న్యూయార్క్,మే2(ప్రజాజ్యోతి): ఇంధన ధరల పెరుగుదలతో కష్టాల్లో కూరుకుపోయిన అమెరికా విమానయాన సంస్థ స్పిరిట్ ఎయిర్‌లైన్స్ తమ ఫ్లైట్ సర్వీసులు అన్నిటినీ రద్దు చేశామని తాజాగా ప్రకటించింది. త్వరలో అన్ని కార్యకలాపాలకు ఫుల్ స్టాప్ పెడతామని శనివారం ప్రకటించింది.

మిగతా 12లో..

## గ్లోబల్ బిజినెస్ హబ్‌గా తెలంగాణ

ఎక్స్‌ప్లోర్ టు ఎక్స్‌పాండ్ లోగో ఆవిష్కరణలో శ్రీధర్ బాబు




హైదరాబాద్,మే2(ప్రజాజ్యోతి): తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు 'ఎక్స్‌ప్లోర్ టు ఎక్స్‌పాండ్ ఇటూ ఇ ' అనే అంతర్జాతీయ వేదిక లోగోను అధికారికంగా ఆవిష్కరించారు. ఈ వేదిక ద్వారా తెలంగాణలోని వ్యాపారులు, ఎగుమతిదారులు, విద్యార్థులు, స్టార్టప్‌లు, నిపుణులు అంతర్జాతీయ అవకాశాలను అన్వేషించి ప్రపంచ స్థాయిలో విస్తరించే అవకాశాలు కల్పించబడతాయి. ఈ సందర్భంగా మంత్రి

మిగతా 12లో..

## మందుపాతర పేలి ముగ్గురు జవాన్ల మృతి

2లో



## సర్వోదయ తెలంగాణ కోసం పాంచజన్యం పూరించాం

- అన్ని వర్గాల ప్రజల సంక్షేమం లక్ష్యంగా పోరాటం
- ప్రజలకు విద్య, వైద్యం కోసం ప్రత్యేక దృష్టి
- ప్రతి అంశంపైనా స్పష్టమైన విధానంతో సాగుతాం
- మీట్‌ద ప్రెస్ కార్యక్రమంలో కల్వకుంట్ల కవిత




హైదరాబాద్,మే2(ప్రజాజ్యోతి): తెలంగాణ రక్షణసేన ఐదు అంశాలను ప్రధాన అజెండాగా తీసుకుందని కల్వకుంట్ల కవిత అన్నారు. పాంచజన్యం పూరించామని, ఇక విజయపథంలోకి దూసుకు పోతామని అన్నారు. సర్వోదయ తెలంగాణ లక్ష్యంగా పోరాటం చేస్తామని అన్నారు. ఎంత పెద్ద ఆరోగ్య సమస్య వచ్చినా.. పేదలకు ఉచితంగా వైద్యం అందిస్తామన్నారు.

మిగతా 12లో..

# సంపాదకీయం

## ప్రభుత్వాల్లో లోపించిన ఆర్థిక క్రమశిక్షణ !

తెలుగు రాష్ట్రాల్లో ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉంది. ఉద్యోగుల బకాయిలను చెల్లించలేని దుస్థితిలో తెలంగాణ ప్రభుత్వం ఉంది. ఏపిలో కిందామీదా పడి కేంద్రం నుంచి కొన్ని గ్రాంటలు తెచ్చుకుని సర్దుకుంటున్నారు. ఎన్‌డిఎలో చంద్రబాబు కీలకం కావడంతో ఇప్పుడు కేంద్రం ఆయన పాదాక్రాంతం అవుతోంది. చంద్రబాబును కేంద్రమంత్రులు పొగిడేస్తున్నారు. పథకాలకు సంబంధించి నిధులను ఆగమేఘాల మీద విడుదల చేస్తున్నారు. అయినా ఆర్థిక క్రమశిక్షణ ఇరు రాష్ట్రాల్లో కనిపించడం లేదు. తెలంగాణ ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క లెక్కలు సరిగా వేయడం లేదు. దుబారా ఖర్చులకు విదల్చడం తప్ప, అసలు వ్యవహారాల్లో పెద్దగా పట్టించుకోవడం లేదు. పెన్షనర్లు, ఉద్యోగులకే 8వేల కోట్ల బకాయలు ఉన్నాయంటే ఎంత దౌర్భాగ్యంగా ప్రభుత్వం నడుస్తుందో చెప్పవచ్చు. ఈ మధ్యే వేయికోట్లు విడుదల చేశారు. ఇకనుంచి నెలనెలా వేయికోట్లు విడుదల చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అయితే ఉద్యోగులకు వారికి చెల్లించాల్సిన మొత్తాలను చెల్లించకుండా పోవడం దారుణం. అది గత కెసిఆర్ ప్రభుత్వమైనా, ఇప్పుడున్న రేవంత్ ప్రభుత్వమైనా వైఫల్యంగానే చూడాలి. జీతాలు 1వ తారీఖున వేస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం మరింత అసమర్థతగా చూడాలి. దుబారా ఖర్చులు, దుబారా పథకాలు, హెలికాప్టర్ తిరుగుళ్లు మాత్రం ఆగడం లేదు. అందుకే ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల విషయంలో ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం రెండున్నరేళ్లుగా నాన్చివేత ధోరణి కొనసాగించింది. ఆర్థికంగా భారం పడని సమస్యలు కూడా పరిష్కారానికి నోచుకోకపోవడంతో ఉద్యోగుల్లో అసంతృప్తి పేరుకుపోతోంది. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం జిల్లాల్లో కలెక్టర్లు, రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమావేశమై ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాల్సి ఉండగా వారూ పట్టించుకోవడం లేదు. ప్రభుత్వ యంత్రాంగంలో జవాబుదారీతనం లోపించడంవల్ల ఇలా జరుగుతోందని అనుకోవాలి. అధికార యంత్రాంగంలో బాధ్యతా రాహిత్యం వారసత్వంగా కొనసాగుతోంది. ఇకపోతే ఉద్యోగులు కూడా లంచాలకు మరిగారు. చిన్నపనికి కూడా లంచం లేనిదే ఫైలు ముట్టడం లేదు. అంతెందుకు మాట్లాడడం లేదు. పంచాయితీల్లో వేయి తడపనిదే మాట్లాడడం లేదంటే అవినీతి ఎంతగా పెరిగిందో చూడవచ్చు. జిల్లాలు పెరిగితే కలెక్టర్లకు పనులు సులువవుతాయని అనుకున్నారు. కానీ అసలు కలెక్టర్లు తమ క్షేత్ర పరిధిలో పర్యవేక్షించడం మానేశారు. గ్రామస్థాయిలో ఉద్యోగులపై అజమాయిషీ కనిపించడం లేదు. ఫలితంగా సమస్యలు పేరుకుపోవడమే కాకుండా కొత్త సమస్యలు తరుముకు వస్తున్నాయి. దీనికితోడు మంత్రుల్లో కూడా బాధ్యత కనిపించడం లేదు. ఎవరు కూడా సమస్యను పరిష్కరించాలన్న చొరవ చూపడం లేదు. ఆర్థికమంత్రి భట్టి చొరవ చూపి ఉంటే ఉద్యోగుల బకాయిలు ఇలా పేరుకు పోయేవి కావు. ఎంతసేపు ఆరు గ్యారెంటీలను అమలు చేశాం..మాది ప్రజాప్రభుత్వం అంటూ పోజులు ఇవ్వడం తప్ప ఏమీ చేయడం లేదు. అంతెందుకు జర్నలిస్టుల అక్రిడేషన్ల సమస్యకూడా రెండున్నరేళ్ల అయినా సక్రమంగా పరిష్కరించలేకపోయరు. అసమర్థ మంత్రులు, అధికారుల వల్లనే పరిస్థితి మరింత అయోమయంగా మారింది. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు కొండల్లా పేరుకుపోతున్నా, రెండున్నరేళ్లుగా డిప్యూటి సిఎం భట్టి నోరు మెదపలేదు. ఆర్థికశాఖ చూస్తున్న ఆయన దీనిపై దృష్టి పెట్టలేదు. బకాయిలు అందక పలువురు పెన్షనర్లు న్యాయస్థానం తలుపు తట్టడం, ప్రభుత్వానికి కోర్టు అక్షింతలు వేయడం జరిగినా తక్షణంగా సమస్యను పరిష్కరించలేక పోయారు. అందుకు కారణం లేకపోలేదు. ఉన్న డబ్బులు పందేరాలకు సరిపోతోంది. కొత్త పథకాలతో ప్రజలను బురిడీ కొట్టించేందుకు తయారవుతున్నారు. కమిషన్ల లేనిదే బిల్లులు పాస్ కావడం లేదని లోకం కోడై కూస్తున్నా మేల్కోవడం లేదు. నిజానికి పెన్షన్లు ఆపడం, బకాయిలు చెల్లించకపోవడం అన్నది కెసిఆర్ హయాంలోనే పెద్ద ఎత్తున జరిగింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అదే అమలు చేయడంతో బకాయిలు కొండల్లా పేరుకు పోయాయి. బకాయిల చెల్లింపు అనేది ప్రభుత్వం బాధ్యత. నిధుల కొరత అని ఈ బాధ్యత నుంచి తప్పించుకోలేరు. తెలంగాణ ప్రభుత్వమే కాదు. ఆంధప్రదేశ్ ప్రభుత్వం కూడా ఆర్థిక సంక్షోభంలోనే ఉంది. మిగతా రాష్ట్రాలు కూడా ఈ జాబితాలో చేరబోతున్నాయి. ఇందుకు ఉచిత పథకాలు తెల్ల ఏనుగుల్లా సవారీ చేస్తున్నాయని గుర్తించడం లేదు. ప్రభుత్వాలు అప్పుల ఊబిలో కూరుకుపోవడానికి రాజకీయ పార్టీల ఉచిత పథకాల తీరే కారణం. ఇందులో ఎటువంటి మొహమాటం అక్కర్లేదు. వివిధ స్థాయిలలో నిర్లక్ష్యం ప్రవేశించడంతో జవాబుదారీ తనం లోపించింది. సమస్య ఏదైనా దాన్ని పరిష్కరించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిదే. ఆయన కిందిస్థాయిలో ఏం జరుగుతందో తెలుసుకోవడం లేదు. ప్రభుత్వంపై పట్టు సాధించలేక పోతున్నారు. దీనికితోడు కాంగ్రెస్‌లో సొంత నిర్ణయాలు తీసుకునే వెసలుబాటు ఉండదు. మొత్తంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సమస్యల ఊబిలో చిక్కుకుపోతోంది. ఆర్థిక కష్టాలు ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అలవిగాని హామీల అమలుకు ప్రయత్నించి, అది సాధ్యం కాక ప్రభుత్వం చతికిలపడుతోంది. రైతుబంధు వంటి పథకాన్ని కూడా విడతల వారీగా అమలు చేయాల్సిన దుస్తితి కొనితెచ్చుకున్నారు. అప్పులు చేయడం, వడ్డీలకు చెల్లించడం నిత్యకృత్యంగా మారింది. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకే ఎనిమిది వేల కోట్లకు పైగా చెల్లించాల్సి ఉందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. బిల్లుల చెల్లింపులో ప్రాధాన్యాలు పాటించకపోవడం,రాజకీయ పలుకుబడిని బట్టి చెల్లింపులు చేయడం వల్ల వివిధ వర్గాల ప్రజల్లో అసంతృప్తి నెలకొంటోంది. చిన్నచిన్న సమస్యలను కూడా పరిష్కరించలేకుండా, అభివృద్ధి పనులు చేయకుండా మళ్లీ అధికారంలోకి వస్తామని హుంకరిస్తే..ప్రజలు ఆదరించాలని గుర్తించాలి. అధికారం అన్నది ప్రజల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి ఉందని గుర్తించి మసలుకుంటే మంచిది.

## పెన్షన్ల పంపిణీలో నిర్లక్ష్యం

నల్గొండ,మే2(ప్రజాజ్యోతి): నల్లగొండ జిల్లా నకిరేకల్ మున్సిపాలిటీలో పింఛన్ల పంపిణీలో ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిపై మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. నకిరేకల్ మున్సిపాలిటీలో దాదాపు 3000 మంది పెన్షన్‌దారులు ఉన్నారని.. కానీ ప్రస్తుతం ఒకే కేంద్రంలో పెన్షన్ పంపిణీ చేయడం వల్ల వృద్ధులు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎండాకాలంలో గంటల తరబడి నిలబడి పెన్షన్లు తీసుకోవడం వారికి మరింత కష్టంగా మారిందని పేర్కొన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని కనీసం నాలుగు కేంద్రాల్లో పెన్షన్ పంపిణీ చేపట్టాలని చిరుమర్తి లింగయ్య సూచించారు. బాబాసాహెబ్ గూడెం, మూసీ రోడ్, చీమలగడ్డతో పాటు అదనంగా మరో కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేస్తే ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. అలాగే టెంట్లు, తాగునీటి సదుపాయం, కూర్చునే ఏర్పాట్లు తప్పనిసరిగా కల్పించాలని డిమాండ్ చేశారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఇలాంటి సదుపాయాలు కల్పిస్తూ సక్రమంగా పెన్షన్లు పంపిణీ చేశామని గుర్తుచేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో పెన్షన్ తీసుకోవడానికి వచ్చిన వృద్ధులు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చిరుమర్తి లింగయ్య ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే చర్యలు చేపట్టి, అందరికీ సులభంగా పెన్షన్ అందేలా చూడాలని డిమాండ్ చేశారు. మకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.. వెంటనే చర్యలు తీసుకొని, అందరికీ సులభంగా మరియు గౌరవంగా పెన్షన్ పంపిణీ చేయాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య డిమాండ్ చేశారు.

# ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

మొదటిపేజీ తరువాయి..

పేర్కొన్నారు. ప్రభుత్వం ఏ పథకాన్ని ప్రకటించినా ఉద్యోగులు భుజాన వేసుకుని పని చేశారని ప్రశంసించారు. వారి సహకారంతోనే ప్రభుత్వ సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేయగలుగుతున్నామని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగుల కోసమే మొదటి నిర్ణయం తీసుకున్నామని గుర్తు చేశారు. ఉద్యోగులకు ప్రతీ నెలా మొదటి తారీకునే జీతాలు అందేలా చర్యలు చేపట్టినట్లు రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఉద్యోగ సంఘాలు స్వేచ్ఛగా ఎన్నికలు నిర్వహించుకునేలా అవకాశం కల్పించామన్నారు. ఉద్యోగుల బదిలీల విషయంలో గందరగోళం తలెత్తకుండా ప్రణాళిక ప్రకారం చేసినట్లు చెప్పుకొచ్చారు. ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న టీచర్ల బదిలీలనూ ఎలాంటి వివాదం లేకుండా పూర్తి చేశామన్నారు. ఉద్యోగుల ఆరోగ్య భద్రతా కార్డుల ప్రతిపాదనపైనా ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందన్నారు. ఈ రెండేళ్ల ప్రజా ప్రభుత్వంలో 67,760 ఉద్యోగ నియామకాలు చేపట్టినట్లు ఆయన చెప్పుకొచ్చారు. 'ఇది ఫ్రెండ్లీ ప్రభుత్వం.. మీ సమస్యలను పరిష్కరించే బాధ్యత మాది' అంటూ సీఎం రేవంత్ రెడ్డి భరోసా కల్పించారు.



# గ్లోబల్ బిజినెస్ హబ్‌గా తెలంగాణ

మొదటిపేజీ తరువాయి..

శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ఇలాంటి అంతర్జాతీయ వేదికలు వ్యాపారవేత్తలకు, ఎగుమతిదారులకు, యువతకు కొత్త అవకాశాలను తీసుకువస్తాయని అన్నారు.

తెలంగాణను గ్లోబల్ బిజినెస్ హబ్‌గా నిలబెట్టడంలో ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. వ్యాపారులు, ఎగుమతిదారులు, విద్యార్థులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేసి ముందుకు తీసుకెళ్తున్న సందీప్ కుమార్ ను ఈ సందర్భంగా మంత్రి అభినందిస్తూ, తెలంగాణ ప్రతిభను ప్రపంచానికి చేర్చే మంచి ప్రయత్నమని ప్రశంసించారు. ఈ సిరీస్‌లో భాగంగా మొదటి అంతర్జాతీయ మిషన్ సింగపూర్‌లో మే 21 నుంచి 24 వరకు నిర్వహించనున్నారు. ఈ పర్యటనలో వ్యాపార అవకాశాలు, భాగస్వామ్యాలు, అంతర్జాతీయ నెట్‌వర్కింగ్, మార్కెట్ అవగాహనపై ప్రత్యేకంగా దృష్టి సారించనున్నారు. తదుపరి దశలో ఇతర దేశాల్లో కూడా ఇలాంటి మిషన్లు నిర్వహించి ఈ కార్యక్రమాన్ని గ్లోబల్ సిరీస్‌గా విస్తరించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఎక్స్‌ప్లోర్ టు ఎక్స్‌పాండ్ (ఇ2ఇ) అనేది అంతర్జాతీయ మార్కెట్లను పరిచయం చేసే ఒక సమగ్ర కార్యక్రమం. ఇందులో బిజినెస్ డెలిగేషన్లు, ఎగుమతి ప్రోత్సాహక పర్యటనలు, విద్యార్థుల గ్లోబల్ ఎక్స్‌పోజర్ ప్రోగ్రామ్‌లు, ఇంటర్న్‌షిప్ అవకాశాలు, వ్యూహాత్మక నెట్‌వర్కింగ్ కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఈ వేదిక స్థానిక ప్రతిభను అంతర్జాతీయ అవకాశాలతో అనుసంధానించే వంతెనగా పనిచేస్తుంది.

# సర్వోదయ తెలంగాణ కోసం పాంచజన్యం పూరించాం

మొదటిపేజీ తరువాయి..

బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో కవిత మాట్లాడారు. పేదలకు నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం అందాలన్నదే తమ లక్ష్యం అన్నారు. ధాన్యం కొనుగోళ్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు రోజులతరబడి పడిగాపులు కాస్తున్నారు. ధాన్యం కుప్పల పైనే ప్రాణాలు విడుస్తున్నారు. ప్రభుత్వాలు ఇస్తున్న హామీల వల్ల ఉపాధి అంటే హాస్యాస్పదమైంది. మేం చెప్పే ఉపాధి కల్పన అంటే.. ప్రభుత్వ ఉద్యోగాలు మాత్రమే కాదు. యువత, మహిళలు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి. యువత, మహిళలను వ్యాపారులుగా తీర్చిదిద్దే ప్రణాళికలు రూపొందిస్తున్నాం. రూ.2 లక్షల నుంచి రూ.20 కోట్ల వరకు రుణాలు ఇచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. ప్రభుత్వాలు భర్తీ చేయని బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తాం అని కవిత పేర్కొన్నారు. తెలంగాణలో కొత్త రాజకీయ శక్తిగా వస్తామని చెప్పాం.. వచ్చామని టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. . అన్ని అడ్డంకులను అధిగమించి తెలంగాణ రక్షణ సేన పేరుతో రాజకీయ వేదికను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 20 ఏళ్లుగా కొనసాగుతున్న తెలంగాణ జాగృతి స్వచ్ఛంద సంస్థ అలాగే కొనసాగుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల సమస్యలపై తెలంగాణ రక్షణ సేన పోరాటం చేస్తుందని, సర్వోదయ తెలంగాణ లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు. పాంచజన్యం పేరుతో ఐదు ప్రాధాన్య అంశాలను తీసుకున్నట్లు కవిత తెలిపారు. ఇప్పుడు ప్రతిపక్షంగా ఉన్నా, భవిష్యత్తులో అధికారంలోకి వచ్చినా ప్రధాన ఫోకస్‌గా ఉంటాయని చెప్పారు. ప్రజల ఆదాయంలో 60 శాతం విద్య, వైద్యం కోసమే ఖర్చవుతోందని.. దీని వల్ల సేవింగ్స్ సాధ్యం కావడం లేదని తెలిపారు. ప్రభుత్వం ఉచిత విద్య ఇస్తున్నా 75 శాతం మంది ప్రైవేటు సంస్థల్లో చదువుతున్నారని, వారందరికీ కూడా ఉచిత విద్య అందించేందుకు అన్ని లెక్కలు వేసినట్లు తెలిపారు. వైద్యం విషయంలో క్యాన్సర్ వంటి వ్యాధులతో చికిత్సకు డబ్బుల్లేక చనిపోతున్న పరిస్థితి ఉందని కవిత అన్నారు. తెలంగాణ రక్షణ సేన ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్ని లక్షలు ఖర్చైనా ప్రజల వైద్యం కోసం తెలంగాణ రక్షణ సేన ప్రభుత్వం వెనుకడుగు వేయదని హామీ ఇచ్చారు. రైతన్నలకు ఆత్మగౌరవం కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని కవిత అన్నారు. ప్రస్తుతం కల్లాల దగ్గరే వడ్లు పడి ఉండటం, కొనుగోలు కేంద్రాలు తెరవాలని ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఉందని విమర్శించారు. రైస్ ఎగుమతి చేసే అవకాశాలున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఓ రైతు మక్కల కొనుగోలు కేంద్రంలోనే మరణించిన సంఘటనను ప్రస్తావించిన కవిత.. రైతు ప్రాణానికి విలువ లేకపోవడం బాధాకరమన్నారు. రైతన్నలకు మేలు చేసే విషయంలో తాము చాలా సీరియస్‌గా పనిచేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఉపాధి అంటే ఒక జోక్‌గా మారిందని.. యువత అవసరాలను ప్రభుత్వం అర్థం చేసుకోవడం లేదని కవిత విమర్శించారు. 18-25 ఏళ్ల జెన్ జీ యువతను నమ్ముతున్నట్లు చెప్పారు. మంచి ఆలోచనలతో వచ్చే 25-45 ఏళ్ల వారికి రూ.2 లక్షల నుంచి రూ.20 కోట్ల వరకు రుణాలు ఇచ్చి ఉపాధి కల్పిస్తామని ప్రకటించారు. యువత ఉద్యోగాలు వెతకకుండా ఉద్యోగాలు ఇచ్చేలా తయారవ్వాలని.. గూగుల్, వాట్సాప్ లాంటి సంస్థలు తెలంగాణ నుంచి రావాలని ఆకాంక్షించారు. సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక శాఖ ఏర్పాటు చేసి వారి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. 65 ఏళ్లు దాటి రిటైర్డ్ అయిన ఐఏఎస్, ఐపీఎస్‌లకు కూడా బ్యాంకులు రుణాలు ఇవ్వటం లేదన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. అగ్రవర్ణాల్లోని పేదలు, దివ్యాంగులు, మాజీ మావోయిస్టులు, మాజీ సైనికులు, అందరికీ ఇళ్లు కట్టించడం సామాజిక న్యాయమేనని కవిత వివరించారు. అమ్మలా పాలన చేస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, తమ పాలన అలాంటిదే అని కవిత పేర్కొన్నారు. ఇకపోతే తండ్రిగా కెసిఆర్‌ను విమర్శించలేదని, బిఆర్ఎస్ అధ్యక్షుడిపైనే విమర్శలు చేశామన్నారు. తాతు తలపెట్టిన ఐదు అంశాలపై పెద్ద కసరత్తు చేశామని, తమవద్ద ప్రణాళిక ఉందని అన్నారు.




# సైబర్ క్రైమ్ పోలీసులు భారీ ఆపరేషన్

హైదరాబాద్,మే2(ప్రజాజ్యోతి): ఆన్‌లైన్ బెట్టింగ్, నకిలీ పెట్టుబడి స్కామ్‌లపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టారు. ఏప్రిల్ నెలలోనే 184 సోషల్ మీడియా ప్రొఫైల్స్‌ను తొలగించగా.. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో 801 ఫేక్ యాడ్స్‌ను గుర్తించారు. అమాయకులను టార్గెట్ చేసి వారిని బెట్టింగ్, ఇన్వెస్ట్‌మెంట్ స్కామ్‌ల వైపు మళ్లించే ప్రొఫైల్స్‌పై పోలీసులు ఉక్కుపాదం మోపారు. డీప్‌ఫేక్ వీడియోలను ఉపయోగించి ప్రజలను మోసం చేసే ప్రయత్నాలు కూడా వెలుగులోకి వచ్చాయి. ఐపీఎల్ పేరుతో అక్రమ బెట్టింగ్‌ను ప్రోత్సహించే ఈ ప్రొఫైల్స్ ద్వారా యువతను ఆకర్షించి మోసం చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నిరంతర సైబర్ పెట్రోలింగ్‌లో భాగంగా ఇప్పటివరకు 427 సోషల్ మీడియా ప్రొఫైల్స్‌ను, 1,903 పెయిడ్ ప్రమోషనల్ అడ్వటంల్ల÷జ్‌మెంట్లను గుర్తించి తొలగించారు. ఈ ప్రొ÷ల్స్‌తో సంబంధం ఉన్న వ్యక్తులను గుర్తించేందుకు పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఇప్పటికే 6 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. అక్రమ డబ్బు మార్గాలపై దృష్టి సారించిన పోలీసులు.. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## బీమా రంగంలో వందశాతం విదేశీప్రత్యక్ష పెట్టుబడులు

మొదటిపేజీ తరువాయి..

చట్టానికి చేసిన మార్పులను కేంద్రం తాజాగా నోటిఫై చేసింది. ఈ మేరకు ఆర్థిక శాఖ ఒక నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. అయితే, ఎల్‌ఐసీలో మాత్రం ఈ తరహా పెట్టుబడులు 20 శాతానికి పరిమితమని కూడా ఆర్థిక శాఖ తన ప్రకటనలో స్పష్టం చేసింది. దీంతో, విదేశీ పెట్టుబడి దారులు భారతీయ ఇన్సూరెన్స్ కంపెనీల్లో నేరుగా పెట్టుబడి పెట్టేందుకు మార్గం సుగమమైంది. అయితే, ఈ పెట్టుబడులకు ఐఆర్‌డీఏ అనుమతులు అవసరమని కూడా ఆర్థిక శాఖ తన ప్రకటనలో తెలిపింది. బీమా కంపెనీల్లో ఆటోమేటిక్ రూట్‌లో విదేశీ పెట్టుబడులను 74 శాతం నుంచి 100 శాతానికి పెంచుతూ పార్లమెంటు గతేడాది కొత్త బిల్లును ఆమోదించిన విషయం తెలిసిందే. సబ్కా బీమా సబ్కీ రక్షా బిల్లు పేరిట ఇన్సూరెన్స్ చట్టంలో సవరణలకు పార్లమెంటు ఆమోదం తెలిపింది. బిల్లుపై చర్చ సందర్భంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ బిల్లుతో ఇన్సూరెన్స్ రంగంలోకి మరిన్ని పెట్టుబడులు వస్తాయని అన్నారు. దేశ నలుమూలలకూ ఇన్సూరెన్స్ సేవలు విస్తరిస్తాయని చెప్పారు. ఇప్పటికే విదేశీ పెట్టుబడులకు మార్గాలు ఉన్నప్పటికీ చేయాల్సింది ఇంకా ఎంతో ఉందని కూడా ఆర్థిక మంత్రి అభిప్రాయపడ్డారు. వివిధ కారణాలతో భారత్‌లో భాగస్వామ్య కంపెనీలు లభించక మిన్నకుండి పోయిన విదేశీ కంపెనీలు దేశంలోకి వస్తాయని చెప్పారు. ఇది అంతిమంగా వినియోగదారులకు లాభం చేకూరుస్తుందని మంత్రి అన్నారు. ఈ రంగంలో పోటీ పెరిగి యూజర్లకు ఇన్సూరెన్స్ ప్రీమియంల భారం తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కేసీఆర్ కోవర్ట్ ఉత్తమ్

మొదటిపేజీ తరువాయి..

పిల్ల చేష్టలు చేస్తున్నారని మండిపడ్డారు. చెప్పులు, దుస్తులు సరిగా వేసుకోవడానికి రాని వ్యక్తి దేశంలో ప్రధాన విపక్ష పార్టీ లీడర్ అనుకోవడానికి సిగ్గుగా ఉందన్నారు. శనివారం ఎంపీ మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక చేసిందేమీ లేదని విమర్శించారు. కుటుంబ సభ్యుల ఆస్తులు పెంచుకోవడంపైనే రేవంత్‌కు శ్రద్ధ అంటూ వ్యాఖ్యానించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి.. కేసీఆర్ కోవర్ట్ అని ఎంపీ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క సివిల్ సప్లై శాఖలోనే అత్యంత అవినీతి జరుగుతోందని అన్నారు. ఇరిగేషన్ శాఖలో కేసీఆర్ కోవర్టులనే ఉద్యోగులుగా పెట్టుకున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం కంటే భారీ అవినీతి.. ఉత్తమ్ శాఖలో జరుగు తోందని అన్నారు. కాళేశ్వరం అవినీతిలో కేసీఆర్ కుటుంబాన్ని కాపాడుతోంది రేవంత్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి అంటూ ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

## బతుమ్మకుంట ముమ్మాటికీ చెరువే

**అక్కడ చెరవు పదెకరాల్లో ఉన్నట్లు నాసా చిత్రాలు ఉన్నాయి**

**ఎడ్ల సుధాకర్ హైకోర్టుకు వెళ్లడంపై హైడ్రా కమిషనర్ వివరణ**

హైదరాబాద్,మే2(ప్రజాజ్యోతి): హైదరాబాద్ బతుకమ్మ కుంట చెరువు భూమి తనదే అని, అక్కడ తాను వ్యవసాయం కూడా చేసినట్లు హైకోర్టును ఎడ్ల సుధాకర్ ఆశ్రయించిన క్రమంలో అందుకు ఆధారాలు లేవని, అయినా చెరువును ఆక్రమించి వ్యవసయాం చేయడం కూడా నేమేనని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. ఈ అంశం ఇటీవల పెద్దఎత్తున చర్చకు తెరలేపింది. దీనిపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ తాజాగా స్పందించారు. బతుకమ్మ కుంటను హైడ్రా అభివృద్ధి చేయడంపై ఎడ్ల సుధాకర్ పిటిషన్ వేశారని తెలిపారు. 1986 నాటి అన్ రిజిస్టర్డ్ సేల్ అగ్రిమెంట్ మాత్రమే ఆయన వద్ద ఉందని.. రిజిస్టర్డ్ అగ్రిమెంట్ ఉంటేనే రూల్ ప్రకారం చెల్లుబాటు అవుతుందని రంగనాథ్ అన్నారు. బతుకమ్మ కుంట అభివృద్ధిపై డివిజన్ బెంచ్‌కు సుధాకర్ వెళ్లారని.. కంటెంప్ట్ ఆర్డర్‌లో కోర్టు తమను తప్పుపట్టిందని హైడ్రా కమిషనర్ చెప్పారు. డివిజన్ బెంచ్ ఆదేశాల ప్రకారం అక్కడ బోర్డులు, ఇతర నిర్మాణాలు తొలగించామని వెల్లడించారు.

హైకోర్టు ఆదేశాలను తాము పాటిస్తామని స్పష్టం చేశారు. సుధాకర్ అసలు అక్కడ చెరువే లేదని అంటున్నారని.. కానీ 1990 నాటి నాసా శాటిలైట్ ఫొటోల్లో బతుకమ్మ కుంట కనిపిస్తోందన్నారు. 1970లో భారతీయ సర్వే ఆఫ్ ఇండియా నీటి సర్వేల్లోనూ పూర్వం నుంచే చెరువు ఉన్నట్లు తేలిందన్నారు. ఎర్రకుంట పేరుతో 1975 పహనీలలో 563/-1తో బతుకమ్మ కుంట ఉందన్నారు. సుధాకర్ భూమిని చెరువుగా మార్చామనేది నిజం కాదని.. తమ వద్ద ఉన్న అన్ని ఆధారాలను కోర్టుకు సమర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు నార్సింగ్‌లోని ముష్కిమ్ చెరువు ఆక్రమణ కూల్చివేతలపై ముందుగానే సమాచారం ఇచ్చామని హైడ్రా కమిషనర్ తెలిపారు. సున్నం చెరువు బాధితులతో సమావేశం ఏర్పాటు చేశామని.. సీఎం ఆదేశాలతో వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కూడా ఇస్తున్నట్లు వెల్లడించారు. ఐలాపూర్‌లో ప్రభుత్వ భూమి ఆక్రమణలపైనా డ్రైవ్ చేసినట్లు చెప్పుకొచ్చారు. ఇప్పటివరకూ హైడ్రా 2,093 ఎకరాల భూమిని రికవరీ చేసిందన్నారు. ఇప్పుడున్న మార్కెట్ ధర ప్రకారం ఆ భూముల విలువ రూ.80 వేల కోట్ల వరకు ఉంటుందని రంగనాథ్ తెలిపారు. హైడ్రా పరిధిలో 90 ఎఫ్ఐఆర్‌లు ఇప్పటివరకు నమోదయ్యాయని వెల్లడించారు. ఫాతిమా కాలేజ్ విషయంలో హైకోర్టు ఆదేశాలతో ఎఫ్‌టీఎల్ డిమార్కింగ్ చేయాలని రంగనాథ్ చెప్పుకొచ్చారు.

# ప్రభుత్వం అందించే ఫలాలు ప్రజలకు మెరుగ్గా అందించటమే "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" ముఖ్య ఉద్దేశ్యం





## – జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే 2, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని జేకే ఫంక్షన్ హాల్ వేదికగా "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, తెలంగాణ గీతాలాపనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, ప్రభుత్వం అందించే ఫలాలు ప్రజలకు మెరుగ్గా అందించటమే "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గస్థాయి సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. ఇప్పటికే గ్రామీణ పట్టణ ప్రాంతాలలో 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుధ్యం, పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్, విద్య, వైద్యం, అరైవ్ అలైవ్ వారోత్సవాల కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించమని అన్నారు. వచ్చేవారం రైతు వారోత్సవాలు, తదితర కార్యక్రమాలు ప్రణాళిక అనుగుణంగా నిర్వహిస్తామని చెప్పారు. ప్రభుత్వం పేదల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలుపరుస్తుందని, త్వరలోనే ఇందిరమ్మ జీవిత బీమా, ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్, తదితర మరిన్ని నూతన పథకాల అమలుకు శ్రీకారం చుట్టబోతుందని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలందరికీ అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో, డివిజన్ స్థాయిలలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. దరఖాస్తుల పరిష్కారానికి నిర్దిష్ట గడువు ఉంటుందని చెప్పారు. ఇటీవల వెల్లడైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో నిర్మల్ జిల్లా రాష్ట్రంలోనే ఉత్తమ స్థానంలో నిలిచిందని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని మంచి ఫలితాలు సాధిస్తామని తెలిపారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుంది– ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ప్రభు త్వం ప్రజలతో మమేకం అయ్యేందుకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అనే 99 రోజుల ప్రత్యేక ప్రణాళిక కార్యక్రమాన్ని అమలుపరు స్తుందని వివరించారు. ప్రభుత్వము అమలు పరుస్తున్న పథకాల వల్ల ఖానాపూర్ నియోజకవర్గ ప్రజలు ఎంతో లబ్ధి పొందుతున్నారని చెప్పారు. ఖానాపూర్ నియోజక వర్గానికి 6 వేల 155 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని అన్నారు. 53 వేల కుటుంబాలకు 200 యూనిట్ల సబ్సిడీ విద్యుత్ అందుతుందని వివరించారు. కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రైతు రుణమాఫీ తదితర ఎన్నో పథకాల ద్వారా పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వం గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలు మొదలుకొని యూనివర్సిటీల వరకు విద్యాభివృద్ధికి చొరవ చూపుతోందని చెప్పారు. ఖానాపూర్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి అధికారుల తోడ్పాటు అవసరం అన్నారు. ఇటీవలి వివిధ ప్రమాదాల వల్ల పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ విద్యాసంస్థలకు చెందిన పలువురు విద్యార్థులను ఎమ్మెల్యే, కలెక్టర్, అధికారులు అభినందించారు. శాలువాలతో సన్మానించారు. మహిళా సంఘాలకు మంజూరైన పలు చెక్కులను పంపిణీ చేశారు. దివ్యాంగులకు మంజూరైన 95 వేల రూపాయల విలువగల స్కూటీలు, ల్యాప్ టాప్ లు పూర్తి సబ్సిడీతో అందించారు. అనంతరం వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్నకళ్యాణి, సిపిఓ జీవరత్నం, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, మున్సిపల్ చైర్మన్ అంకం మౌనిక, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు పడిగెల భూషణ్, లక్ష్మీనారాయణ, ఇతర అధికారులు, సిబ్బంది, ప్రజలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి బాటలో అబ్దుల్లాపూర్

## ప్రభుత్వానికి ఎమ్మెల్యేకు రుణపడి ఉంటాం... సర్పంచ్ దడిగ జయలలిత భోజన్న




**లోకేశ్వరం మే 2 (ప్రజా జ్యోతి) :** అభివృద్ధి ధ్యేయంగా తాను ఎల్లవేళల ముందు ఉంటానని అబ్దుల్లాపూర్ సర్పంచ్ దడిగ జయలలిత భోజన అన్నారు శనివారం రోజున గ్రామంలోని మల్లయ్య మందిరం పక్కన బైపాస్ రోడ్డు సిసి పనులను గ్రామ అభివృద్ధి కమిటీతో కలిసి ఆమె ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిసి రోడ్డు నిర్మాణానికి 30 లక్షల రూపాయలు వెచ్చించిన ఎమ్మెల్యే రామారావు పటేల్ కు ప్రభుత్వానికి రుణపడి ఉంటామని ఆమె అన్నారు రానున్న రోజులలో అభివృద్ధి లక్ష్యంగా అధిక నిధులు తీసుకువచ్చే విధంగా ప్రణాళికలు రూపొందిస్తానని ఆమె అన్నారు అందరి సహకారంతో అభివృద్ధి బాటలో అబ్దుల్లాపూర్ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలన్న ఎన్నికల మేనిఫెస్టో హామీ నీ అమలయ్యే విధంగా ఎమ్మెల్యే ఎంపీలాడ్స్ నిధులు తీసుకువస్తానని అందరి సహకారం ఉంటేనే అభివృద్ధికి బాటలు వేయచ్చని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో లోకేశ్వరం బిజెపి మండల అధ్యక్షుడు సాయన్న గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ తోట గంగాధర్ సెక్రెటరీ సాయి రెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ కట్ట రాజారెడ్డి లోకేశ్వరం మాజీ సర్పంచ్ శ్రీధర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రెటరీ గంటా గారి రాజారెడ్డి ఉప సర్పంచ్ కండెల సాయినాథ్ వార్డు మెంబర్లు శ్రీకాంత్ రెడ్డి సాయి ఓమని సాయినాథ్ కర్రోళ్ల శంకర్ నాయకులు పోదు రమేష్ రెడ్డి రామ్ గారి సాయి రెడ్డి ఓమని జగ్గన్న ప్రసాద్ దడిగ ముత్యం చిన్నారెడ్డి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు పెరగకుండా అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీ




## – రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు

**మంచిర్యాల, 2 మే (ప్రజాజ్యోతి) :** దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు పెరగకుండా కాంగ్రెస్ పార్టీ అడ్డుకున్నదని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి విమర్శించారు. ఈనెల 10వ తేదీన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న "జనాగ్రహ" సభకు ముఖ్య అతిథిగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రానున్న సందర్భంగా సభ పోస్టర్‌ను శనివారం బీజేపీ మంచిర్యాల జిల్లా కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి, రాష్ట్ర సీనియర్ నాయకులు పాపా రావు, జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్‌లు పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, దేశంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మరియు మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన డిలిమిటేషన్ బిల్లును కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ తదితర పార్టీలు అడ్డు కున్నాయని విమర్శించారు. 1947 నుంచి 1971 మధ్య జరిగిన డిలిమిటేషన్‌లో దక్షిణాది రాష్ట్రాలకు కేవలం ఐదు సీట్లు మాత్రమే పెరగడం అన్యాయ మని అన్నారు. మరొకసారి అలాంటి అన్యాయం జరగకుండా ప్రతి రాష్ట్రంలో 50 శాతం సీట్లు పెంపునకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదనలు చేసిందని తెలిపారు. అయితే కాంగ్రెస్ పార్టీతో పాటు ఇతర పార్టీలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం బిల్లును అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు. ఈ డిలిమిటేషన్ అమలు అయితే సీట్ల పెంపుతో పాటు మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించి మహిళల రాజకీయ సాధికారతకు దోహదం చేసేదని తెలిపారు. మహిళలకు జరిగిన అన్యాయాన్ని ప్రజల ముందుంచేందుకు ఈ నెల 10న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జనాగ్రహ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళలు, బడుగు బలహీన వర్గాలు సహా అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, దుర్గం అశోక్, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, ఎనగందుల కృష్ణమూర్తి, కోడి రమేష్, కమలాకర్ రావు, దార కల్యాణి, రంగ శ్రీశైలం, సత్రం రమేష్, కుర్రె చక్రవర్తి, దేగ బాపు, అమిరిశెట్టి రాజ్ కుమార్, శ్రీకృష్ణ దేవరాయలు, అంగలి శేఖర్, ఏట రవికుమార్, సూరం సంపత్, కొంక సత్యనారాయణ, రామగిరి రాము, మద్ది సుమన్, పొన్నవేణి సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది

- అభివృద్ధిలో భాగస్వామ్యం చేసేందుకే కొత్త ప్రజా ప్రతినిధులతో సమావేశాలు
- ఖానాపూర్ నియోజకవర్గ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమావేశంలో ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ వెల్లడి





**ఖానాపూర్ మే 2 (ప్రజాజ్యోతి) :** ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని కొత్త ప్రజా ప్రతినిధులు సర్పంచ్ మున్సిపల్ చైర్మన్ లకు కౌన్సిలర్లకు అభివృద్ధిలో భాగం పంచుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి పట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలపై అవగాహన కల్పిస్తున్నామని అభివృద్ధి చేస్తామని ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ప్రభుత్వం ప్రజలతో మమేకం అయ్యేందుకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అనే 99 రోజుల ప్రత్యేక ప్రణాళిక కార్యక్రమాన్ని అమలుపరుస్తుందని వివరించారు. ప్రభుత్వము అమలు పరుస్తున్న పథకాల వల్ల ఖానాపూర్ నియోజకవర్గ ప్రజలు ఎంతో లబ్ధి పొందుతున్నారని చెప్పారు. తెలంగాణలో ప్రతి నియోజకవర్గానికి 3 500 ఇందిరమ్మ ఇల్లు ఇస్తే ఖానాపూర్ నియోజకవర్గానికి 6 వేల 155 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని అన్నారు. 53 వేల కుటుంబాలకు 200 యూనిట్ల సబ్సిడీ విద్యుత్ అందుతుందని వివరించారు. కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రైతు రుణమాఫీ తదితర ఎన్నో పథకాల ద్వారా పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వం గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలు మొదలుకొని యూనివర్సిటీల వరకు విద్యాభివృద్ధికి చొరవ చూపుతోందని చెప్పారు. ఖానాపూర్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి అధికారుల తోడ్పాటు అవసరం అన్నారు. ఇటీవలి వివిధ ప్రమాదాల వల్ల పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ విద్యాసంస్థలకు చెందిన పలువురు విద్యార్థులను ఎమ్మెల్యే, కలెక్టర్, అధికారులు అభినందించారు. శాలువాలతో సన్మానించారు. మహిళా సంఘాలకు మంజూరైన పలు చెక్కులను పంపిణీ చేశారు. దివ్యాంగులకు మంజూరైన 95 వేల రూపాయల విలువగల స్కూటీలు, ల్యాప్ టాప్ లు పూర్తి సబ్సిడీతో అందించారు. అనంతరం వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్నకళ్యాణి, సిపిఓ జీవరత్నం, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, మున్సిపల్ చైర్మన్ అంకం మౌనిక, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు పడిగెల భూషణ్, లక్ష్మీనారాయణ, ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం మాజీ మున్సిపల్ చైర్మన్ రాజు రా సత్యం కౌన్సిలర్లు నిమ్మల రమేష్ సత్యవతి గుమ్ముల ఆనంద్ కుమార్ ఖానాపూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల సర్పంచులు ఖానాపూర్ సర్పంచుల ఫోరం అధ్యక్ష కార్యదర్శులు రాజు నాయక్ పోలంపల్లి సచిన్ కుమార్ మాజీ జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు యూసుఫ్ ఖాన్ ఇతర ఎంపీడీవో రాథోడ్ రాధా ఎమ్మార్వో సుజాత ఎంపీ ఓ చిక్యాల రత్నాకర్ రావు నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రజలకు అందించేందుకే" ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" ముఖ్య ఉద్దేశ్యం



## జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రావెల్లడి

**ఖానాపూర్ మే 2 (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందించేందుకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. ఖానాపూర్ పట్టణంలోని జేకే ఫంక్షన్ హాల్ వేదికగా "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" ఖానాపూర్ నియోజకవర్గ సమావేశం శనివారం ఉదయం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, తెలంగాణ గీతాలాపనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, ప్రభుత్వం అందించే ఫలాలు ప్రజలకు మెరుగ్గా అందించటమే "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గస్థాయి సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. ఇప్పటికే గ్రామీణ పట్టణ ప్రాంతాలలో 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుధ్యం, పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్, విద్య, వైద్యం, అరైవ్ అలైవ్ వారోత్సవాల కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించమని అన్నారు. వచ్చేవారం రైతు వారోత్సవాలు, తదితర కార్యక్రమాలు ప్రణాళిక అనుగుణంగా నిర్వహిస్తామని చెప్పారు. ప్రభుత్వం పేదల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలుపరుస్తుందని, త్వరలోనే ఇందిరమ్మ జీవిత బీమా, ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్, తదితర మరిన్ని నూతన పథకాల అమలుకు శ్రీకారం చుట్టబోతుందని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలందరికీ అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో, డివిజన్ స్థాయిలలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. దరఖాస్తుల పరిష్కారానికి నిర్దిష్ట గడువు ఉంటుందని చెప్పారు. ఇటీవల వెల్లడైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో నిర్మల్ జిల్లా రాష్ట్రంలోనే ఉత్తమ స్థానంలో నిలిచిందని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని మంచి ఫలితాలు సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్నకళ్యాణి, సిపిఓ జీవరత్నం, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, మున్సిపల్ చైర్మన్ అంకం మౌనిక, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు పడిగెల భూషణ్, లక్ష్మీనారాయణ, ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రాజు నాయక్ కార్యదర్శి పోలంపల్లి సచిన్ కుమార్ కౌన్సిలర్లు సత్యవతి గుమ్ముల ఆనంద్ కుమార్ అన్ని శాఖల అధికారులు, సర్పంచులు సిబ్బంది, ప్రజలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజం, యువత భవిష్యత్తు సురక్షితంగా ఉండాలంటే

# మాదకద్రవ్యాలకు 'నో' చెప్పండి

– మాదకద్రవ్యాలపై కఠిన చర్యలకు ప్రజలు, యువత సహకారం అత్యవసరం

– పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా




**మంచిర్యాల, 2, మే (ప్రజా జ్యోతి) :** రామగుండం పోలీస్ కమిష నరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్‌లో సీసీసీ నస్పూర్ ఎన్ఎన్. గార్డెన్‌లో మంచిర్యాల రూరల్ సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో గంజాయి వినియోగం మరియు దాని దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో పెరుగుతున్న మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తుకు తీవ్రమైన ప్రమాదమని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం, కుటుంబ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. యువత, విద్యార్థులు తమతో పాటు కుటుంబ సభ్యులు, స్నేహితులను కూడా మాదక ద్రవ్యాల దుష్ప్ర భావాల నుంచి కాపాడే బాధ్యత తీసుకోవాలని తెలిపారు. డ్రగ్స్ వినియోగం వల్ల వ్యక్తిగత జీవితం మాత్రమే కాకుండా కుటుంబాలు, సమాజం మొత్తం తీవ్రంగా ప్రభావితమవుతుందని వివరించారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లేదా రామగుండం పోలీసులకు తెలియజేయాలని కోరారు. అందిన సమాచారం ఆధారంగా వెంటనే చర్యలు తీసుకుని డ్రగ్స్ సరఫరా, వినియోగాన్ని అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామ ని స్పష్టం చేశారు. ఇటీవల మాదకద్రవ్యాల నియంత్రణ లో భాగంగా పోలీస్ సిబ్బంది విస్తృత స్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు మరియు ప్రజలు అధికంగా గుమికూడే ప్రదేశాల్లో ప్రత్యేక డ్రైవ్‌లు చేపడుతున్నారని తెలిపారు.

గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నిందితులను పట్టుకుంటు న్నారని తెలిపారు. అలాగే మత్తుకు బానిసలైన వ్యక్తులను గుర్తించి వారి తల్లిదండ్రులతో కలిసి కౌన్సెలింగ్ నిర్వహించి, అవసరమైతే పునరావాస కేంద్రాలకు పంపిస్తున్నట్లు వివరించారు. ప్రజల సహకారంతోనే మాదక ద్రవ్యాల వ్యాప్తిని పూర్తిగా నియంత్రించగలమని, అందరూ అప్రమత్తంగా ఉండి బాధ్యతాయుతంగావ్యవహరిం చాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో జైపూర్ ఏసీపీ ఎన్. వెంకటేశ్వర్లు, జిల్లా వెల్ఫేర్ అధికారి రహుఫ్, మంచిర్యాల రూరల్ సీఐ రవీందర్, నార్కోటిక్స్ పెద్దపల్లి విభాగం ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, నస్పూర్ ఎస్ఐ ప్రశాంత్, హాజీపూర్ ఎస్ఐ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోళ్లు ఎఫ్ఏక్యూ ప్రమాణాల ప్రకారమే నిర్వహించాలి

### అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్

వనపర్తి, మే 2 (ప్రజాజ్యోతి): ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఎఫ్ఏక్యూ ప్రమాణాలకు అనుగుణంగా వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను నిర్వహించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ ఆదేశించారు. శనివారం మదనాపూర్ మండలంలోని మదనాపూర్, అజ్జకొల్లూ, దుప్పల్లి, రామన్‌పాడు



గ్రామాలతో పాటు ఆత్మకూరు మండలంలోని పిన్నం చెర్ల గ్రామాల్లో ఉన్న వరి కొనుగోలు కేంద్రాలను (పీపీసీలు) ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో జరుగుతున్న కొనుగోలు ప్రక్రియను సమీక్షించారు. కేంద్రాలలో నిర్వహిస్తున్న రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించి వివరాలను తెలుసుకున్నారు. రైతులకు అందుతున్న సౌకర్యాలు, ధాన్యం కొనుగోలు విధానం తదితర అంశాలపై పరిశీలన నిర్వహించారు. అనంతరం పీపీసీ ఇన్‌చార్జీలకు పలు కీలక సూచనలు చేశారు. వరి కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రికార్డులను సక్రమంగా నిర్వహిస్తూ, ప్రభుత్వం నిర్దేశించిన ఎఫ్ఏక్యూ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని సూచించారు.

## కోర్టు కేసుల త్వరిత పరిష్కారంపై దృష్టి

### అధికారులతో ఎస్పీ సమీక్ష

### సాక్షుల హాజరు, ఫాలోఅప్‌పై ప్రత్యేక ఆదేశాలు

మహబూబ్‌నగర్, మే 2 (ప్రజా జ్యోతి బ్యూరో): జిల్లాలో కోర్టు కేసుల త్వరితగతిన పరిష్కారం కోసం సమన్వయం అత్యంత కీలకమని జిల్లా ఎస్పీ దరావత్ జానకి స్పష్టం చేశారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో కోర్టు డ్యూటీ అధికారులు, కోర్టు లైజన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, లాంగ్ పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. కోర్టు విచారణల్లో ఆలస్యం జరగకుండా సాక్షులను సమయానికి హాజరుపరచడం, వారితో నిరంతర



సమన్వయం కొనసాగించడం, సమగ్ర సమాచారాన్ని సకాలంలో కోర్టుకు అందించడం వంటి అంశాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి కేసుపై ఫాలోఅప్ చర్యలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని, కోర్టు తేదీలను ఖచ్చితంగా ట్రాక్ చేయాలని, సాక్షుల హాజరు విషయంలో ఎటువంటి లోపాలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. కోర్టు పనుల్లో నిర్లక్ష్యం వలన కేసుల పరిష్కారం ఆలస్యం అవుతుందని, అందువల్ల ప్రతి అధికారి క్రమశిక్షణతో, సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. కోర్టు లైజన్ అధికారులు, కోర్టు డ్యూటీ అధికారులు పోలీస్ స్టేషన్లు మరియు కోర్టుల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయాలని, అవసరమైన పత్రాలు, ఛార్జ్ షీట్లు, సాక్ష్యాధారాలు సమయానికి అందేలా చూసుకోవాలని తెలిపారు. టెక్నాలజీ వినియోగంతో కేసుల ప్రగతిని నిరంతరం సమీక్షించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, డీసీఆర్‌బీ ఇన్స్పెక్టర్ నరసింహులు, కోర్టు లైజన్ అధికారులు, కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు. జిల్లా స్థాయిలో కేసుల త్వరిత పరిష్కారం కోసం అందరూ సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు.

## జనగణన శిక్షణ ప్రారంభం

చిన్నంబావి, మే 2 (ప్రజా జ్యోతి): వనపర్తి జిల్లా చిన్నంబావి మండలంలోని పెద్ద దగడ గ్రామ జడ్‌పి హైస్కూల్‌లో జనగణన (సెన్సస్) శిక్షణ కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ శిక్షణలో భాగంగా తొలి రోజు కార్యక్రమం విజయవంతంగా సాగింది.మండల ప్లానింగ్ & స్టాటిస్టిక్స్ అధికారి మహేశ్వరి ఆధ్వర్యంలో ఎన్యూమరెటర్, సూపర్వైజర్లకు జనగణన శిక్షణ తరగతులు ఈ



సందర్భంగా మాట్లాడుతూ శిక్షణలో ప్రతి అంశాన్ని అవగాహన కల్పించుకోవాలని సూపర్వైజర్లకు చూపించారు ప్రశ్నలు సమాధానాలు రూపంలో జనగణనకు సంబంధించి వారి సందేశాలను నివృత్తి చేశారు. అనంతరం సిబ్బందికి సెన్సస్ కిట్లు పంపిణీ చేశారు. జనాభా లెక్కల నమోదులో పాటించాల్సిన విధానాలపై అవగాహన కల్పించారు.జనగణన ఇన్చార్జి ఆఫీసర్ తహశీల్దార్ శ్రీనివాసులు, ఫీల్డ్ ఆఫీసర్లు నాగరాజు, రవి పాల్గొని సిబ్బందికి ప్రాథమిక మార్గదర్శకాలు అందించారు. డేటా సేకరణలో ఖచ్చితత్వం, సమగ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. జనగణన కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలని అధికారులు సూచించారు. మూడు రోజుల శిక్షణ అనంతరం సిబ్బంది ఫీల్డ్ స్థాయిలో సమర్థంగా పనిచేయగలరని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

# గడువులోగా పెండింగ్ పనులు పూర్తి చేయాలి

### ప్రమాద ప్రాంతాల్లో వెంటనే సైన్‌బోర్డులు, లైటింగ్, బ్యారికేడ్లు ఏర్పాటు చేయాలి

### రోడ్డు భద్రతపై కలెక్టర్ ఆదేశాలు

మహబూబ్‌నగర్, మే 02 (ప్రజా జ్యోతి బ్యూరో): జిల్లాలోని జాతీయ రహదారులపై పెండింగ్‌లో ఉన్న రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేసి, రోడ్డు భద్రతకు సంబంధించిన చర్యలను నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించే దిశగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆమె స్పష్టం చేశారు. శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, పోలీస్, ఆర్ & బీ, ఎన్ హెచ్ ఆర్ & బి, ఎన్ హెచ్ ఏ ఐ సహా అన్ని విభాగాలు పరస్పరం సమన్వయం చేసుకుని పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించి అక్కడ సైన్‌బోర్డులు, బ్యారికేడ్లు, లైటింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రోడ్డు మరమ్మతులు, నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతాల్లో ట్రాఫిక్ డైవర్షన్లు ఏర్పాటు చేసి వాహన రాకపోకలు అంతరాయం లేకుండా చూడాలని పోలీస్, ట్రాఫిక్ శాఖలకు సూచించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై సమీక్ష నిర్వహించి ప్రగతిని పరిశీలించారు. జాతీయ రహదారి ఎన్హెచ్–44 పై బాలానగర్ ఫ్లైఓవర్, రాజాపూర్ ప్రాంతాల్లో పనులు ఇంధన కొరత కారణంగా ఆలస్యమయ్యాయని అధికారులు తెలిపారు. దీనిపై స్పందించిన కలెక్టర్, బాలానగర్ ఫ్లైఓవర్ పనులను మే



నెలాఖరులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. పెద్దయ్యపల్లి ఎక్స్‌రోడ్స్ వద్ద సైన్‌బోర్డులు, రంబుల్ స్ట్రిప్స్, లైటింగ్ పనులను 10 రోజుల్లో పూర్తి చేయాలని, మాదారం ఎక్స్‌రోడ్ వద్ద సైన్‌బోర్డులు పూర్తి చేయాలని సూచించారు. మిడ్జిల్ మండలం మన్ననూర్ ఎన్ హెచ్–167 టోల్‌ప్లాజా వద్ద సైన్‌బోర్డుల పరిమాణాన్ని పెంచాలని తెలిపారు. రాజాపూర్ ఫ్లైఓవర్ నిర్మాణానికి అడ్డుగా ఉన్న విద్యుత్ లైన్ల మార్పిడి పనులను వేగవంతం చేయాలని విద్యుత్ శాఖకు ఆదేశించారు. ముదిరెడ్డిపల్లి ఫ్లైఓవర్ ప్రతిపాదనలు అనుమతుల దశలో ఉన్నట్లు ఎన్ హెచ్ ఏ ఐ అధికారులు వివరించారు. రాయికల్ టోల్ ప్లాజా నుంచి అడ్డకల్ టోల్‌ప్లాజా వరకు లైటింగ్ ఏర్పాటు అవసరాన్ని పరిశీలించాలని సూచించారు. ముదిరెడ్డిపల్లి–మల్లేబోయినపల్లి మధ్య రైల్వే, ఎన్ హెచ్ ఏ ఐ సంయుక్త పనులు మందగించినప్పటికీ భద్రతా చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. తాటిపర్తి (దివిటిపల్లి) ప్రాంతంలో రోడ్డు విస్తరణ నేపథ్యంలో సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జడ్చర్ల–కల్వకుర్తి రైల్వే బ్రిడ్జ్ సమీపంలోని ఎన్ హెచ్ –167 పై పెండింగ్ సైన్‌బోర్డు పనులను నెలరోజుల్లో పూర్తి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. అడ్డకల్ సర్వీస్ రోడ్ వద్ద లైటింగ్, పొన్నకల్ జంక్షన్ వద్ద హైమాస్ట్ లైట్స్, అవసరమైన స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని సూచించారు. జడ్చర్ల–గంగాపూర్ మధ్య తాత్కాలికంగా రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అమిస్తాపూర్ ప్రాంతంలో పెండింగ్ పనులను వచ్చే సమావేశం నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. జడ్చర్ల, మహబూబ్‌నగర్ బస్ స్టాండ్ల వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ప్రతిపాదనలను వేగవంతం చేయాలని సూచించారు. బాలానగర్‌లో ఎన్ హెచ్ –44 పై ఉన్న అంబేద్కర్ విగ్రహం షిఫ్టింగ్ విషయంలో వెంటనే స్థలం గుర్తించి ట్రాఫిక్ రద్దీ తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వరాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి రాయచూర్ రోడ్ వరకు డ్రైనేజ్ వ్యవస్థను మెరుగుపరచి నీటి నిల్వలు లేకుండా చూడాలని సూచించారు. బైపాస్ రోడ్డుపై కొత్త డివైడర్ల వద్ద బ్యారికేడ్లు, సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని ఆర్ & బీ అధికారులకు ఆదేశించారు. జిల్లాలోని జాతీయ రహదారులు, పట్టణ రహదారులు, బైపాస్ మార్గాల్లో ప్రమాద ప్రాంతాలను గుర్తించి అన్ని భద్రతా చర్యలను పూర్తి చేసి రోడ్డు భద్రతను పటిష్టం చేయాలని కలెక్టర్ ఖుష్బూ గుప్తా స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎస్పీ డి. జనకి, ఆర్ & బీ ఈఈ సంధ్య, అర్ & బీ ఎన్ హెచ్ ఈఈ రమేష్, పంచాయతీ రాజ్ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ హెచ్ ఏ ఐ సైట్ ఇంజనీర్ భాను మిశ్రా, ట్రాఫిక్ పోలీస్ అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాల చేరికే లక్ష్యం

### సంక్షేమం–అభివృద్ధి రెండూ సమానమే: డా. జిల్లెల్ల చిన్నారెడ్డి

### మహిళలకు ప్రాధాన్యతే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే మేఘా రెడ్డి

### యువత క్రీడల వైపు మళ్లాలి: శివసేనారెడ్డి

వనపర్తి, మే 2 (ప్రజాజ్యోతి): ప్రజా ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ల వంటివని, రెండింటినీ సమానంగా ముందుకు తీసుకెళ్లడమే ప్రభుత్వ





లక్ష్యమని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. జిల్లెల్ల చిన్నారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి పట్టణంలోని దాచా లక్ష్మయ్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" నియోజకవర్గ స్థాయి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ కొత్తకాపు శివసేనారెడ్డి పాల్గొన్నారు. డా. చిన్నారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు పారదర్శక సేవలు అందుతున్నాయని తెలిపారు. ప్రతి కుటుంబానికి పథకాలు చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. డ్రగ్స్ వంటి సమస్యలపై అప్రమత్తంగా ఉండాలని, యువత క్రీడల వైపు మొగ్గు చూపాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాల ద్వారా ప్రజలకు మేలు జరుగుతోందన్నారు. వనపర్తిలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పథకాల అమలులో అధికారులు గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలని కోరారు. అధికారుల వివరాల ప్రకారం నియోజకవర్గంలో రైతు రుణ మాఫీ, రైతు భరోసా, ధాన్యం కొనుగోలు, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాల ద్వారా వేలాది మంది లబ్ధి పొందినట్లు తెలిపారు. మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు, వడ్డీ లేని రుణాలు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## బాల కార్మిక నిర్మూలనలో స్నేహ సంఘాల పాత్ర కీలకం:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

గద్వాల మే 02(ప్రజా జ్యోతి ప్రతినిధి): జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ వంటి సామాజిక రుగ్మతలను నివారించేందుకు స్నేహ సంఘాల సభ్యులు చురుకుగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు.స్నేహ





సంఘాల సమ్మర్ క్యాలెండర్ యాక్షన్ ప్లాన్‌పై శనివారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామ స్థాయిలో 15 నుంచి 18 ఏళ్ల లోపు బాలికలతో 5 నుంచి 25 మందితో ఒక స్నేహ సంఘాన్ని ఏర్పాటు చేయవచ్చన్నారు.జిల్లాలోని 241 గ్రామపంచాయతీలలో ఇప్పటివరకు 568 సంఘాలు ఏర్పాటయ్యాయని,వీటిలో 6,662 మంది సభ్యులు ఉన్నట్లు తెలిపారు.ప్రతి మంగళ,శుక్రవారాల్లో స్నేహ సంఘాల సమావేశాలు నిర్వహిస్తున్నప్పటికీ,వాటిలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు,ఆశ,అంగన్వాడి కార్యకర్తలు వంటి గ్రామ స్థాయి సిబ్బంది పాల్గొంటే సంఘాలు మరింత బలోపేతం అవుతాయని అన్నారు.సభ్యులకు ప్రత్యేక డ్రెస్ కోడ్ ఉంటే గుర్తింపు పెరుగుతుందని అభిప్రాయపడ్డారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించనున్న విద్యా వారోత్సవాల్లో స్నేహ సంఘాల సభ్యులను భాగస్వామ్యం చేయాలని సూచించారు.ఈ నెల 4న మండల స్థాయిలో స్నేహ సంఘాల సమ్మర్ క్యాలెండర్ కార్యక్రమాలపై సమన్వయ సమావేశాలు నిర్వహించి కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని ఆదేశించారు.అదేవిధంగా జిల్లాలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, డిఆర్డిఓ ముషాహిదా బేగం,ఏపిడీ శ్రీనివాస్,డీడబ్ల్యూఓ సునంద,డీఈవో విజయలక్ష్మి , సెక్టోరియల్ అధికారి జ్యోతి,డీఎల్పీఓ ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి: ఇన్విజిలేటర్లకు కలెక్టర్ ఆదేశాలు

గద్వాల మే 02(ప్రజా జ్యోతి ప్రతినిధి): నీట్ పరీక్షను ప్రశాంత వాతావరణంలో,



పారదర్శకంగా నిర్వహించేందుకు ఇన్విజిలేటర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు.ఈ నెల 3వ,తేదీన నిర్వహించనున్న నీట్ పరీక్షకు సంబంధించి శనివారం గద్వాల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, బాలికోన్నత పాఠశాల పరీక్షా కేంద్రాల్లోఇన్విజిలేటర్లకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి మాట్లాడారు.జిల్లాలో నాలుగు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పరీక్షను సజావుగా నిర్వహించేందుకు చీఫ్ సూపరింటెండెంట్లు, అబ్జర్వర్లు,తహసీల్దార్లు, పోలీసు అధికారులు తదితరులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ప్రతి గదిలో 24 మంది అభ్యర్థులకు ఇద్దరు ఇన్విజిలేటర్లు ఉండేలా ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఎలాంటి మాల్ ప్రాక్టీస్‌కు ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ పరీక్షలో చిన్న తప్పిదం జరిగినా అభ్యర్థులకు ఇబ్బందులు కలుగుతాయని,గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా పరీక్షను విజయవంతంగా నిర్వహించాలని అన్నారు.అభ్యర్థులను ఒకసారి తనిఖీ చేసి పరీక్షా కేంద్రంలోకి అనుమతించిన తర్వాత,పరీక్ష పూర్తయ్యే వరకు బయటకు పంపకూడదని స్పష్టం చేశారు.హాల్ టికెట్లను జాగ్రత్తగా పరిశీలించి అభ్యర్థులను అనుమతించాలని,వారు హాల్ టికెట్‌లోని సూచనలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి పరీక్షకు హాజరవాలని తెలిపారు.షూస్ ధరించడానికి అనుమతి లేకపోవడంతో స్లిప్పర్స్‌తో రావాలని సూచించారు.ఓఎంఆర్ షీట్‌లో సెంటర్ నంబర్,ప్రశ్నాపత్ర కోడ్ తదితర వివరాలను సరిగా నమోదు చేయేందుకు ఇన్విజిలేటర్లు



మార్గనిర్దేశం చేయాలని చెప్పారు.పరీక్షా కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటు అభ్యర్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నీట్ సిటీ కోఆర్డినేటర్ దేవేందర్,తహసీల్దార్లు నరేష్,నందిని,విజయ్ కుమార్,ఇతర అధికారులు,శిక్షకులు పాల్గొన్నారు.

## తెలంగాణ జన సమితి పార్టీ ప్లీనరీ విజయవంతం చేయండి

**అంబటి శ్రీనివాస్ తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు**



**నర్సంపేట మే 2 (ప్రజాజ్యోతి) :** నర్సంపేట ప్రజలందరి ఉమ్మడి పోరాట వల్ల అమరుల బలిదానాల సాక్షిగా ఏర్పడ్డ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తెరాస / బారాస ఉద్యమ ఆకాంక్ష ల సాధన అడుగులు వెయ్యక పోగ నియంతృత్వ పాలన సాగింది కాంట్రాక్టర్లు కమీషన్లు నోట్లు ఓట్లు సీట్లు కేంద్రంగా పలనా సాగింది. కేసీఆర్ పాలనలో జరిగిన అప్రజా శ్రామిక చర్యలను నిరంతరం ప్రశ్నిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రజా ఉద్యమ నిర్మాణంలో తెలంగాణ జన సమితి కీలకపాత్ర పోషిస్తుంది నిరుద్యోగం బీసీ రిజర్వేషన్ల పెంపు విద్యా వైద్యం ఫీజు రియంబర్స్మెంట్ వంటి అనేక అంశాలపై నిరంతర పోరాటం కొనసాగిస్తుంది. ఉద్యమ ఆకాంక్షల సాధన దిశగా సాగుతామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఆ పార్టీకి మద్దతు ఇచ్చి గెలుపులో భాగం అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కూడా ఆ వైపుగా కృషి చేయడం లేదు. ఈ పరిస్థితిలో తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల సాధన ఆర్థిక రాజకీయ సామాజిక సమానత్వం ప్రజాస్వామ్య పరిరక్షణ మొదలగు వాటిపై విస్తృత చర్చలు నిర్వహిస్తూ తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ స్ఫూర్తితో ప్రజలను సంఘటితం చేస్తూ టీజేఎస్ ముందుకు సాగుతుంది. ఈ ప్రయాణంలో భాగంగా గతాన్ని సమక్షించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకునేందుకు మే 12వ తారీకు న హైదరాబాద్ ఉదయం 10 గంటలకు నెక్లెస్ రోడ్ లోని జలవిహార్ లో నిర్వహిస్తున్న తెలంగాణ జన సమితి పార్టీ నాల్గవ ప్లీనరీని విజయవంతం చేయవలసిందిగా మనవి సామాజిక ప్రజాస్వామిక లౌకిక తెలంగాణ సాధనకు ఉద్యమిద్దం రండి కదలి రండి అని తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాస్, వరంగల్ జిల్లా అధ్యక్షులు షేక్ జావిద్, ప్లీనరీ వాల్ పోస్టర్ను ఆవిష్కరిస్తూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బోన గాని రవీందర్, గుంటి రామచందర్, సోల్తి సాయికుమార్ మహబూబ్ అలీ, మహమ్మద్ సందాని,గుంటి సంజీవ, బాబా తదితరులు పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ పార్టీ

- రైతు నోట్లో మన్ను కొట్టాలని చూసే పార్టీ కాంగ్రెస్ పార్టీ
- రైతులను మోసం చేసిన కాంగ్రెస్ తీరును ఎండగట్టేందుకు భారీ రైతు సభ
- డిక్లరేషన్లు ప్రకటించిన చోటే బీఆర్ఎస్ సమర శంఖం
- రైతులు, పార్టీ శ్రేణులు స్వచ్ఛందంగా తరలిరావాలి
- రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు





**రాయపర్తి మే 02 ప్రజాజ్యోతి :** మే 6 తేదీన వరంగల్ నగరంలో నిర్వహించబోయే రైతు సభకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు రానున్న సందర్భంగా రైతు సభను ప్రజలు, బిఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పాలకుర్తి నియోజకవర్గం పరిధిలోని రాయపర్తి మండల ముఖ్య నాయకులతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి మండల పార్టీ బిఆర్ఎస్ అధ్యక్షులు నరసింహ నాయక్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, వివిధ గ్రామాల నుండి పార్టీ ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్సి పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన కొత్తూరు పాఠశాల విద్యార్థులకు ఘన సన్మానం

- ప్రధానోపాధ్యాయులు విఠోబ - గ్రామపంచాయతీ పాలకవర్గం





**రాయపర్తి మే 2 ప్రజాజ్యోతి :** 2025-26 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో రాయపర్తి మండలం కొత్తూరు జిల్లా పరిషత్ పాఠశాలలో అత్యధిక మార్కులకు సాధించి 524 మార్కులతో మండల ప్రథమ స్థానంలో ఉన్న చెమ్మ జశ్వంత్, 518 మార్కులతో మండల ద్వితీయ స్థానంలో భూక్య అన్వేష, 512 మార్కులతో పకీడ ప్రణీత్, 510 మార్కులతో మునావత్ కిషోర్ మరియు రామావత్ అరుణ, 495 మార్కులతో పకిడే వరుణ్ సందేశ్, 492 మార్కులతో కందికట్ల వినయ్ కుమార్ , 485 మార్కులతో ఇల్లందుల రాకేష్ మరియు 31 మంది 400కు పైన మార్కులతో పాఠశాల యొక్క పేరు ప్రతిష్టలు నిలబెట్టిన విద్యార్థులకు శనివారం జడ్.పి.హెచ్.ఎస్ కొత్తూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం సన్మాన కార్యక్రమం నిర్వహించడం అయినది. అలాగే అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కొత్తూరు గ్రామ సర్పంచి, ఉప సర్పంచి,పాలకవర్గం గ్రామపంచాయతీ కొత్తూరు వద్ద ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ జీ. విఠోబా గారు ఉపాధ్యాయ బృందం, గ్రామపంచాయతీ పాలకవర్గం మరియు గ్రామ పెద్దలు పాల్గొని చివరకు వేద బ్రాహ్మణులచే చిన్నారులను ఆశీర్వదించడం జరిగినది.

## ఆపన్నుడికి అండగా 'సనాతన హిందూ సేవా సమితి'

- వృద్ధుడికి రెండు నెలల నిత్యావసరాలు పంపిణీ



**వరంగల్ సిటీ, మే 02(ప్రజాజ్యోతి):** సమాజంలో ఆపన్నులకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్న సనాతన హిందూ సేవా సమితి మరోసారి తన మానవత్వాన్ని చాటుకుంది. సమితి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 182వ సేవా కార్యక్రమంలో భాగంగా, ఆరోగ్య సమస్యలతో పాటు ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న నగరంలోని ఎల్లం బజార్‌కు చెందిన వృద్ధుడు అడ్డగూడి ప్రభాకర్ కు రెండు నెలలకు సరిపడే బియ్యం మరియు నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ సమాజంలో ఎవరూ ఆకలితో బాధపడకూడదనే లక్ష్యంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. అవసరంలో ఉన్న వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సమాజ సేవ పట్ల సనాతన హిందూ సేవా సమితి చూపుతున్న నిబద్ధతను స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సమితి వ్యవస్థాపకుడు తాళ్లపల్లి నగేష్, అధ్యక్షుడు మిట్టపెల్లి వేణు, సభ్యులు గంగిడి ధర్మారెడ్డి, పేర్న భరత్, పెరుమాండ్ల శ్రవణ్, బండారి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# మక్కల కొనుగోలు ప్రక్రియ నిర్వహణలో విఫలమైన ఎమ్మెల్యే

**మార్కెట్, గోదాశీ, ట్రాన్స్పోర్ట్, సమన్వయం లేని అధికార యంత్రాంగం**






**నర్సంపేట మే 2 (ప్రజాజ్యోతి) :** మక్కాల కొనుగోలు కేంద్రాలను పెంచాలని డిమాండ్ చేస్తూ నర్సంపేట, వరంగల్ ప్రధాన రహదారి (గురజాల క్రాస్ వద్ద) పైన ధర్నా చేసిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు రైతులు గత ప్రభుత్వంలో, మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా 42 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మక్కల కొనుగోలు ప్రక్రియ చేపట్టారు.గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన 42 కొనుగోలు కేంద్రాలను పునరుద్ధరించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి.కెసిఆర్ ప్రభుత్వం రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయడానికి ప్రతి మండలంలో ఐదు నుంచి ఆరు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది.పిఎసిఎస్, ఎఫ్ పి ఓ, ఐకెపి మహిళా సంఘాలకు కొనుగోలు కేంద్రాలను ఇవ్వాలి.90 వేల ఎకరాలలో మొక్కజొన్న పంట దిగుబడి వస్తే కేవలం 7 కొనుగోలు కేంద్రాలను మాత్రమే ఏర్పాటు చేసి రైతులను ఉద్దేశపూర్వకంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తున్నది. నియోజకవర్గంలోని వ్యవసాయ మార్కెట్లలో మక్కలు కొనుగోలు కేంద్రాలను నిలిపివేసిన ప్రభుత్వం కొనుగోలు ప్రక్రియను మరింత ఆలస్యం చేసే ప్రయత్నం చేస్తున్నది.ప్రైవేట్ వ్యాపారస్తులకు, దళారులకు కొమ్ము కాస్తూ రైతులకు మద్దతు ధర లేకుండా చేస్తున్నది రేవంత్ సర్కార్.మక్కలు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంలో ,రైతులకు మద్దతు ధర అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.స్థానిక ఎమ్మెల్యే , కలెక్టర్ అధికారులు కేవలం నామమాత్రపు సమీక్షలు చేస్తున్నారు, రైతులకు మాత్రం న్యాయం జరగడం లేదు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్, నర్సంపేట రూరల్ పార్టీ బాధ్యులు,పట్టణ పార్టీ అధ్యక్షుడు,మాజీ ఎంపీపీ,మాజీ పిఎసిఎస్ ఛైర్మెన్,క్లస్టర్ ఇంచార్జీలు ,మండల పార్టీ నాయకులు, పట్టణ పార్టీ అధ్యక్షుడు, కౌన్సిలర్లు,బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,రైతులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికపై సమీక్ష







**పరకాల నియోజకవర్గ సమావేశంలో అభివృద్ధి, సంక్షేమంపై దిశానిర్దేశం**

**పరకాల, మే 02, (ప్రజా జ్యోతి) :** పరకాల మహాదేవ్ ఫంక్షన్ హాల్‌లో శనివారం నిర్వహించిన ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సమావేశంలో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఛాహాత్ బాజ్‌పాయ్ పాల్గొని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు.ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. మహిళల ఆర్థిక సాధికారత, రైతుల సంక్షేమం, విద్యా--వైద్య రంగాల బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సమావేశంలో పరకాల మున్సిపల్ ఛైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాజిరెడ్డి, గూడెపాడు మార్కెట్ కమిటీ ఛైర్మన్ సుధాకర్ రెడ్డి, పరకాల ఆర్డీఓ డాక్టర్ కన్నం నారాయణ, జడ్పీ సీఈవో శేషాద్రి, డీఆర్డీవో మేన శ్రీను, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మధుసూదన్ రావు, పరకాల ఏసీపీ సతీష్ బాబు, డీపీవో లక్ష్మీ రమాకాంత్, డీడబ్ల్యుఓ విశ్వజ, గృహ నిర్మాణ శాఖ అధికారి రవీందర్ తదితరులతో పాటు తహసీల్దార్లు, ఎంపీడీవోలు, సర్పంచులు, కౌన్సిలర్లు, వార్డు సభ్యులు, మహిళా స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మక్కల కొనుగోళ్లను అధికారులు వెంటనే వేగవంతం చెయ్యాలి

**సిపిఐ మండల కార్యదర్శి కావటి యాదగిరి**



**రఘునాథపల్లి, మే 2 (ప్రజాజ్యోతి) :** ఇటీవల కంచనపల్లి పిఎసిఎస్ ఆధ్వర్యంలో అట్టహాసంగా ప్రారంభించి చెపట్టిన మక్కల కొనుగోలు కేంద్రంలో గత కొద్దీ రోజులుగా మక్కల కొనుగోలు నిలిచి, రైతులు అనేక ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని,అధికా రులు రైతుల ఆవేదనను అర్థం చేసుకొని కొనుగోళ్లు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కావటి యాదగిరి డిమాండ్ చేసారు. బుధవారం పిఎసిఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని సిపిఐ మండల పార్టీ మండల కార్యదర్శి కావటి యాదగిరి సందర్శించి రైతులతో మాట్లాడారు.ఈ సందర్భంగా అయన మాట్లా డుతూ.కంచనపల్లిలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ప్రారంభిం చిన మక్కల కొనుగోలు కేంద్రం నేడు రైతుల పాలిట శాపంగా మారింది.కొనుగోలు కేంద్రానికి రైతులు తీసుకొచ్చిన మక్కలను నిర్వాహకుల నిర్వహణ లోపం చేత, రైతులు ఉదయం నుండి సాయంత్రం వరకు కాంటా ఎప్పుడు ప్రారంభిస్తారోనని తెలియక మండు టెండలో ఎదురు చూస్తూ నరక యాతన అనుభవిస్తూ పడి గాపులు కాస్తున్నారు.వివిధ గ్రామాలకు చెందిన రైతులు మక్కలు కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చి నిర్వాహకుల లోపం కారణంగా గన్ని సంచుల కొరత ఉండటంతో రైతులనే తెచ్చుకో వాలని చెప్పి,నిర్వాహకులు చేతులు ఎత్తేయడంతో గన్ని సంచులు లేక కొనుగోలు నిలిచిన పరిస్థితి కొంతమంది రైతులది. మరోవైపు అకాల వర్షం భారీ నుండి రైతులు పంటను కాపాడు కోలేక రోజు ఆకాశానికేసి చూస్తూ భయంతో బిక్కు బిక్కు మంటూ అవస్థలు పడుతున్నారు.వర్షాలు పడి మక్కలు నీట మునిగితే చేతికందిన పంట రైతుల చేజారి తీవ్రంగా నష్టపోయి అప్పులపాలు పరిస్థితి ఉందని అయన తెలిపారు.కొంతమంది రైతులు చేసేదేమి లేక 30రూపాయలకు ఒక గన్ని బ్యాగ్ చొప్పున కోని తెచ్చుకొని కాంటా కొరకు మక్కలు నింపుకోవాల్సిన దుస్థితి.తీరా కాంటా అయిపో యాక లారీలు లేక రైతులు ఇక్కడ అరిగోస పడుతున్నారు. పైగా లారీ కిరాయి సైతం రైతుల నే భరించాలని నిర్వాహకులు చెప్తుండటంతో ఖర్చులు అన్నిపోను కనీసం ప్రభుత్వం ఇచ్చే గిట్టుబాటు ధర కూడా రావడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారని అయన పేర్కొన్నారు. ఇదిలా ఉంటే రైతులు మక్కలు తెవొద్దంటు కొనుగోలు కేంద్రం వద్ద నిర్వాహకులు బోర్డు పెట్టడంతో, చేసేదేమి లేక ట్రాక్టర్లతో మొక్కలు తెచ్చిన రైతులు వేణుదిరిగి పోతున్నారు.కాబట్టి సంబంధిత శాఖల అధికారులు రైతుల ఇబ్బందు లను గమనించి మక్కల కొను గోలు వేగవంతం అయ్యేలా వెంటనే చర్యలు తీసుకొని రైతులను ఆదుకోవాలని అయన విజ్ఞప్తి చేసారు.లేని పక్షంలో రైతులందరిని ఏకం చేసి వారికీ న్యాయం జరిగే వరకు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.ఇట్టి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన వారిలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి కందుకూరి మల్లేష్, కంచనపల్లి గ్రామ కార్యదర్శి పసుల దానియేలు, గొంగల్లా వెంకటయ్య, వేల్పుల ప్రవీణ్, నాల్కపల్లి ధావిధ్,సుద్దాల శ్రీకాంత్,గొంగళ్ళ డేవిడ్, సుధాకర్ బుచ్చయ్య,సోమయ్య,మల్లారెడ్డి, మైసయ్య, రాజు,గొంగల్లా అనిల్, రైతులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు








- ప్రజలతో మమేకమై అభివృద్ధి సాధించాలి
- ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకువెళ్లాలి
- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)సిహెచ్ మహేందర్ జీ

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందిస్తున్నట్లు అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జీ తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజలతో మమేకమై సంపూర్ణ సమగ్ర అభివృద్ధి సాధించడానికి కృషి చేస్తూ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజలలోకి తీసుకువెళ్లాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నా 99రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఆర్డీఓ వెంకటేష్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సిహెచ్ మహేందర్ జీ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావుతో కలిసి హాజరై రాష్ట్ర గేయాలాపనతో కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా సంబంధిత శాఖ అధికారులు 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్ ప్లాన్ లో భాగంగా చేసిన అభివృద్ధి కార్యక్రమాలు,సాధించిన ప్రగతి వివరాలను పిపిటి ప్రజెంటేషన్ ద్వారా సమగ్రంగా వివరించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జీ, మాట్లాడుతూ..ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్ ప్లాన్ లో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,త్వరలో అమలు చేయబోయే మరిన్ని సంక్షేమ పథకాలకు గురించి ప్రజలకు పూర్తిస్థాయిలో సమగ్రంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సంబంధిత శాఖ అధికారులకు దిశానిర్దేశం చేశారు.ప్రజాపాలన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

జనగణలో భాగంగా ప్రతి ఒక్కరూ ఏప్రిల్ 26వ తేదీ నుంచి,మే10 తేదీ వరకు జరుగుతున్న సెల్ఫ్ ఎన్యుమరేషన్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు మాట్లాడుతూ..అన్ని శాఖల అధికారులు రూపొందించిన యాక్షన్ ప్లాన్‌తో ముందుకుసాగాలని ప్రజలు అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలి కోరారు.అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ చింతనిప్పుల చంద్రకళ మాట్లాడుతూ.. మున్సిపల్ నూతన పాలకవర్గం ఏర్పడిన అనంతరం ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని తీసుకు రావడం సంతోషకరంగా ఉందని తెలిపారు.ములుగు మున్సిపాలిటీ పరిధిలో రెండు కొత్త బోర్ వేల్స్ ను వేయడం జరిగిందని,ఆరు పాత బోర్ వెల్స్ ను పూర్తిస్థాయిలో మరమ్మతులు చేశామని,వేసవి కాలం దృష్ట్యా ఐదు చలివేంద్రాలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.20 వార్డులలోని సమస్యలను స్థానిక కౌన్సిలర్లతో పర్యవేక్షించి పరిశీలించడం జరుగుతుందని వాటిని త్వరితగతిన పరిష్కరించ డానికి కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు డిఎస్పీ రవీందర్,మున్సిపల్ వైస్ చైర్మన్ ఆసియా షాహిన్,ఆత్మ కమిటి చైర్మన్ రవీందర్ రెడ్డి, జిల్లాఅధికారులు,కౌన్సిలర్లు, సర్పంచులు,ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హేమాచలున్ని దర్శించుకున్న ములుగు జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ కోర్టు జడ్జి



**మంగపేట మే 02 (ప్రజాజ్యోతి) :** మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామిని శనివారం ములుగు జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ కోర్టు జడ్జి సూర్య చంద్రకళ దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన జడ్జికి మంగపేట యస్ఐ టి.వి.ఆర్.సూరి, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం.వీరాస్వామి, దేవాదాయ శాఖ పరిశీలకులు కురవి దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రావణపు సత్యనారాయణ, ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖర శర్మ, అర్చకులు కారంపూడి పవనకుమారాచార్యులు, యేడునూతల ఈశ్వర చందు శర్మ, ముక్కామల వేంకట నారాయణ శర్మ, అనిపెద్ది రాజీవ్ నాగ శర్మ, ఉత్సవ కమిటీ చైర్మన్ యర్రంగారి సురేష్ తదితరులు ఆలయ సంప్రదాయం ప్రకారం ఘన స్వాగతం పలికారు. జడ్జి సూర్య చంద్రకళ గోత్రనామాలతో ఆలయ అర్చకులు స్వామి వారికి అర్చన చేసి, స్వామి వారి విశిష్టత గురించి వివరించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు అందించి ఆశీర్వచనం చేశారు.

## వరంగల్ రైతు సదస్సు విజయవంతం చేయాలి

**డా. బండి రజనీకుమార్ పిలుపు**




**హసన్‌పర్తి, మే 2(ప్రజాజ్యోతి) :** ఈ నెల 6న వరంగల్‌లో నిర్వహించనున్న రైతు సదస్సును ఘనంగా విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డా.బండి రజనీకుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన హసన్‌పర్తి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి గ్రామ కమిటీలను సన్నద్ధం చేశారు. రైతులు, నాయకులు పెద్దఎత్తున సదస్సుకు తరలిరావాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలు అమలు చేయడంలో విఫలమైందని, రైతు భరోసా, రైతు బీమా వంటి అంశాలను విస్మరించిందని ఆయన ఆరోపించారు. రైతు వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేయడమే లక్ష్యంగా ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులంతా పెద్దఎత్తున హాజరై సదస్సును విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డిపల్లి చైర్మన్ జక్కు రమేష్ గౌడ్, మండల వైస్ ఎంపీపీ మాజీ బండ రత్నాకర్ రెడ్డి, నాగారం మాజీ సర్పంచ్ మంటే అరుణ్, గ్రామ పార్టీ అధ్యక్షులు బైరి మధుకర్ రెడ్డి, రామకృష్ణ, గోగుల శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ క్రాంతి, అభిలాష్, రమేష్, ప్రవీణ్, లక్ష్మణ్, షేక్ లాల్, భరద్వాజ్, రాము, ఆంజనేయులు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## 'పది'లో ఏవీవీ పాఠశాల 100 శాతం ఫలితాలు




**వరంగల్ సిటీ, మే 02 (ప్రజాజ్యోతి) :** నగరంలోని ఏవీవీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాలలో విశేష ప్రతిభ కనబరిచింది. ఈసారి పరీక్షలకు హాజరైన 48 మంది విద్యార్థులు అందరూ ఉత్తీర్ణత సాధించి 100 శాతం ఫలితాన్ని నమోదు చేశారు. వీరిలో 10 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించడం ప్రత్యేకంగా నిలిచింది. ఈ ఫలితాలలో 552 మార్కులతో షేక్ అబ్రార్ అహమద్, శ్రీ నిఖిల సంయుక్తంగా మొదటి స్థానంలో నిలవగా, 550 మార్కులతో యు.సిద్ధార్థ ద్వితీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల యాజమాన్య కార్యదర్శి డాక్టర్ చందా విజయ్ కుమార్, శాశ్వత సభ్యులు చందా శ్రీకాంత్, ప్రిన్సిపాల్ డా. భుజేందర్ రెడ్డి, విద్యా సలహాదారులు వాసుదేవులు, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ సంకతాల సంజీవ తదితరులు పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంధ్యారాణి, నవీన్, వాసంతి, భాగ్యలక్ష్మి, మహేంద్రనాథ్, నరసింహారెడ్డి, భాస్కర్, రాజశేఖర్, శ్రీకాంత్, రాజేశ్వరి తదితరులు విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన నాగుర్ల



**పరకాల, మే 02, (ప్రజా జ్యోతి) :** నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కానుగుల బంగారి బాబు సతీమణి మాజీ ఎంపీటీసీ కానుగుల సుజాత అనారోగ్యంతో ఇటీవల పరమపదించగా తన నివాసానికి వెళ్లి, పార్థివదేహానికి పూలమాలవేసి మాజీ సర్పంచిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు వారితోపాటు నాయకులు వరికెల కిషన్ రావు, ధర్మారావు, బాపు రావు, లోనే సతీష్, రాజు, దేవరావు, రాజీరు, కొమురయ్య, ఐలయ్య, బాబు, సతీష్, రవీందర్, స్వామి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కేవలం రూ.999లకే 65 రక్త పరీక్షలు

### మెగా రక్త పరీక్ష శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### హెల్త్ ప్లస్ డయాగ్నిక్ సెంటర్ నిర్వాహకుడు సుంకరి లింగయ్య

తుంగతుర్తి, మే 2(ప్రజాజ్యోతి): తుంగతుర్తి మండల కేంద్రంలో నేడు హెల్త్ ప్లస్ డయాగ్నిక్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించే మెగా రక్త పరీక్షల శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు సుంకరి లింగయ్య అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ...అరవై ఐదు రకాల రక్త పరీక్షలు కేవలం 999/- రూపాయలకు మాత్రమే అందిస్తున్నట్లు తెలిపారు. మన శరీరంలో ఏం జరుగుతుందో మనకు తెలియక ప్రతిరోజు రోజువారిగా పని చేసుకుంటున్నటువంటి వ్యక్తి ఉన్నట్టుండి అనుకోకుండా గుండెపోటు, పక్షవాతం, లివర్ ప్రాబ్లమ్స్,కిడ్నీ సమస్యలు, షుగర్ లాంటి వ్యాధులకు గురై అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు. 40 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు ప్రతి ఆరు నెలలకు ఒకసారి పూర్తి బాడీ చెకప్ చేసుకోవడం ద్వారా మన ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని ఆరోగ్యాన్ని కాపాడు కోవచ్చున్నారు. అందుకోసం తుంగతుర్తి మండల కేంద్రంలో నాగారం రోడ్డు శ్రీ వెంకటేశ్వర హోటల్ (బీర పూల నారాయణ)పక్కన హెల్త్ ప్లస్ రక్త పరీక్ష కేంద్రం వద్ద రూ.3500 /- రూపాయల విలువగల టోటల్ బాడీ చెకప్, 65 రకాల (సిబిపి - 23,డయాబెటిక్ ప్రొఫైల్ - 3,లిపిడ్ ప్రొఫైల్ -9,లివర్ ఫంక్షన్ టెస్ట్ - 12,కిడ్నీ ప్రొఫైల్- 6,ఎలక్ట్రోలైట్ ప్రొఫైల్ - 3,క్యాల్షియం - 1,ఫాస్పరస్ - 1, ఐరన్ ప్రొఫైల్ - 4,థైరాయిడ్ ప్రొఫైల్ - 3 )రక్త పరీక్షలను కేవలం రూ.999/- రూపాయలకే అందిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. 8790195691 ఫోన్ నెంబర్ కు సంప్రదించాకలని కోరారు.

## ఉపాధిహామీ కూలీలకు టెంట్, మంచినీరు ఏర్పాటు

### మర్రిగూడ సర్పంచ్ వీరమళ్ళ శిరీషలోకేష్ గౌడ్

మర్రిగూడ, మే 02(ప్రజాజ్యోతి ): మర్రిగూడ సర్పంచ్ వీరమళ్ళ శిరీషలోకేష్ గౌడ్ ఉపాధిహామీ కూలీలు పనులు చేసే ప్రాంతాన్ని సందర్శించారు. అనంతరం కూలీల రిపోర్ట్ పెరుగుటకు గ్రామంలో ఉన్న కూలీలను పెంచాలని సూచించారు. అనంతరం సర్పంచ్ ఎండ తీవ్రత దృష్ట్యా కూలీల కోసం టెంట్,మంచి



నీటి క్యాన్లు,శీతల పానీయాలు అందజేశారు.
ఉపాధి హామీ కూలీలకు ఇబ్బంది కలగకుండా కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను గ్రామ ఆశా వర్కర్లు అందరు, గ్రామ పంచాయతీలాల్లో జరిగే పని ప్రదేశాలు వద్ద కూలీలకు పంపిణీ చేయాలని, మన మండలం వైద్య శాఖ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యూసుఫ్, ఫీల్డ్ అసిస్టెంట్ శారద, వార్డుసభ్యులు,కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## మట్టిలో మాణిక్యం రేష్మ

ఆలేరు, మే 2, ప్రజాజ్యోతి: క్రీడలతోపాటు చదువు చదువుతూ అత్యధిక మార్కులు సాధించి మట్టిలో మాణిక్యంగా పేరు పొందిన నోముల రేష్మ అని మాజీ సర్పంచ్ కోటగిరి పాండరీ అన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు



మండలంలోని మందనపల్లి మాజీ వార్డు నెంబర్ నోముల భాస్కర్ భాగ్య కుమార్తె రేష్మ ఇటీవల జరిగిన పదవ తరగతి పరీక్షలో సారాజిపేట ప్రభుత్వ పాఠశాలలో 554 /600 మార్కులతో మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. రేష్మ కు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నారి వీరస్వామి, నోముల రాజు, బండి బిక్షపతి, గుండు బాబు, మహేశ్వరి, సురేష్, బాబు ,శేఖర్ ,సత్యనారాయణ, మహేష్, శేఖర్, రాగులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆగ్రహం

ఆలేరు మే 2 ప్రజాజ్యోతి: గ్రామాలలో శానిటేషన్ విషయంపై పోలీస్ శాఖ నిర్వహిస్తున్న కార్యక్రమాలు నిజాలు మాట్లాడాలని వైద్య అధికారులు గ్రామాలలో చేస్తున్న సర్వే నిజాయితీగా చేయాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అధికా



రులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లలో భాగంగా నియోజకవర్గస్థాయి సమావేశం నిర్వహించి ఈ సమావే శానికి వారు హాజరై మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు చాలా పెండింగ్ లో ఉన్నాయన్నారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులను అడుగుతున్న సమయంలో ఒక్కసారిగా కాంగ్రెస్ కార్యకర్తలు వారిపై గొడవకు దిగారు. ఇక్కడ మాట్లాడవలసింది పార్టీలు కాదని ప్రజల సమస్యలు తెలుసుకుని మాట్లాడాలని సమాధానం ఇచ్చారు. పోలీస్ శాఖ వారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను గొడవ సద్దిపు చ్చేందుకు చూశారు.

## ప్రతి గడపకు సంక్షేమం చేరుస్తున్నాం: ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ, మే 2, (ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల




కార్యాచరణ కార్యక్రమం దేవరకొండ నియోజక వర్గంలో విజయవంతంగా కొనసాగుతోందని ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ తెలిపారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఆర్డీవో శ్రీ రమణారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. "ప్రజల వద్దకే పాలన" అనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ ద్వారా ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందుతున్నా యని పేర్కొన్నారు.సమీక్షా సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు నియోజకవర్గంలో గత రెండున్నర సంవత్సరాలుగా అమలవుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల పురోగతిపై సమగ్ర నివేదికలు సమర్పించారు.వ్యవసాయం, విద్య, వైద్యం, మిషన్ భగీరథ, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, మహాలక్ష్మి, గృహజ్యోతి, చేయూత వంటి పథకాల అమలు తీరును వివరించారు.ఎమ్మెల్యే అధికారులు ఇచ్చిన నివేదికలను పరిశీలిస్తూ, పనుల్లో ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా పారదర్శకంగా పని చేయాలని ఆదేశించారు.దేవరకొండ నియోజక వర్గంలో మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని ఎమ్మెల్యే తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, గ్రామీణ రహదారుల అభివృద్ధి, తాగునీటి సరఫరా, విద్యుత్ సదుపాయాల కల్పన వేగంగా కొనసా గుతున్నాయని వివరించారు.గ్రామీణ ప్రాంతాల పద్ధతుల్లో వ్యవసాయం చేయాలని రైతులకు సూచించారు.అలాగే గిరిజనుల చేతితో తయారైన వస్తువుల ప్రదర్శన స్టాళ్లను పరిశీలించి, వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు పెంచేందుకు ప్రభుత్వం తరఫున అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గిరిజన కళాకారుల ప్రతిభను ప్రోత్సహించడం ద్వారా వారి ఆర్థిక పరిస్థితి



అభివృద్ధి ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని పేర్కొన్నారు.సమీక్ష అనంతరం ఎమ్మెల్యే బాలు నాయక్ గ్రోమోర్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎరువుల ప్రదర్శన స్టాల్‌ను సందర్శించారు. రైతులకు అందిస్తున్న ఎరువుల నాణ్యత, వినియోగ విధానం గురించి తెలుసుకుని, శాస్త్రీయ మెరుగుపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓలు, తహసీల్దార్లు, వ్యవసాయ, వైద్య, విద్య, పంచాయతీరాజ్, ఆర్అండ్బీ, మిషన్ భగీరథ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వృద్ధులు, వికలాంగులకు ఇబ్బందులు కలగొద్దు

### మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య – పెన్షన్ పంపిణీలో అవ్యవస్థలపై ఆగ్రహం

నకిరేకల్, ప్రజాజ్యోతి: నకిరేకల్ మున్సిపాలిటీలో పెన్షన్ పంపిణీ విధానంపై మాజీ ఎమ్మెల్యే



చిరుమర్తి లింగయ్య తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఒకే కేంద్రంలో పెన్షన్లు పంపిణీ చేయడంతో వృద్ధులు, వికలాంగులు ఎండలో గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలో దాదాపు 3 వేల మంది పెన్షన్‌దారులు ఉండగా, ఒకే కేంద్రంలో పంపిణీ చేయడం సరైన విధానం కాదన్నారు. బాబాసాహెబ్ గూడెం, మూసీ రోడ్, చీమలగడ్డ ప్రాంతాలతో పాటు మరో అదనపు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని పోస్టాఫీస్ అధికారులు, మున్సిపల్ కమిషనర్‌కు సూచించినట్లు తెలిపారు. పెన్షన్ కేంద్రాల వద్ద టెంట్లు, తాగునీరు, కూర్చునే



ఏర్పాట్లు కల్పించాలని డిమాండ్ చేశారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఇలాంటి సదుపాయాలతో సక్రమంగా పెన్షన్ పంపిణీ జరిగేదని గుర్తు చేశారు. పెన్షన్ తీసుకునేందుకు వచ్చిన వృద్ధులు, వికలాంగులు కూడా తమకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. వెంటనే చర్యలు తీసుకుని ప్రజలకు గౌరవప్రదంగా, ఇబ్బందులు లేకుండా పెన్షన్ పంపిణీ చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రభుత్వాన్ని కోరారు.

## యువత చెడు అలవాట్లు, వ్యసనాలను దూరంగా ఉంచుకోవాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్గొండ మే 02(ప్రజాజ్యోతి ప్రతినిధి): యువత ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలంటే చెడు అలవాట్లు, వ్యసనాలను దూరంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. శనివారం నల్గొండ క్లాక్ టవర్ సెంటర్లో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా, మాదకద్రవ్యాల దుర్వినియోగం నివారణపై అవగాహన కల్పించేందుకు పోలీస్ మరియు ఉమెన్ & చైల్డ్ సేఫ్టీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి అతిథులుగా జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలంటే చెడు అలవాట్లు, వ్యసనాలను దూరంగా ఉంచుకోవాలని సూచించారు.



యువత క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకుంటేనే విజయాన్ని సాధించగలరని తెలిపారు. యువత "మత్తు పదార్థాలకు నో చెప్పండి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరండి" అని సమాజ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబం మరియు సమాజానికి తీవ్ర హానిని కలిగిస్తుందని తెలిపారు. ముఖ్యంగా యువత చెడు స్నేహితుల ప్రభావం, ఆసక్తి లేదా ఒత్తిడి కారణంగా డ్రగ్స్ వైపు మళ్లడం ప్రమాదకరమని హెచ్చరించారు. డ్రగ్స్ వినియోగం వల్ల మెదడు, గుండె, కాలేయం వంటి ముఖ్య అవయవాలు దెబ్బతింటాయని, మానసికంగా ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యలు తలెత్తుతాయని పేర్కొన్నారు. అలాగే చదువుపై దృష్టి కోల్పోవడం, కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు, నేరాలకు దారితీసే పరిస్థితులు ఏర్పడ వచ్చని తెలిపారు. ఎవరైనా డ్రగ్స్ ఆఫర్ చేసినప్పుడు స్పష్టంగా "కాదు" అని చెప్పాలని, చెడు స్నేహితులను దూరంగా ఉంచుకోవాలని సూచించారు. అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినప్పుడు వెంటనే 100 లేదా 1908 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు. డ్రగ్స్ వినియోగం చట్టపరంగా నేరమని, దీనిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం డ్రగ్స్ వినియోగం పై వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రమేష్, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, టూ టౌన్ సిఐ రాఘవరావు, వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ మహాలక్ష్మయ్య, ఉమెన్ & చైల్డ్ సేఫ్టీ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వారం రోజుల్లో ధాన్యం తరలింపు పూర్తి చేయాలి

### రైతుల నుంచి డబ్బులు వసూలు చేస్తే క్రిమినల్ కేసులు : వేముల హెచ్చరిక

నకిరేకల్, ప్రజా జ్యోతి: వారం రోజుల్లో పిఎ సి ఎస్, పిపిసి సెంటర్లలో ఉన్న వరి ధాన్యాన్ని లారీల ద్వారా మిల్లులకు త్వరగా తరలించాలని ప్రభుత్వ విప్ క్రిమినల్ కేసులు పెడతామని ఎమ్మెల్యే తెలిపారు. లారీల కొరత బాగా ఉండటంతో లారీ కాంట్రాక్టర్ ని పిలిచి రోజుకు 5 నుండి 6 లారీలను ప్రతి సెంటర్ కు పంపించాలని లేనియెడల కాంట్రాక్ట్





వేముల వీరేశం ధాన్యం కొనుగోలు సెంటర్ నిర్వాహకుడు శీలం నాగరాజుకు సూచించారు. ఈరోజు నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలంలోని నోముల, చీమల గడ్డలోని దాన్యం కొనుగోలు సెంటర్లను ప్రభుత్వ విఫ్ వేముల వీరేశం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు సెంటర్లలోని రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు సెంటర్లలో రైతుల వద్ద నుండి నిర్వాహకులు డబ్బులు వసూలు చేస్తున్నారా అనే విషయంపై ఆరా తీశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల వద్ద నుండి డబ్బులు వసూలు చేయడానికి ఎవరు ప్రయత్నించిన వారిపై క్యాన్సిల్ చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మిల్లులో లారీ యజమా న్యానికి ఇబ్బంది కలగకుండా వెంటనే అన్లోడ్ చేసేలా చూడాలని అధికార యంత్రాంగానికి ఎమ్మెల్యే సూచించారు. ఇప్పటివరకు 113 లారీలలో రైస్ మిల్లులకు ధాన్యం చేరవేయగా, 45 లారీలకు 150 మంది రైతులకు 3 కోట్ల 50 లక్షల 68 వేల 753 రూపాయలు బిల్లులు వచ్చి రైతులకు వారి అకౌంట్లో జమ అయ్యాయని ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. అనంతరం ధాన్యం కొనుగోలు రిజిస్టర్లు, స్టాక్ రిజిస్టర్లు, రైతు వారి రిజిస్టర్లు, సీరియల్ రిజిస్టర్లు, మ్యాచర్ రిజిస్టర్లు తనిఖీ చేశారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికతో అభివృద్ధికి దిశానిర్దేశం : ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్, ప్రజా జ్యోతి: నకిరేకల్‌లోని నారాయణ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో



నిర్వహించిన నియోజకవర్గ స్థాయి "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు ప్రభుత్వం 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ, మండల, నియోజక వర్గ స్థాయి సభలు నిర్వహిస్తోంద న్నారు. గత ప్రభుత్వం భారీ అప్పులు చేసి అభివృద్ధిని విస్మరించిందని విమర్శించారు. జూన్ నెల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహారం అందించే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు రూ.1 కోటి ప్రమాద బీమా, రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ప్రమాద బీమా కల్పిస్తున్నామని చెప్పారు. త్వరలో అర్హులైన వారికి కొత్త పింఛన్లు మంజూరు చేయనున్నట్లు



వెల్లడించారు. ప్రభుత్వ భూములను ప్రజాప్రతిని ధులు, అధికారులు సంరక్షించాలని, అభివృద్ధి కార్యక్రమాల అమలులో సమన్వయంతో పనిచే యాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్లు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాజ్యోతి వార్తకు స్పందన

– కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఐకెపి







**ఇందల్వాయి (ప్రజాజ్యోతి) మే. 2** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఎల్లారెడ్డి పల్లె రైతులు తమ వరి ధాన్యం కొనుగోలు చేయడంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా రోడ్డెక్కిన విషయం తెలిసిందే. ఈ సమస్యను నిన్నటి రోజు "ప్రజా జ్యోతి" పత్రికలో ప్రముఖంగా ప్రచురించారు. ఈ వార్తకు స్పందించిన సంబంధిత అధికారులు వెంటనే చర్యలు చేపట్టారు. దీంతో ఎల్లారెడ్డి పల్లె వద్ద ఐకెపి సెంటర్ ద్వారా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని తూకం వేసి నమోదు చేయడం, తగిన విధంగా కొనుగోలు చేయడం వంటి చర్యలు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ పరిణామంతో రైతులు కొంత ఊరట చెందారు. కొంతకాలంగా తమ ధాన్యం నిల్వలో ఉండిపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులు, ఇప్పుడు కొనుగోలు ప్రారంభమవడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సమస్యను వెలుగులోకి తీసుకువచ్చిన మీడియాకు వెంటనే స్పందించిన అధికారులకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఇకపై ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

### కొండాపూర్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో

## ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఉపాధ్యాయులకు సన్మానం

**సిరికొండ( ప్రజా జ్యోతి )మే 2** కొండాపూర్ గ్రామంలో ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులను వారికి విద్యను బోధించిన ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉమ్మడి కొండాపూర్ గ్రామ సర్పంచులు నీరటి మానస శ్రీధర్, భూక్యా మంజుల సంతోష్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో ముందంజలో ఉండాలని ఈ సంవత్సరం కాకుండా ప్రతి సంవత్సరం పదవ తరగతిలో100% శాతం ఉత్తీర్ణత తీసుకురావాలని కొండాపూర్ ప్రభుత్వ పాఠశాల పేరును నిలబెట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగుల రాజేశ్వర గౌడ్,కొండాపూర్ గెజిటెడ్ హెచ్ఎం లాల్ సింగ్ ఉపాధ్యాయులు వార్డు సభ్యులు వీడీసీ సభ్యులు ఆకుల శ్రీనివాస్, నల్ల బుచ్చన్న, గౌస్ ఉద్దీన్ రాంచందర్,చంద్రయ్య, విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

### నగర మేయర్ కూరగాయల

## ఉమారాణి రమేష్‌కు ఘన సన్మానం



**బాన్సువాడ ఆర్సి, మే 02 (ప్రజా జ్యోతి)** బోర్లం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ పుట్టి విజయలక్ష్మి--లక్ష్మణ్ దంపతుల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ నగర మేయర్‌కు సన్నిహితురాలు కూరగాయల ఉమారాణి రమేష్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బోర్లం గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యురాలు శ్రావణి దేవేందర్ రెడ్డి దంపతులు ఉమారాణి రమేష్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గృహప్రవేశ వేడుక ఆనందోత్సాహాల మధ్య నిర్వహించబడగా, అతిథులు నూతన గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

### చలివేంద్రంను ప్రారంభించిన

## మాచారెడ్డి మాజీ ఎంపీపీ లోయపల్లి నర్సింగ్ రావు





**మాచారెడ్డి మే 02.(ప్రజాజ్యోతి)** ఎల్లంపేట్ 1వ వార్డ్ మెంబెర్ కసాల వికాస్ గౌడ్ (సన్నీ) ఆధ్వర్యంలో చలివేంద్రంను ప్రారంభించిన మాచారెడ్డి మాజీ ఎంపీపీ లోయపల్లి నర్సింగ్ రావు"వేసవి తాపం పెరుగుతున్న కొద్దీ, ఎండ తీవ్రతతో బాటసారులు, ప్రయాణికులు తీవ్ర దాహార్తికి లోనవుతున్నారు. వారి దాహాన్ని తీర్చేందుకు, చల్లటి మంచినీరు అందించేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది ప్రయాణికులు, ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుచున్నాము." "మానవ సేవయే మాధవ సేవగా భావించి, అందరి సహకారంతో ఈ చలివేంద్రము ఎండకాలంలో బాటసారులకు దాహం తీర్చడం ఎంతో పుణ్యకార్యం."ఎండలు మండుతున్న ఈ సమయంలో చలివేంద్రాలు ఎంతో ఉపకరిస్తాయి. చలివేంద్రం వద్ద మంచినీరు వృథా చేయకుండా, అవసరమైనంత మాత్రమే తీసుకుని, ఇతరులకు కూడా అందుబాటులో ఉంచగలరని కోరడం జరిగినది."చలివేంద్రం ఏర్పాటు అనేది బాటసారుల దాహార్తిని తీర్చే ఒక మంచి ప్రయత్నం. ఇలాంటి సేవా కార్యక్రమాలను ప్రోత్సహించడం ద్వారా సమాజంలో మానవత్వం పెంపొందుతుంది." వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడం బాటసారులు, ఆసుపత్రికి వచ్చే రోగులు, ప్రయాణికులకు ఉపయోగకరం. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని తెలియజేయడం జరిగింది.నాయకులు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

– ఆర్డీవో రోడ్డ ప్రభాకర్



**నాగిరెడ్డిపేట్,మే2 (ప్రజాజ్యోతి):** రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని ఎలారెడ్డి ఆర్డీవో రోడ్డ ప్రభాకర్ అన్నారు.శనివారం నాగిరెడ్డిపేట్ మండలంలోని జప్తి జానకంపల్లి గ్రామంలోని తాండూర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఇప్పటివరకు జరిగిన ధాన్యం సేకరణ వివరాలను ఆయన పరిశీలించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్లు చేయాలనీ కొనుగోలు కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు.రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేటప్పుడు నాణ్యత ప్రమాణాలను పాటించాలని, తేమశాతం నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను,సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు.కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చిన,లారీల కొరతతో ధాన్యం కొనుగోళ్లలో తరలింపులో జాప్యం అవుతుందని రైతులు ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లగ వెంటనే డిఎం శ్రీకాంత్ తో మాట్లాడారు.జిల్లా ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని,రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని ఆర్డీవో తెలిపారు.ఆర్డీవో వెంట తహాశీల్దార్ బిక్షపతి,ఆర్ఐ మహేష్ చంద్ర,తాండూర్ సొసైటీ సీఈఓ మురలి ఉన్నారు.

## కేంద్ర అధికాలకు విన్నతి చేసిన బాల్కొండ సర్పంచ్





**ప్రజాజ్యోతి, బాల్కొండ:** శనివారంరోజు హైదరాబాద్‌లో ఆత్మనిర్భర్ పంచాయతీ కార్యక్రమంపై అవగాహన సదస్సులో నిజామాబాదు జిల్లా బాల్కొండ మేజర్ గ్రామ పంచాయతి సర్పంచ్ గాండ్ల రాజేష్ పాల్గొన్నారు.ఇందుకు వివరాలు ఇలా ఉన్నాయి.కేంద్ర ప్రభుత్వం మొదటగా తెలంగాణలోని సొంతగా నిధులు సమకూర్చుకుంటున్న గ్రామపంచాయతీలను గుర్తించి మరిన్ని కొత్త ఆలోచనతో మీ గ్రామానికి ఆదాయాన్ని సమకూర్చే ఆలోచనలను వారికి తెలియజేయండి అని కోరగా బాల్కొండ సర్పంచ్ గాండ్ల రాజేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అధికారులకు గ్రామ అభివృద్ధి కి స్వతహాశీగా ఎలా నిధులు సమాకుర్చుకోవాలో ఇందుకు కేంద్రం ఏవిధంగా సహాయం చెయ్యాలో వివరించడంతో సమావేశశీలో సర్పంచులతో పాటు అధికారులు స్పందిశీచడం జరిగింది.వెంటనే సభ వేదికపై ఉన్న కేంద్ర ప్రభుత్వ ఉన్నత అధికారి గ్రామీణ మంత్రిత్వ శాఖ అధికారి వివేక్ భరద్వాజ్ ఐ. ఏ. ఎస్, స్పందించి,సర్పంచ్ ఆలోచన విధానాన్ని మేచ్చుకున్నారు.ఇదే వేదికపై తెలంగాణ పంచాయతీ రాజ్ ప్రత్యేక కార్యదర్శి ఏం.దాన కిషోర్,మరియు పంచాయతీ రాజ్ కమిషనర్ డి. దివ్య,తో పాటు నాబార్డ్ డిప్యూటీ డైరెక్టర్ అజయ్ కుమార్ సూద్, బాల్కొండ సర్పంచ్ వివరించిన విధానాన్ని మేచ్చుకున్నారు.

### ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన

## మాచారెడ్డి మాజీ ఎంపీపీ లోయపల్లి నర్సింగ్ రావు







**మాచారెడ్డి మే 02.(ప్రజాజ్యోతి)** మాచారెడ్డి మండలం పరిధిలోని ఎల్లంపేట్ గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను మాచారెడ్డి మాజీ ఎంపీపీ లోయపల్లి నర్సింగ్ రావు ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. పేద ప్రజలకు సురక్షితమైన, గౌరవప్రదమైన నివాసాలను కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ద్వారా ఎన్నో సంవత్సరాలుగా గృహావసరాల కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాల కలలు సాకారమయ్యాయని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం సొంతింటిలో సంతోషంగా, ఆత్మగౌరవంతో జీవించాలన్నదే ప్రభుత్వ ఆశయమని, ఆ దిశగా నిరంతరం చర్యలు కొనసాగిస్తున్నామని తెలిపారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ కుటుంబాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాచారెడ్డి మాజీ ఎంపీపీ ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలపై దృష్టి సారించి, రోడ్లు, తాగునీరు, విద్యుత్ వంటి అంశాలలో ఎలాంటి లోటు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాంమోహన్, ఏఎంసి డైరెక్టర్ కొత్త అరవింద్, మాజీ ఎంపీటీసీ రేనా–చంద్రు నాయక్,మాజీ ఎంపీటీసీ మల్లయ్య,ఎల్లంపేట్ సర్పంచ్ అంజమ్మ–లక్ష్మీరాజాం,నడిమి తాండ సర్పంచ్ కములు, మరియు పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## పదోన్నతులు పోలీసుల్లో బాధ్యతను పెంచుతాయి

– నిజాయితీతో కూడిన సేవలే పోలీసులకు గుర్తింపు

– జిల్లా ఎస్పీ శ్రీ యం రాజేష్ చంద్ర



**కామారెడ్డి ప్రతినిధి మే 02. (ప్రజాజ్యోతి)** జిల్లా పోలీస్ శాఖలో క్రమశిక్షణ, నిబద్ధతతో విధులు నిర్వహించే సిబ్బందికి తగిన గుర్తింపు, గౌరవం తప్పనిసరిగా లభిస్తాయని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, తెలిపారు.సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న యన్. రామకృష్ణయ్య మరియు గాంధారి పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న యస్. రవికుమార్ కి అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఏఎస్ఐగా) పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన అధికారులు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు సమర్పించారు. అనంతరం జిల్లా ఎస్పీ వారికి ఏఎస్సై హోదా చిహ్నాలను అలంకరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు వ్యవస్థలో క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, గౌరవం లభిస్తాయి. పదోన్నతులు కేవలం హోదా మార్పు మాత్రమే కాదు, అది విధి నిర్వహణలో బాధ్యతను మరింత పెంచుతుంది. పదోన్నతి పొందిన సిబ్బంది తమ జీవనశైలిని మెరుగుపరుచుకుంటూ, ప్రజలకు మరింత చేరువగా ఉండి నిజాయితీతో సేవలు అందించాలి. పదోన్నతి పొందిన అధికారులు తమ విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా, నిజాయితీతో వ్యవహరించడంతో పాటు ప్రజలకు చేరువగా ఉండి సేవలను అందించాలని, శాఖ ప్రతిష్ఠను కాపాడే విధంగా ప్రతి చర్యలో క్రమశిక్షణను పాటిస్తూ ఉన్నత ప్రమాణాలను నెలకొల్పాలని ఆదేశించారు. ప్రజా భద్రత కోసం ఎన్నో ఏళ్లుగా చేసిన కృషికి ఈ పదోన్నతి ఒక గుర్తింపని, దీనిని ప్రేరణగా తీసుకుని భవిష్యత్తులో మరింత సమర్థవంతంగా, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు.

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను

## లబ్ధిదారులు త్వరితగతిన చేపట్టాలి

– మండల ప్రత్యేక అధికారి (డిఎల్పిఓ) సురేందర్



**నాగిరెడ్డిపేట్, మే2(ప్రజాజ్యోతి):** మండలంలోని ఆయా గ్రామాల లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి(డిఎల్పిఓ) సురేందర్ అన్నారు.శనివారం నాగిరెడ్డిపేట్ మండలంలోని పోచారం గ్రామంలో సందర్శించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మిస్తున్న ఇండ్లను ఆయన పరిశీలించారు.ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టాలని,నాణ్యత ప్రమాణాలు పాటించి నిర్మాణం చేపట్టాలని గుత్తేదారులకు ఆదేశించారు. నిర్మాణాలను త్వరగా పూర్తి చేసి గృహప్రవేశాలు చేపట్టాలని లబ్దిదారులకు సూచించారు.పోచారం గ్రామంలోని 16 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా,16 ఇంటి నిర్మాణంలో ఉన్నట్లు ఆయన తెలిపారు.అనంతరం గ్రామంలోని ప్రధాన వీధుల్లో తిరిగి మురికి కాలువలు,తాగునీటి సరఫరా నిర్వహణను పరిశీలించారు.ఎండ తీవ్రతలు ఎక్కువ ఉన్నందున గ్రామస్తులకు తాగునీటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయితీ కార్యదర్శికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలోగ్రామా సర్పంచ్ సంజీవులు,పంచాయితీ కార్యదర్శి భాస్కర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిరణ్ కుమార్,తదితరులున్నారు.

## ప్రేమ పెళ్లి.. యువతీ ఆత్మ హత్య..

**ప్రజా జ్యోతి, బాల్కొండ:** నాతో పెళ్లి చేసుకుంటానని కొన్నేలు ప్రేమాయణం సాగించి ప్రియుడికి ఇది వరకే పెళ్లి అయిందని తెలిసి ప్రియుడు తనకు మోసం చేసారని నాకు న్యాయం చేయ్యాలని ఏకంగా పాత పోలీస్ స్టేషన్ భవనం పై దూకిన సంఘటన బాల్కొండ లో జరిగింది.వివరాలు ఇలా ఉన్నాయి.నాకు న్యాయం చేయ్యాలని ఏకంగా పాత పోలీస్ స్టేషన్ భవనం పై దూకిన సంఘటన బాల్కొండ లో జరిగింది.వివరాలు ఇలా ఉన్నాయి.బాల్కొండకు చెందిన భాశెట్టి సాయికుమార్ తో 20 సంవత్సరాల యువతీ కొంత కాలంగా ప్రేమా యానశీ సాగించారని కానీ భాశెట్టి సాయికుమార్ ఇదీ వరకే పెళ్లి అయిందని తెలిసి ప్రియురాలు కలత చెంది నాకు న్యాయం చేయాలనీ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఎవరికి తెలియకుండానే కొద్దీ దూరంలో పాత పోలీస్ భవనం పైకి ఎక్కి కిందకు దూకేయడంతో ప్రాణాపాయం తప్పింది. వేణు వెంటనే ఆమెను ఆసుపత్రిలో చేర్చారు.

### బదిలీపై వెళ్తున్న

## పోలీసులకు ఘన సన్మానం





**రుద్రూర్ మే 02(ప్రజా జ్యోతి):** రుద్రూర్ పోలీస్ స్టేషన్‌లో గత ఐదేళ్లుగా విధులు నిర్వహించిన బదిలీపై వెళ్తున్న ముగ్గురు పోలీసు సిబ్బందికి శనివారం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఏ. రాజు నిజామాబాద్ వి టౌన్ పోలీస్ స్టేషన్‌కు, ఎం.ఏ. అంజాద్ బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్‌కు, ఎం.డి. యూసుఫ్ మొహినుద్దీన్ బోధన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు.రుద్రూర్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్ఐతో పాటు సిబ్బంది శాలువాలతో సత్కరించారు.వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సకాల జనులందరికి సంక్షేమ పథకాలు

– ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

– ప్రజల ఫిర్యాదులను స్వీకరించి, సమస్యలను పరిష్కరించాలి









**కామారెడ్డి ప్రతినిధి మే 02. (ప్రజాజ్యోతి)** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కామారెడ్డి నియోజకవర్గ స్థాయి సమావేశంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ హాజరుయారు. ఈ సందర్బంగా నియోజకవర్గంలో ఇప్పటి వరకు అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు లబ్దిదారుల వివరాలు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఆర్డిఓ గిరి, మున్సిపాల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు లక్ష్మి, రాజు, నియోజకవర్గ సర్పంచులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### 9 ఏళ్ల తర్వాత తూప్రాన్‌లో
# మార్కెట్ కమిటీ పునరుద్ధరణ

– రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్న కొత్త నాయకత్వం
– మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా పంజాల కీర్తన విఠల్ రెడ్డి




**తూప్రాన్ (ప్రజాజ్యోతి) మే 02:** మెదక్ జిల్లా తూప్రాన్‌లో కొత్త మార్కెట్ కమిటీ ఏర్పాటు అవడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో శనివారం రోజు పంజాల కీర్తన విఠల్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా ఘనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్‌గా మామిండ్ల కృష్ణ ముదిరాజ్, డైరెక్టర్లుగా సింగి మైపాల్ రెడ్డి, జక్కిడి ప్రభాకర్ రెడ్డి, నావబోత్ శ్రీనివాస్ గుప్తా, శెట్టి వెంకటేష్ గుప్తా, సంద వెంకటేష్ యాదవ్, గొల్లపల్లి సురేందర్ రెడ్డి, మహ్మద్ హమీద్, సత్యనారాయణ, దొడ్ల వెంకటేష్, దాసరి నాగరాణి లక్ష్మణ్‌లు బాధ్యతలు చేపట్టారు. ఇందులో భాగంగా వారు మాట్లాడుతూ, 9 ఏళ్ల తర్వాత మార్కెట్ కమిటీ ఏర్పాటు రైతులకు భారీ ఊరట కలిగించిందని తెలిపారు. ఉమ్మడి తూప్రాన్ మండలానికి కొత్త మార్కెట్ కమిటీ ఏర్పాటుతో రైతులకు వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు, అమ్మకాలలో మరింత సౌలభ్యం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గంగుమల ఎలక్షన్ రెడ్డి, మాజీ ఎంపీపీ పురం నవనీత రవి, ముదిరాజ్ మాజీ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు పంజాల సుధాకర్ రెడ్డి, సర్పంచ్‌లు, కాంగ్రెస్ నాయకులు హాజరై కొత్త చైర్మన్‌తో పాటు పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు.

### ఇష్ట పడి ఉన్నత
# చదువులు చదివి ప్రయోజకులు కావాలి

– సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ (గజినీ)
– పదిలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను సత్కరించిన సర్పంచ్




**కొల్చారం (ప్రజాజ్యోతి) మే 02:** పదిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి విద్యార్థులను సర్పంచ్ వెంకట్ గౌడ్ (గజిని) శనివారం సన్మానించారు. కొల్చారం మండలం అప్పాజీపల్లి గ్రామ విద్యార్థులు పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. 600 మార్కులకు గాను 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులను గ్రామ సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ (గజిని) సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు శాలువాలు కప్పి, మెమోటోలను అందజేశారు. రాబోయే రోజుల్లో ఉన్నత చదువులు చదివి, జీవితంలో ప్రయోజకులు కావాలని సర్పంచ్ విద్యార్థులకు సూచించారు. వారి విద్యా ప్రస్థానానికి ఇది ఒక స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. గ్రామానికి చెందిన చింతల మధు శ్రీ తండ్రి బాగయ్య 549, కి 5000/ రూ చింతల శివకోటి అందించారు. పీతిరి నర్సింలు తండ్రి శ్రీనివాస్ 536, సదాల చరణ్ తేజ్ తండ్రి శ్రీనివాస్ 533, చలం వర్షిత్ తండ్రి శ్రీహరి 531, రెడ్డి కర్ణాకర్ తండ్రి నర్సింలు 525, కన్నెబోయిన భవాని తండ్రి సిద్ధిరాములు 523, కన్నెబోయిన (బుడ్డెన్నోళ్ల) భరత్ తండ్రి బిక్షపతి 518, సమ్రిన్ ఫాతిమా తండ్రి మెరాజ్ పాషా 518, చరణ్ గౌడ్ తండ్రి మనోహర్ 503, సదాల మనోజ్ కుమార్ తండ్రి నర్సింలు 502బిమార్కులు సాధించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చలం నర్సింలు, వార్డ్ సభ్యులు సదాల నర్సింలు, వార్డ్ సభ్యులు మానేపల్లి సావిత్రి, కదూరి సుశీల, సదాల నర్సింలు, రామాంజం, పంచాయతీ సెక్రటరీ పణింద్ర కృష్ణ, కదూరి కుమార్, తిమ్మాకపల్లి ప్రభాకర్, చింతల సురేందర్, పితిరి రవి, నేరళ్ళ కృష్ణ అతినారం ప్రభాకర్, విద్యార్థిని విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీశ్రీశ్రీ దుర్గా భవాని, విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలకు
## మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి ఆహ్వాన శుభ పత్రిక అందజేత



**హవేలి ఘనపూర్ (ప్రజా జ్యోతి)మే 2** హవేలిఘనపూర్ మండలంలోని వాడి గ్రామంలో ఈ నెల 9 నుండి 11 తేదీల వరకు శ్రీశ్రీశ్రీ దుర్గా భవాని ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వాడి మాజీ సర్పంచ్ యామి రెడ్డి, చందాపూర్ సీనియర్ నాయకులు పడాల శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు మరియు ముదిరాజ్ సంఘం నాయకులు శనివారం హైదరాబాద్ కొంపల్లిలో మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మ దేవేందర్ రెడ్డి గారిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీ దుర్గా భవాని మరియు పెద్దమ్మ దేవి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలకు రావాల్సిందిగా ఆహ్వాన శుభ పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో వాడి మాజీ సర్పంచ్ యామి రెడ్డి, మాజీ ఎంపీటీసీ సిద్ధారెడ్డి, ఉప సర్పంచ్ నాగరాజు, నాయకులు శంకర్ రావు, ప్రతాప్ రెడ్డి, దుర్గ, శివయ్య, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిషేధాన్ని ఖచ్చితంగా అమలు చేయాలి



**సిద్దిపేట రూరల్, మే 02, (ప్రజాజ్యోతి):** పట్టణంలో ప్లాస్టిక్ నిషేధాన్ని కచ్చితంగా అమలు చేయాలని, ఆర్పీలు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ కడవేర్గు మంజుల రాజనర్సు సూచించారు. స్థానిక పట్టణంలోని 40వ వార్డు మోయినిపురలో మున్సిపల్ సాధారణ నిధులతో 25 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన మహిళా భవనాన్ని ఆమె వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, కమిషనర్ అశ్రిత్ కుమార్, స్థానిక కౌన్సిలర్ సాయి ఈశ్వర్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల సమావేశాల కోసం సుమారు 70 మందికి అనుకూలంగా ఈ భవనాన్ని నిర్మించామని తెలిపారు. అనంతరం 23వ వార్డులో హైదరాబాద్ రోడ్ వైపున ఐడిఎస్ఎండిటి నిధులతో సుమారు 1.43 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న షాపింగ్ కాంప్లెక్స్ పనులను ఆమె వైస్ చైర్మన్ కనకరాజు, కమిషనర్ అశ్రిత్ కుమార్, కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ చైర్మన్ కడవేర్గు రాజనర్సు, ప్రేరణ, శ్రీనాథ్, పృథ్వీ , బందారం రాజు తదితరులు పాల్గొన్నారు.

# మేలు రకం విత్తనాలతోనే అధిక దిగుబడి

– జీనెక్స్ కంపెనీ ప్రతినిధి బాల్ రెడ్డి



**కొండపాక, మే2 (ప్రజా జ్యోతి):–** నాణ్యమైన మేలు రకం విత్తనాల తోటి అధిక దిగుబడి సాధించవచ్చు అని జీనెక్స్ కంపెనీ ప్రతినిధి బాల్ రెడ్డి అన్నారు. శనివారం కొండపాక మండలం రవీంద్ర నగర్ లో క్షేత్రస్థాయి ప్రదర్శన నిర్వహించారు అందులో భాగంగా రైతులు రాములు కనకయ్యల వ్యవసాయ క్షేత్రంలో జీనెక్స్ రాజా వరి రకం చేనులో ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాల్ రెడ్డి మాట్లాడుతూ మేలు రకం విత్తనాలు వేయడం వలన అధిక పిలకలు వచ్చి మొక్క బలంగా ఉంటుందన్నారు. రోగాలకు తట్టుకొని గింజ అధిక బరువు వచ్చి అధిక దిగుబడి వస్తుందన్నారు. అనంతరం జీనెక్స్ వరి రకం పై రైతులకు పలు సూచనలు సలహాలు అందించారు.

# జిల్లాలో దిగ్విజయంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

– 99 రోజుల యాక్షన్ ప్లాన్ అమలు – జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్













**మెదక్ (ప్రజాజ్యోతి ) 02 మే** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం జిల్లాలో దిగ్విజయంగా జరుగుతున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గస్థాయి సమావేశం నిర్వహించారు. మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ , మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధికా భూపతి రాజు,, రామాయంపేట మున్సిపల్ చైర్మన్ లావణ్య, మున్సిపల్ వైస్ చైర్మన్లు మెదక్ దొంతి నరేష్ గౌడ్, , రామాయంపేట నబితా జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ముందుగా వివిధ శాఖల ద్వారా ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి నుండి గ్రామీణ ప్రాంతం వరకు ఈ కార్యక్రమాలు అమలు జరుగుతున్నట్లు తెలిపారు. వార్డు సభ్యులు, సర్పంచులు, కౌన్సిలర్లు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై అవగాహన కల్పించామని అన్నారు. చేపట్టిన కార్యక్రమాలను అన్ని శాఖలలో అమలు చేశామన్నారు. ప్రతి గ్రామం, మున్సిపాలిటీల్లో గ్రామసభలు నిర్వహించి శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేసి అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యంగా హెల్త్ కార్యక్రమాలు నిర్వహించి వైద్య పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. పోలీస్ రమణా శాఖ ద్వారా అరైవ్ ... అలైవ్ కార్యక్రమం నిర్వహించి రోడ్డు భద్రతపై కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామస్థాయిలో రోడ్డు సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. క్రైమ్ కంటే రహదారి ప్రమాదంలో చాలామంది మరణిస్తు న్నారని ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో జరగనున్న రైతు వారం, సంక్షేమ వారోత్సవాలు, చైల్డ్ సేఫ్టీ, నో డ్రగ్స్, వ్యవసా యం, యువజన సర్వీసులు, విద్య, మహిళలు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు ఉన్నాయని విజయ వంతంగా నిర్వహించాలని తెలిపారు. క్షేత్రస్థాయి వరకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, అభివృద్ధి కోసం ఇన్నోవేషన్ ఐడియాలు అమలు చేయాలని తెలిపారు. అంతకు ముందు వ్యవసాయ, ఉద్యానవన, ఇందిరమ్మ ఇండ్లు, వైద్య, మెప్మా, విద్యుత్ ఇందిరా మహిళా శక్తి, కళ్యాణ్ లక్ష్మీ షాదీ ముబారక్, న్యూ రేషన్ కార్డ్స్, పోలీస్ ప్రమాదాల నివారణపై, వివిధ శాఖల జిల్లా అధికారులు సమగ్ర కార్యచరణ ను వివరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, తహాసిల్దార్లు , ఎంపీడీవోలు వివిధ శాఖల జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలి

– పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి ఆదేశాలు – నార్సింగి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు




**మెదక్ (ప్రజాజ్యోతి)** నార్సింగి పోలీస్ స్టేషన్‌ను మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదవుతున్న కేసుల వివరాలు, రికార్డులను సమగ్రంగా పరిశీలించారు. పెండింగ్ కేసులను వేగవంతంగా పూర్తి చేసి, నిందితులకు చట్టపరంగా శిక్ష పడేలా నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రౌడీషీటర్లు, కేడీలు, అనుమానితులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై నిఘాను మరింత కట్టుదిట్టం చేయాలని సూచించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో ప్రజలు ప్రశాంతంగా జీవించేలా సమగ్ర భద్రత కల్పించాలని పేర్కొన్నారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా అధికారులు గ్రామాలను నిరంతరం సందర్శిస్తూ ప్రజలతో మమేకం కావాలని ఎస్పీ సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కల్పించాలని, తెలియని కాల్స్, సందేశాలు, లింకులు, ఓటీపీలు, బ్యాంకు వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని ప్రజలకు తెలియజేయాలని ఆదేశించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగంపై అవగాహన కల్పించాలని, మద్యం సేవించి వాహనం నడపడం, మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాలను ప్రజలకు వివరించాలని ఆదేశించారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరించాలని, వ్యాపారులు, ప్రజాప్రతినిధులు, స్థానికుల సహకారంతో మరిన్ని సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని ఎస్పీ తెలిపారు. అనంతరం సిబ్బందితో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకుని, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఎలాంటి సమస్యలున్నా నేరుగా తనను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట్ సీఐ వెంకట రాజా గౌడ్, ఎస్బీ ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, ఎస్ఐ సృజన, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్యానికి యోగా: 20 రోజుల ఉచిత శిక్షణ శిబిరం ప్రారంభం




**సిద్దిపేట, మే 02, (ప్రజాజ్యోతి):** ఆరోగ్యం అన్ని విజయాలకు పునాదని, యోగా ద్వారా శారీరక-మానసిక దృఢత్వం పెరుగుతుందని యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తోట అశోక్ తెలిపారు. సిద్దిపేట జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ , వ్యాస మహర్షి యోగా సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మైత్రివనం క్రాంతి ఉన్నత పాఠశాలలో ఉచిత వేసవి యోగా శిక్షణ శిబిరం శనివారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తోట అశోక్, ప్రముఖ యోగ గురువు తోట సతీష్, క్రాంతి స్కూల్ చైర్మన్ భగవాన్ రెడ్డి, యోగ శిక్షకురాలు శ్రీలత, చీఫ్ పాటర్న్ చిప్ప ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తోట అశోక్ మాట్లాడుతూ యోగా రంగంలో కూడా విద్యా, ఉద్యోగ అవకాశాలు పెరుగుతున్నాయని తెలిపారు. సిద్దిపేట యోగా క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో విజయాలు సాధిస్తున్నారని తెలిపారు. భగవాన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి, ఆరోగ్యం పెంపొందించడంలో యోగా కీలకమన్నారు. ఉచితంగా శిక్షణ శిబిరం నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. తోట సతీష్ మాట్లాడుతూ ఈ శిబిరం 20 రోజులపాటు కొనసాగుతుందని, శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు. ఆసక్తిగల వారు శ్రీలత 9666735448 నంబర్ లో సంప్రదించాలని సూచించారు. యోగ శిక్షకురాలు శ్రీలత మాట్లాడుతూ 7 సంవత్సరాల పైబడిన బాలబాలికలకు ప్రతిరోజూ ఉదయం 7 నుండి 8 గంటల వరకు శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. యోగ, ప్రాణాయామం, ధ్యానం, ఫన్ గేమ్స్ వంటి అంశాలు బోధించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టాలి

- కేటీఆర్‌తో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నేతల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి




**పరిగి, మే 02 (ప్రజాజ్యోతి) :** భారత్ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి రామారావు ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ముఖ్య నాయ కుల సమావేశంలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో పార్టీ బలోపేతం, రానున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం, కమిటీల నిర్మాణంపై విస్తృతంగా చర్చించినట్లు సమాచారం. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో చేపట్టాల్సిన కార్యాచరణపై నాయకులకు దిశానిర్దేశం చేసిన కేటీఆర్, స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి విజయాలు అందించిన పార్టీ నాయకులను అభినందించారు. ముఖ్యంగా పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పనితీరును ప్రత్యేకంగా మెచ్చుకున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పార్టీ శ్రేణులు ప్రజా సమస్యలపై మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికలకు ఇప్పటి నుంచే సమాయత్తం కావాలని పార్టీ నాయకులకు కేటీఆర్ పిలుపునిచ్చారు.

## సదానందం గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



**కొత్తూర్ మే 02 (ప్రజాజ్యోతి) :** కొత్తూర్ మున్సిపాలిటీకి చెందిన సీనియర్ నాయకుడు కడెంపల్లి సదానందం గౌడ్ ఇటీవల తన కుమారుడిని కోల్పోయిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి,మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. వారి వెంట మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ ఎంపిటిసిలు రాజేందర్ గౌడ్, బ్యాగరీ యాదయ్య తదితరులు ఉన్నారు.

## మానవ సేవే మాధవ సేవా

- హోప్ సేవలు మరింత ముమ్మరం
- హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయుమార్...

**శేరిలింగంపల్లి,మే 02 (ప్రజాజ్యోతి) :** మానవ సేవే మాధవ సేవా అని, ఆకలితో అలమటించే వారి ఆకలి తీర్చడంలో ఉన్న ఆనందం మరే దానంలో లేదని, హోప్ సేవలు మరింతముమ్మరం చేస్తున్నమని హోప్ ఫౌండేషన్ 'చైర్మన్ కొండ విజయ్ కుమార్ అన్నారు. ప్రతి శనివారం హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఈ శనివారం 182వ వారంను గంగారంలోని హోప్ కార్యాలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో సుమార్ 2500 మంది ప్రజలు పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా హోప్ సభ్యులు అన్ని జాగ్రత్తలు తీసుకొని వారికి ఏలోటు లేకుండా చూసుకుంటున్నారని తెలిపారు. అనేక సేవకార్యక్రమలు చేస్తున్న హోప్ ఫౌండేషన్ చర్మన్ తో పాటు సభ్యులను అభినందించారు...ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ మల్లికార్జున్‌కు అంతర్జాతీయ గౌరవం

**శేరిలింగంపల్లి,మే 02 (ప్రజాజ్యోతి):** మాజీ రక్షణ మంత్రి డాక్టర్ మల్లికార్జున్ కు అంతర్జాతీయ గౌరవం లభించింది. ప్రపంచంలో అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాల్లో ఒకటైన ఇటలీలోని బొలోనియాలో ఉన్న జాన్స్ హాప్కిన్స్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ ఇంటర్నేషనల్ స్టడీస్ (ఎస్ఏఐఎస్) క్యాంపస్‌లో కొత్తగా నిర్మించిన టెర్రస్‌కు 'డాక్టర్ మల్లికార్జున్ టెర్రస్' అని పేరు పెట్టారు. ఇది అంతర్జాతీయ స్నేహ సంబంధాలకు ప్రతీకగా నిలిచింది.ఈ టెర్రస్ ను ఎస్ఏఐఎస్ యూరప్ క్యాంపస్ భవన విస్తరణలో భాగంగా నిర్మించారు. విద్యార్థులు, అధ్యాపకులు, అతిథులు, ప్రముఖులు పరస్పరం కలుసుకునే వేదికగా ఉపయోగపడుతుంది. డాక్టర్ మల్లికార్జున్ 1969 తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి నాయకుడిగా ప్రజా జీవితంలో ప్రవేశించారు. అనంతరం రక్షణ, రైల్వే వంటి కీలక కేంద్ర మంత్రిత్వ శాఖలను నిర్వహించారు.ఆయన ఆరు సార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు.రెండుసార్లు మెదక్ లోకసభ నియోజకవర్గం,నాలుగు సార్లు మహబూబ్‌నగర్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించారు.జీవితాంతం తెలంగాణ రాష్ట్ర హక్కుల కోసం పాటుపడ్డారు.కాంగ్రెస్ ఫోరం ఫర్ తెలంగాణ స్థాపించారు.దీనికి నాయకత్వం వహించారు. ప్రపంచ స్థాయి వైద్య పరిశోధనలో ముందంజలో ఉన్న జాన్స్ హాప్కిన్స్ యూనివర్సిటీ వంటి సంస్థ ఆయనకు ఈ గౌరవాన్ని అందించడం విశేషం.డాక్టర్ మల్లికార్జున్ హైదరాబాద్‌లోని ఉస్మానియా మెడికల్ కాలేజ్ లో వైద్య విద్యను అభ్యసించిన విషయం విదితమే.డాక్టర్ మల్లికార్జున్ కుమారుడు మను మల్లికార్జున్ జాన్స్ హాప్కిన్స్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ ఇంటర్నేషనల్ స్టడీస్ (ఎస్ఏఐఎస్)లో ఇంటర్నేషనల్ రిలేషన్స్‌లో ఎంఏ పూర్తి చేశారు.పూర్వ విద్యార్థిగా ఈ ప్రత్యేక గౌరవ కార్యక్రమానికి తన వంతుగా సహకరించారు. బొలోనియాలో ఎస్ఏఐఎస్ లో మొదటి సంవత్సరం చదువుతున్న సమయంలో ఆయన స్టూడెంట్ గవర్నమెంట్ అసోసియేషన్ (ఎస్జీఏ)కు ఎన్నికయ్యారు.ఈ సమయంలో విశేషంగా సేవలందించారు. రెండో సంవత్సరంలో ఆయన వాషింగ్టన్ డీసీలో చేశారు.క్యాంపస్‌లో జరిగిన ఫలకావిష్కరణ కార్యక్రమంలో ఎస్ఏఐఎస్ యూరప్ రెక్టర్ రెనోడ్ డెహౌస్ సమక్షంలో మను మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మను మల్లికార్జున్ మాట్లాడుతూ... ఇది మనం దేశాలుగా,ప్రజలుగా కంటే ముందు మానవులం అనే విషయాన్ని తెలియజేస్తుందని తెలిపారు. ఇది ప్రతీకాత్మకమైనదే కావచ్చు, కానీ శాశ్వతంగా నిలిచిపోతుందన్నారు.ఆ ఫలకంపై ఇలా రాసి ఉంది.భారత్ లోక్‌సభ సభ్యులు, మాజీ మంత్రి, డాక్టర్ మల్లికార్జున్ (1941–2002) జ్ఞాపకార్థం.ఉస్మానియా మెడికల్ కాలేజీలో విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా పని చేసిన ఆయన ప్రస్థానం, ప్రజా సేవ, నాయకత్వం పట్ల ఆయనకున్న అంకితభావానికి స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

# 99 రోజుల ప్రజా పాలనతో అభివృద్ధి వేగం




- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**వికారాబాద్ ప్రతినిధి, మే 2(ప్రజా జ్యోతి) :** వికారాబాద్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని తెలంగాణ శాసనసభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. శనివారం సత్యభారతీ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల సమస్యలను స్థానికంగానే గుర్తించి వేగంగా పరిష్కరించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని చెప్పారు. గత రెండున్నర సంవత్సరాల్లో రూ.600 కోట్లతో రహదారులు నిర్మించామని, ప్రతి గ్రామంలో సీసీ రోడ్ల అభివృద్ధి చేపట్టామని వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మీ పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి ద్వారా ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, రుణమాఫీ, సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డులు వంటి పథకాలు ప్రజలకు అందుతున్నాయని తెలిపారు. అదనంగా ఇందిరమ్మ ఇళ్లు, కుటుంబ జీవన బీమా, విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. భూ సమస్యల పరిష్కారానికి ఆధునిక సాంకేతికతతో భూ రీసర్వే చేపట్టినట్లు పేర్కొన్నారు. వికారాబాద్ అభివృద్ధికి రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్, మెడికల్ కాలేజీ నిర్మాణం కొనసాగుతున్నదని తెలిపారు. జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ జిల్లాలో గ్రామ, మండల స్థాయిలో సభలు నిర్వహిస్తూ ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అసంపూర్తిగా ఉన్న పాఠశాల భవనాలను త్వరలో పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జెడ్పి సీఈఓ సుధీర్, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య, కమిషనర్ విక్రం సింహారెడ్డి, ఎంపీడీవో వినయ్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, వికారాబాద్ మర్పల్లి ఏఎంసీ చైర్మన్లు చాపల శ్రీనివాస్, మహేందర్ రెడ్డి లతోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, సర్పంచులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# 16,223 సోనాలికా ట్రాక్టర్ల ఏప్రిల్ నెల మొత్తం అమ్మకాలతో ఎఫ్ వై 27లోకి ప్రవేశం

- 35.6% వృద్ధితో పరిశ్రమను అధిగమించింది



**శేరిలింగంపల్లి,మే,02 (ప్రజాజ్యోతి):** భారతదేశపు నెం.1 ట్రాక్టర్ ఎగుమతి బ్రాండ్ అయిన సోనాలికా ట్రాక్టర్స్,16,223 ట్రాక్టర్ల ఏప్రిల్ నెల మొత్తం అమ్మకాలతో ఎఫ్ వై'27 ప్రయాణాన్ని బలంగా మరియు వ్యూహాత్మకంగా ప్రారంభించింది. పరిశ్రమలో అత్యధిక మార్కెట్ వాటాను సాధించిన వాటిలో ఇది ఒకటిగా నిలిచింది. దీని అద్భుతమైన 35.6% మొత్తం వృద్ధి దీనికి కారణం. ఇది పరిశ్రమ యొక్క 27% వృద్ధి (అంచనా) పనితీరును కూడా అధిగమించింది. తన 30వ మైలురాయి సంవత్సరంలో,రైతుల సామర్థ్యాన్ని,ఆదాయ సామర్థ్యాన్ని పెంచే అధునాతన వ్యవసాయ ఆవిష్కరణల మద్దతుతో,జీత్నే కా దమ్ (విజయ దమ్) అందించాలనే రైతు-మొదటి తత్వాన్ని ఈ సంస్థ కొనసాగిస్తోంది.ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ రామన్ మిట్టల్ మాట్లాడుతూ...మా చారిత్రాత్మక 30వ సంవత్సరంలో,ఏప్రిల్ నెలలో 16,223 ట్రాక్టర్లను విక్రయించి మా అత్యధిక పనితీరును నమోదు చేయడం,సాంకేతికత ఆధారిత వ్యవసాయం వైపు బలమైన మార్పును సూచిస్తుంది. రైతులకు జీత్నే కా దమ్ (విజయ దమ్) అందించాలనే గొప్ప నిబద్ధతతో మేము కొత్త ఆర్థిక సంవత్సరం 2027 ప్రయాణంలోకి అడుగుపెడుతున్నాము.మేము 35.6% బలమైన వృద్ధిని నమోదు చేసి, పరిశ్రమ పనితీరును అధిగమించి,ఈ రంగంలో అగ్రగామిగా మార్కెట్ వాటాను పెంచుకున్న సంస్థలలో ఒకటిగా నిలిచాము. రికార్డు స్థాయిలో ఆహార ధాన్యాల ఉత్పత్తి మరియు జీఎస్టీ రేట్ల తగ్గింపు తర్వాత పెరుగుతున్న యాంత్రీకరణతో,భారతదేశ వ్యవసాయ వృద్ధి కథ యొక్క తదుపరి దశ సాంకేతికత ఆధారిత ఉత్పత్తి శ్రేణి,నిరంతర అమలు వేగం ద్వారా నిర్వచించబడుతుంది. వాతావరణ అస్థిరత,పెరుగుతున్న పనితీరు అంచనాల ద్వారా గ్రామీణ సెంటిమెంట్ రూపుదిద్దుకుంటున్న తరుణంలో,సోనాలికా 19 లక్షలకు పైగా రైతులకు నమ్మకమైన భాగస్వామిగా నిలుస్తూ,దాని అధిక-నాణ్యత ట్రాక్టర్లు అన్ని రకాల అనువర్తనాలలో సజావుగా పనిచేస్తాయని నిర్ధారిస్తుంది. ప్రపంచంలోనే అతిపెద్ద సమీకృత ట్రాక్టర్ తయారీ ప్లాంట్,అధునాతన ఆర్‌డిడి సామర్థ్యాల మద్దతుతో,ఈ బ్రాండ్ కొనసాగుతుంది.

# సీఎంఆర్ ఎఫ్ చెక్కులను అందజేసిన వి జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, మే 02 (ప్రజాజ్యోతి) :** సీఎంఆర్ఎఫ్ అనేది కేవలం ఒక నిధి కాదు... అది నిరాశలో ఉన్నవారికి ఆశ,బాధలో ఉన్నవారికి బలం అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శనివారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పరిధిలో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ ఎఫ్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారుల కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యం లక్ష్యంతో ప్రతి కుటుంబానికి సంక్షేమం చేరేలా కృషి చేస్తున్నారని అన్నారు,ముఖ్యమంత్రి సహాయ నిధి కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలిచే ఒక గొప్ప ఆధారం అని,అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ సహాయాన్ని వినియోగించుకోవాలి అని తెలిపారు.ప్రభుత్వం ఎప్పుడూ ప్రజల పక్కనే ఉంటుంది,ముఖ్యంగా సంక్షోభ సమయంలో సీఎంఆర్ ఎఫ్ రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాణాలను రక్షించడంలో కీలక పాత్ర పోషించిందని,ఒక కుటుంబంలో ఎవ్వరైనా అనారోగ్యానికి గురైతే,ఆ కుటుంబం మొత్తం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటుందని.అలాంటి సమయంలో ప్రభుత్వం అందించే సహాయం ఎంతో మేలు చేస్తుందని అన్నారు..ఈ కార్యక్రమంలో నాయకులు ఏకే బాలరాజ్,రాములు గౌడ్,కనకమామిడి నరేందర్ గౌడ్,శేఖర్ ముదిరాజ్, కావూరి ప్రసాద్,పట్వారీ శశిధర్, సంజు, మోహన్ రెడ్డి, చిన్న, రాంచందర్ గౌడ్, యలమంచి ఉదయ్ కిరణ్, ముజీబ్, సుధాకర్, తిరుపతి, వెంకన్న, ప్రభాకర్, జావేద్ తదితరులు పాల్గొన్నారు.

# బాలానగర్ పోలీసులకు ఉచిత ఆరోగ్య శిబిరం... ఆరోగ్యంపై సీఐ కీలక సూచనలు!




**బాలానగర్, మే 02 (ప్రజా జ్యోతి) :** శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం శ్రమించే పోలీసుల కోసం బాలానగర్ పోలీస్ స్టేషన్ లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. నిరంతర ఒత్తిడితో కూడిన విధుల్లో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదనే ఉద్దేశంతో బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది కోసం శనివారం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆర్ఎస్సీ హాస్పిటల్స్ సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో నిపుణులైన వైద్యులు సిబ్బందికి పలు పరీక్షలు నిర్వహించారు. జనరల్ చెకప్, కంటి పరీక్షలు, షుగర్, బీపీతో పాటు కార్డియాలజీ, కీళ్ల నొప్పులకు సంబంధించిన పరీక్షలు చేశారు. పరీక్షల అనంతరం సిబ్బందికి ఉచితంగా మందులు అందజేసి, తగు జాగ్రత్తలు సూచించారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ"పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో మానసిక, శారీరక ఒత్తిడికి లోనవుతుంటారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి. సరైన సమయంలో భోజనం, యోగా, ధ్యానం వంటివి అలవర్చుకోవాలి" అని కోరారు. వైద్య సేవలు అందించిన ఆర్ఎస్సీ హాస్పిటల్ బృందానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# వేసవి సెలవుల్లో సమయాన్ని వృథా చేయకుండా నైతిక విలువలు, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలి

**ఫతేనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**

**బాలానగర్, మే 02 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలోని నేతాజీ కాలనీ పైప్ రోడ్డులో గల రివైవల్ చర్చ్‌లో పాస్టర్ మాథ్యూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరానికి ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులను ఉద్దేశించి సతీష్ గౌడ్ మాట్లాడుతూ "వేసవి సెలవుల్లో సమయాన్ని వృథా చేయకుండా ఇలాంటి శిక్షణ శిబిరాల్లో పాల్గొని నైతిక విలువలు, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలని అన్నారు. చదువుతో పాటు ఆటపాటలు, కళలు నేర్చుకుంటేనే బంగారు భవిష్యత్తు సాధ్యం" అని సూచించారు. అనంతరం పాస్టర్ మాథ్యూ, వారి టీమ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. "చిన్నారుల సర్వతోముఖాభివృద్ధి కోసం ప్రతి సంవత్సరం ఇంత చక్కని శిబిరం నిర్వహిస్తున్న మాథ్యూ పాస్టర్‌కి, వారి టీమ్‌కు నా హృదయపూర్వక అభినందనలు. మీ సేవలు సమాజానికి ఆదర్శం" అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చర్చ్ కమిటీ సభ్యులు, వాలంటీర్లు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, బిక్షపతి భాగయ్య సురేందర్, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చిన్నారులకు స్వీట్లు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు.



## డివిజన్ స్థాయిలో 'ప్రజావాణి' ప్రారంభం 30 రోజుల్లో ఫిర్యాదుల పరిష్కారం

కలెక్టర్ దీపక్ తివారి



**వికారాబాద్ ప్రతినిధి, మే 02 (ప్రజాజ్యోతి) :** జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న 'ప్రజా వాణి' కార్యక్రమాన్ని ఇకపై రెవెన్యూ డివిజన్ స్థాయిలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ దీపక్ తివారి తెలిపారు. ఈ కార్యక్రమానికి రాజస్వ మండల అధికారిని నోడల్ అధికారిగా నియమించి చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను 30 రోజులలోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, సాధ్యంకాని పక్షంలో తిరస్కరణకు గల కారణాలను దరఖాస్తుదారులకు తెలియజేయాలని సూచించారు. అందిన దరఖాస్తులను పోర్టల్‌లో నమోదు చేసి రసీదు ఇవ్వడం జరుగుతుందని, దరఖాస్తుదారులు తమ ఫిర్యాదు స్థితిని ఆన్‌లైన్‌లో తెలుసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా దరఖాస్తులు సమర్పించడానికి వచ్చే ప్రజలకు త్రాగునీరు, కూర్చోవడానికి సౌకర్యం, అత్యవసర వైద్య సేవలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం నుంచి డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## పరిగి మున్సిపల్‌లో కాంగ్రెస్ హవా..

నాలుగు కో-ఆప్షన్ స్థానాలు కైవసం



**పరిగి, మే 02 (ప్రజాజ్యోతి):** పరిగి మున్సిపాలిటీలో శనివారం నిర్వహించిన కో-ఆప్షన్ సభ్యుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాలుగు స్థానాలను కైవసం చేసుకుంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు ఏకగ్రీవంగా సభ్యులను ఎన్నుకున్నారు. ఎన్నికైన వారిలో మైనార్టీ కోటాలో అక్బర్ హుస్సేన్, క్రిస్టియన్ మైనార్టీ కోటాలో కమల ఆనంద్, ఎక్స్ అఫీషియో (జనరల్) విభాగంలో ఆనం ఆంజనేయులు, ఎక్స్ అఫీషియో (సీనియర్ సిటిజన్) విభాగంలో ఫిరంగి పద్మ ఎన్నికయ్యారు. ఈ సమావేశానికి ఎక్స్ అఫీషియో సభ్యుడిగా హాజరైన పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి నూతనంగా ఎన్నికైన కో-ఆప్షన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ అభివృద్ధికి తమ సలహాలు, సూచనలతో సహకరించాలని కోరారు. రాబోయే రోజుల్లో పరిగి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత వెంకటేష్, వైస్ చైర్మన్ ముడావత్ హన్మంత్ నాయక్, కౌన్సిలర్లు, కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ దరఖాస్తుల త్వరిత పరిష్కారానికి చర్యలు..

- పరిగి తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ వెంకటాచారి, ఆర్డీఓ వాసు చంద్ర



**పరిగి, మే 02 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకటాచారి, వికారాబాద్ డివిజన్ ఆర్డీఓ వాసు చంద్ర శనివారం పరిగి తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. మండలంలో పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని రికార్డ్ గది, సిబ్బంది గదులను పరిశీలించారు. రెవెన్యూ సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజల నుంచి వచ్చే అర్జీలను సకాలంలో పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటేశ్వరి, డిప్యూటీ తహసిల్దార్ విజయేందర్, ఆర్ఐ దివ్య, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా వరి కొనుగోలు: ఎమ్మెల్యే టీఆర్ఆర్



**ప్రజాజ్యోతి, పరిగి, మే 02 :** పరిగి మునిసిపాలిటీ పరిధిలోని సుల్తాన్‌పూర్‌లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల వరి కొనుగోలు విషయంలో ప్రభుత్వం నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడుతోందని తెలిపారు. రైతులు తమ వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో సులభంగా విక్రయించుకోవచ్చని, వారికి మద్దతు ధర అందేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, సజావుగా నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

## శాఖల వారీగా సమస్యల పరిష్కారం

## అర్హులకు సంక్షేమ ఫలాలు అందేలా పకడ్బందీ చర్యలు: కలెక్టర్ చిత్ర మిశ్రా వెల్లడి

కరీంనగర్ బ్యూరో, మే 2 (ప్రజాజ్యోతి ): పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని.. అందులో భాగంగా శాఖల వారీగా సమస్యలు పరిష్కరిస్తూ అర్హులకు సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ చిత్రమిశ్రా పేర్కొన్నారు. శనివారం గంగాధర మండలం పాపాయ పల్లిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగాచొప్పదండి నియోజకవర్గం స్థాయి సమావేశం★ నిర్వహించారు.



ఈ సమావేశానికి డిసిసి అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్, నియోజకవర్గస్థాయి క్లస్టర్ ఆఫీసర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్డిఓ మహేశ్వర్, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు.

స్త్రీ శిశు సంక్షేమం, స్థానిక సంస్థలు, ఇందిరమ్మ ఇల్లు, ప్రజావాణి సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. జిల్లా, మండల, గ్రామస్థాయి భారీగా దరఖాస్తులు పరిశీలించి పరిష్కరిస్తు న్నట్లు వివరించారు. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ అధికారులంతా సమన్వయంతో ముందుకు సాగుతూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ప్రభుత్వ పథకాలు పొందిన, పొందుతున్న లబ్ధిదారుల వివరాలు వివరించారు. రైతు బీమా, కళ్యాణి లక్ష్మి, రైతు భరోసా, మహాలక్ష్మి, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, చేయూత పెన్షన్లు , అంగన్వాడి కేంద్రాల సేవలు, ఆయిల్ ఫామ్ సాగు వివరాలు వివరించారు. ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూపార్టీలతో సంబంధం లేకుండా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తున్నట్లు వివరించారు. గతంలో రేషన్ దుకాణాల్లో దొడ్డు బియ్యం ఇచ్చేవారని.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సన్నబియ్యం ఇస్తూ పేదల కడుపు నింపుతుం దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఆర్టీసీ బస్సు, గృహలక్ష్మి, అర్హులకు ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల జారీ, తదితర పథకాలు.. త్వరలో ప్రవేశ పెట్టే పథకాలను వివరించారు గత ప్రభుత్వం వరి వేసుకుంటే ఉరేనని చెప్పిందని.. సన్న రకాలకు 500 బోనస్ ఇస్తూ రైతులకు అండగా ఉంటున్నామని వివరించారు. దేశంలో ఎక్కడలేని విధంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేశామని.. విద్యారంగాన్ని తీర్చిద్దేందుకు నియోజకవర్గానికి ఒక రెసిడెన్షియల్ స్కూల్ ను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. నాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి జేఎన్టీయూ ఇస్తే.. నేడు మరిన్ని వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు



### నియోజకవర్గంలోని ప్రాజెక్టులు పూర్తి చేస్తాం:

నియోజకవర్గంలోని ప్రాజెక్టులు పూర్తి చేసి రైతుల పాదాలు కడుగుతానని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. నారాయణపూర్ ప్రాజెక్టు పూర్తయితే చొప్పదండితోపాటు వేములవాడ నియోజకవర్గాలకు సాగునీటి కష్టాలు తప్పుతాయన్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టు భూసేకరణకు 23.5 కోట్లు మంజూరు చేశారని.. మరో 20 కోట్లు త్వరలో విడుదల అవుతాయని పేర్కొన్నారు.వచ్చే ఐదేళ్లలో నియోజకవర్గానికి మరిన్ని పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉపాధి కల్పిస్తానని అన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా పాలన చేస్తున్నట్లు వివరించారు చొప్పదండి ప్రజలు మాకు దేవుళ్లతో సమానమని నన్ను గెలిపించినందుకు చివరి రక్తపు బొట్టు వరకు ప్రజాసేవ చేస్తానని పేర్కొన్నారు.

### కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బంది రావద్దు:

కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఇబ్బంది పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని.. వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్, ఇతర అధికారులను కోరారు. క్షేత్రస్థాయిలో కేంద్రాలను తనిఖీ చేసి వాస్తవాలు తెలుసుకో వాలని పేర్కొన్నారు. తాను కూడా కేంద్రాలను తనిఖీ చేస్తానని.. గత ప్రభుత్వంలో మాదిరి ఇష్టానుసారం తూకంలో కోతలు విధించొద్దని ఆదేశించారు.

### సర్పంచులు ఊరి అభివృద్ధి పై దృష్టి సారించండి:

ఎన్నికల వరకే రాజకీయాలు చేయాలని.. ఎన్నికల తరువాత ఊరి అభివృద్ధి పై దృష్టి సారించాలని నూతన సర్పంచులకు సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## ఇటిక్యాల లో వచ్చే మంగళవారం జరిగే హిందూ సమ్మేళనం కరపత్రం ఆవిష్కరణ...

రాయికల్, మే 02 (ప్రజా జ్యోతి)

హిందూ సమ్మేళన సమితి ఇటిక్యాల శాఖ ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం కరపత్రం గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, విడిసి చైర్మన్, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ లు, మాజీ ప్రజాప్రతినిధులు, హిందూబంధువులు, ప్రజలు, హిందూ సమ్మేళన సమితి బాధ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటిక్యాల గడి ఆవరణలో మే-5 మంగళవారం సాయంత్రం 06.00 గంటల నుండి రాత్రి 09.00 గంటల వరకు ఆధ్యాత్మిక మహోత్సవం



కార్యక్రమం జరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇంటింటి నుండి ప్రతీ మహిళామూర్తి మంగళహారతులతో రావాలని మంగళహారతులతో వచ్చిన వారికి శ్రీగోమాతా ప్రతిమలు అందజేసి వేదపండితుల చేత గోపూజ చేయించడం జరుగుతుందని, భజన, సామూహిక శ్రీ హనుమాన్ చాలీసా పారాయణం వుంటుందని ఈ కార్యక్రమాలలో పాల్గొనే వారి యొక్క సకల గ్రహదోషాలు, భూతప్రేత పిశాచాలు, నరదిష్టి తొలగిపోయి సర్వసంకల్పాలు నెరవేరుతాయని అన్నారు. శ్రీశ్రీశ్రీ జగన్నాథ విష్ణువర్ధనాచార్యులు ఉభయ వేదాంత పండితులు గారిచే అనుగ్రహ భాషణం ఉంటుందని, ప్రధాన వక్త డాక్టర్ సాయిమధూకర్ జిల్లా సహకార్యవాహ్ బౌద్ధిక్ వుంటుందని అన్నారు. వచ్చే మంగళవారం రోజున అందరు తమ తమ ఇండ్లలో అలుకుచల్లుకుని మహిళలు మంగళహారతులతో రావాలని అన్నారు.

## పదిలో ప్రతిభ చాటిన విద్యార్థులకు సన్మానం

ఎండపల్లి, మే 2,

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పిసిసి కార్యవర్గ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి ,శనివారం రోజున శాలువాతో సత్కరించి అభినందించారు. మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన దర్శనాల అనుప్రియ, ఓ ప్రైవేట్ పాఠశాలలో విద్యను అభ్యసిస్తూ 600 మార్కులకు గాను 580 మార్కులు సాధించి అత్యంత ప్రతిభ కనబరిచారు, అలాగే అదే గ్రామానికి చెందిన ఎ.కమల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల



కొండాపూర్లో చదివి 600 మార్కులకు గాను 501 సాధించి ప్రతిభ కనబరిచారు, ఈ సందర్భంగా అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులతో కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు, ఈ సందర్భంగా శైలేందర్ రెడ్డి మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా రాణించడం అభినందనీయమని, గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యాభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,ఉపసర్పంచ్, విజయ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్నే జితేందర్ వార్డు సభ్యులు రామ్ రెడ్డి రాజు కుమార్ శ్రీనివాస్ హరి ప్రసాద్ మహేందర్ ఉపాధి హామీ సహాయకులు శ్రీనివాస్,తదితరులు ఉన్నారు,

## రాయికల్-ధావన్‌పల్లి ఆర్టీసీ బస్సు పునఃప్రారంభం

రాయికల్, మే 02 (ప్రజా జ్యోతి)

రాయికల్ మండలంలోని దావన్‌పల్లి వరకు ఆర్టీసీ బస్సు సేవలను శనివారం తిరిగి ప్రారంభించారు. గత ఎన్నో సంవత్సరాలుగా నిలిచిపోయిన ఈ బస్సు సర్వీస్ పునఃప్రారంభం కావడంతో ప్రాంత ప్రజల్లో ఆనందం వ్యక్తమైంది. ఆర్టీసీ అధికారుల సహకారంతో ఈ బస్సు ప్రారంభించడం జరిగింది. ఈ బస్సు ప్రారంభంతో వస్తాపూర్, ధర్మాజీపేట, ధావన్‌పల్లి, కట్కాపూర్, కైరిగూడెం, హోలియా నాయక్ తండ, తాట్లవాయి గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడనుంది. ముఖ్యంగా విద్యార్థులు, మహిళలు, ఉద్యోగస్తులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని స్థానికులు తెలిపారు. కట్కాపూర్ గ్రామంలో మహిళలు, గ్రామస్తులు కలిసి సర్పంచ్ ఎక్స్ ఎంపీపీ పడాల పూర్ణిమ తిరుపతి ఆధ్వర్యంలో బస్సుకు పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా బస్సు పునఃప్రారంభానికి కృషి చేసిన ఆర్టీసీ అధికారులకు పడాల పూర్ణిమ తిరుపతి మరియు గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి: బీఆర్ఎస్ డిమాండ్

ముస్తాబాద్, మే 2( ప్రజా జ్యోతి):

ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొంపెల్లి సురేందర్ రావు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరలను వరుసగా పెంచడాన్ని మండల బీఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండించారు. మూడు నెలల వ్యవధిలో మూడుసార్లు గ్యాస్ ధరలను పెంచడం ప్రజలపై, ముఖ్యంగా చిన్నచిన్న వ్యాపారులపై తీవ్ర భారం మోపుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇది పేదల పార్టీనా లేక ధనవంతుల పార్టీనా?" అని ప్రశ్నిస్తూ తెలంగాణ ప్రజలు ఈ విషయాన్ని గంభీరంగా ఆలోచించాలని సూచించారు.



మార్చి 7న ₹115, ఏప్రిల్ 1న ₹215, మే 1న ₹993 పెంపుతో ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ ధర మార్కెట్లో ₹3315 వరకు చేరిందని తెలిపారు. ఈ పెరుగుదల వల్ల చిన్న వ్యాపారులు, హోటల్ యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని దేశానికి తీసుకు వస్తామని ఇచ్చిన హామీపై కూడా ప్రశ్నలు లేవనెత్తుతూ, పదేళ్లకు పైగా అధికారంలో ఉన్నప్పటికీ ఆ హామీ ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు. బీజేపీ ప్రభుత్వం చిన్న వ్యాపారాలను లక్ష్యంగా చేసుకుని విధానాలు అమలు చేస్తోందని విమర్శించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు పూర్తయ్యాక ధరలు పెంచడం ప్రభుత్వ ఉద్దేశ్యాన్ని స్పష్టంగా చూపుతోందని పేర్కొంటూ, వెంటనే పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం కొనసాగిస్తుందని హెచ్చరించారు.

## రామానుజాపురం గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

గంభీరావుపేట ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి):

గంభీరావుపేట మండలం, మల్లారెడ్డిపేట రైతు వేదిక పరిధిలో శనివారం రోజున "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



– అన్నదాతల అవగాహన కార్యక్రమం" విజయవంతంగా నిర్వహించబడింది. అన్నదాతల అభివృద్ధి కార్యక్రమం (ఏప్రిల్ 27 – మే 23, 2026)లో భాగంగా జరిగింది.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా. ఆర్. సతీష్, అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు డా. సుధా రాణి, టీచింగ్ అసోసియేట్ గారు రైతులకు పంటల సమగ్ర నిర్వహణ, తక్కువ యూరియా వినియోగం, నేల ఆరోగ్యం పరిరక్షణ, సేంద్రియ వ్యవసాయ వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్ వరి పంటలో అందుబాటులో ఉన్న వివిధ రకాల వంగడాలు మరియు ప్రభుత్వ సబ్సిడీలపై రైతులకు అవగాహన కల్పించారు. ఆయిల్ పామ్ క్లస్టర్ ఇంచార్జ్ డి. హరీష్ ఆయిల్ పామ్ సాగు పద్ధతులు, నిర్వహణ మరియు రైతులు ఆయిల్ పామ్ సాగును విస్తరించి తమ ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు.వ్యవసాయ విస్తరణ అధికారి (ఏ ఈ ఓ) బి. ప్రవీణ్ వివిధ ప్రభుత్వ పథకాల అమలు విధానం, సబ్సిడీల వివరాలు మరియు రైతులు పొందే ప్రయోజనాలపై సమగ్రంగా వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిహెచ్. మహేష్, ఉప సర్పంచ్ ఎం. బాబు, సుమారు 55 మంది రైతులు హాజరై చురుకుగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. రైతులు కార్యక్రమంపై సానుకూలంగా స్పందించి, వ్యవసాయ అభివృద్ధికి ఇది ఎంతో ఉపయోగకరమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు జాన్ విశాల్ రాజు మరియు ఎం.డి. రిజ్వాన్ ఇబ్రహీం, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేరెళ్లలో వైభవంగా శ్రీ వేణుగోపాలస్వామి రథోత్సవం భక్తజన సంద్రమైన పురవీధులు

తంగళ్లపల్లి మే 2 (ప్రజాజ్యోతి):

తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల గ్రామంలో వెలసిన శ్రీ రుక్మిణీ సత్యభామా సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు పతాక స్థాయికి చేరుకున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం నిర్వహించిన దివ్య రథోత్సవం అంగరంగ వైభవంగా, కనుల పండుగగా సాగింది.పోటీపడి రథాన్ని లాగిన భక్తులు ఉదయం నాలుగు గంటలకే స్వామివారు రుక్మిణి, సత్యభామలతో కలిసి అలంకృత రథంపై కొలువుదీరారు. ఆలయం నుండి ప్రారంభమైన ఈ రథయాత్ర దాదాపు గంటన్నర పాటు గ్రామ పురవీధుల్లో అత్యంత కోలాహలంగా కొనసాగింది. "గోవిందా.. గోవిందా.." అనే నామస్మరణతో మారుమోగుతుండగా, చిన్న పెద్ద అనే తేడా లేకుండా భక్తులు స్వామివారి రథాన్ని లాగడానికి పోటీపడ్డారు. మహిళల కోలాటాలు, ఆధ్యాత్మిక గీతాలు మరియు ఆటపాటలు ఈ ఊరేగింపులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఆలయ విశిష్టతలు: భక్తులను మురిపించే 'మీసాల' వేణుగోపాలుడు ఈ ఆలయానికి ఉన్న కొన్ని ప్రత్యేకతలు భక్తులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి: విలక్షణ రూపం: సాధారణంగా సుకుమారంగా కనిపించే వేణుగోపాలస్వామి, ఇక్కడ 'కోర మీసాలతో' గంభీరంగా దర్శనమివ్వడం అత్యంత అరుదైన విషయం. ఈ అద్భుత రూపాన్ని చూడటానికి సుదూర ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చారు. రెండు శతాబ్దాల అఖండ దీపం: ఆలయ ప్రతిష్ఠ జరిగిన నాటి నుండి, అంటే సుమారు 200 సంవత్సరాలుగా గర్భాలయంలోని 'అఖండ నంద దీపం' నిర్విరామంగా వెలుగుతూనే ఉండటం ఇక్కడి ఆధ్యాత్మిక శక్తికి నిదర్శనం. కార్యసిద్ధి క్షేత్రం: ఆలయ ఆవరణలోని పంచవృక్షాల (జమ్మి, రావి, వేప, కృష్ణతులసి, మారేడు) చుట్టూ భక్తితో 21 రోజులు ప్రదక్షిణలు చేస్తే సంతాన ప్రాప్తి మరియు వివాహ కార్యసిద్ధి తప్పక జరుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం.పాల్గొన్న ప్రముఖులు ఈ రథోత్సవ వేడుకలో ప్రధాన అర్చకులు శ్రీ అమరవాది



వేణుమనోహరచారి, గ్రామ సర్పంచ్ పొన్నం లక్ష్మన్, ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు వివిధ గ్రామాల నుండి వచ్చిన వేలాది మంది భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. భక్తుల రద్దీ దృష్ట్యా కమిటీ సభ్యులు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేశారు.

## అన్నపూర్ణమ్మ ఫౌండేషన్‌కు ఉదార విరాళం

ముస్తాబాద్, మే 2( ప్రజా జ్యోతి:)

శనివారం రోజు అన్నపూర్ణమ్మ ఫౌండేషన్‌కు జలగం పద్మ రామారావు మరియు వారి కుమారుడు జలగం సంధ్య మనోహర్



రావు విలువైన సహాయం అందించారు. ఫౌండేషన్ అవసరాల కోసం 50 ప్లేట్లు, 50 గ్లాసులు అందజేశారు. అంతేకాకుండా, ప్రతి నెల ₹2000 రూపాయలు విరాళంగా అందిస్తానని హామీ ఇచ్చారు. వారి ఈ సేవా భావం ప్రశంసనీయం. సమాజ సేవలో భాగస్వామ్యం అవుతూ ఫౌండేషన్ కార్యకలాపాలకు తోడ్పడుతున్న వారికి అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

## క్రికెట్ జట్టుకు జెర్సీలు, క్రికెట్ బ్యాట్ లు పంపిణీ

చొప్పదండి, మే 2( ప్రజాజ్యోతి):

చొప్పదండి పట్టణంలో నిర్వహిస్తున్న చొప్పదండి ప్రీమియర్ లీగ్ సీజన్ 5 పోటీల సందర్భంగా శనివారం 13వ వార్డు డిఫెండింగ్ ఛాంపియన్ క్రికెట్ జట్టు ఆటగాళ్లకు కౌన్సిలర్ జిట్టా మంగాకుమార్ ఆధ్వర్యంలో నూతన జెర్సీలు ,క్రికెట్ బ్యాట్ లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన 13వ వార్డు కౌన్సిలర్ జిట్టా మంగ కుమార్ మాట్లాడుతూ, గత ఏడాది నిర్వహించిన సిపిఎల్–సీజన్ 4లో 13వ వార్డు జట్టు అద్భుత ప్రదర్శనతో విజేతగా నిలిచిందని గుర్తు చేశారు. అదే విజయ పరంపరను ఈ ఏడాది కూడా కొనసాగించాలని, డిఫెండింగ్ ఛాంపియన్స్‌గా క్రీడా స్ఫూర్తితో ఆడుతూ మరోసారి టైటిల్ సాధించాలని ఆటగాళ్లకు పిలుపునిచ్చారు.యువత క్రీడల్లో రాణించడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ పెంపొందుతాయని పేర్కొన్నారు. కౌన్సిలర్ లు రాజన్నల రాజు , 3వ వార్డు కౌన్సిలర్ చిల్ల అర్చన–శ్రావణ్ కుమార్ జట్టు సభ్యులు, స్థానిక క్రీడాభిమానులు పాల్గొన్నారు. కాగా కొత్త జెర్సీలు ధరించిన ఆటగాళ్లు ఈ సీజన్‌లో కూడా విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.



# సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ కార్యక్రమాలు: జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

- ప్రజా పాలన ప్రగతి ప్రణాళికతో ప్రజలకు విస్తృతంగా అవగాహన
- ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి






**సత్తుపల్లి మే02(ప్రజా జ్యోతి)** సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం వివిధ పథకాలను ప్రవేశపెట్టిందని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలతో ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యచరణ లో భాగంగా శనివారం సత్తుపల్లి లోని ఎమ్.ఆర్ గార్డెన్స్ నందు నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తో కలిసి పాల్గొన్నారు.సత్తుపల్లి నియోజకవర్గ స్థాయి శాఖల అధికారులు పలు ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. లబ్ధిదారుల వివరాలను వెల్లడించారు. అలాగే వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజలు తమ ప్రాంత సమస్యలను గురించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని 10 ముఖ్యాంశాలను అజెండాగా తీసుకొని 99 రోజులపాటు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే జిల్లా స్థాయిలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించడం జరిగిందని, గ్రామసభలు కూడా పూర్తి చేశామన్నారు. మండల స్థాయి సమావేశాల అనంతరం నియోజకవర్గ స్థాయిలోనూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా ప్రతి సంబంధిత శాఖాధికారి కట్టుదిట్టంగా పని చేయాలని సూచించారు. ముఖ్యంగా పింఛన్లు, రేషన్, విద్య, ఆరోగ్యం, తాగునీరు వంటి ప్రాథమిక అవసరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అభివృద్ధి కార్యక్రమాల అమలులో పారదర్శకత, నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, పనులను నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామ స్థాయి సిబ్బంది నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు సమన్వయంతో పనిచేస్తేనే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని అన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక కార్యక్రమ సభల్లో ప్రజల నుంచి అందిన వినతులు, ఫిర్యాదులను ప్రాధాన్యతగా తీసుకుని, వాటిని త్వరితగతిన పరిష్కరించడం ద్వారా ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం పెంపొందించవచ్చని పేర్కొన్నారు.ప్రభుత్వం రాబోయే పథకాల అమలుకు ప్రణాళికలు రూపొందిచారని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అల్పాహారం ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇంటర్ కళాశాలలలో మధ్యాహ్న భోజనం, ఇందిరమ్మ జీవిత బీమా, వికలాంగ విద్యార్థులకు వాహనాలు తదితర కొత్త పథకాల గురించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పెద్ద ఎత్తున ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రేషన్ కార్డులు కోసం అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని, తొందరగానే మంజూరు చేయడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ పేర్కొన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గృహ జ్యోతి పథకం ద్వారా పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, డైట్ చార్జీల పెంపు, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరా మహిళా శక్తి వడ్డీరహిత రుణాలు, రేషన్‌లో సన్నబియ్యం, రైతు భరోసా, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు అమలులో ఉన్నాయని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకంలో వచ్చిన సమస్యలను పరిష్కరించామని తెలిపారు. ప్రతి సోమవారం పురోగతికి అనుగుణంగా చెల్లింపులు జరుగుతున్నాయని చెప్పారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సమీపంలోకి తీసుకువచ్చే ఒక ముఖ్యమైన వేదికగా నిలుస్తోందన్నారు. నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ సమావేశాల ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి సమయపాలనతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగిలేటి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గంలో అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు మరియు ప్రజా ప్రతినిధుల సహకారంతో ఈ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం అయ్యి, గ్రామాలు పట్టణాలు అభివృద్ధి చెందాయని,ఎన్నో సమస్యలకు పరిష్కారం లభించాయని తెలిపారు. నిజమైన పేద కుటుంబాలకు చెందిన లబ్ధిదారులకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో పథకాలు అందుతాయని మరెన్నో పథకాలు త్వరలో పేద ప్రజలకు అందుతాయని దీమా వ్యక్తం చేశారు. ప్రజలందరికీ అన్ని శాఖ ప్రభుత్వ అధికారులు అందుబాటులో ఉండాలని, ప్రజలు తెలియజేసిన సమస్యలను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని, ప్రభుత్వానికి ఎటువంటి చెడ్డ పేరు తీసుకురావద్దని, ప్రభుత్వ అభివృద్ధిలో మీ అందరి సహకారం ఉండాలని స్థానిక ఎమ్మెల్యేగా నా పూర్తి సహాయ సహకారాలు మీ అందరికీ ఉంటాయని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రెహనా కమల్, కల్లూరు మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్, సత్తుపల్లి, కల్లూరు మార్కెట్ కమిటి చైర్మన్లు దోమ ఆనంద్ బాబు, నీరజ, కౌన్సిలర్స్, పంచాయతీల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, తహసీల్దార్లు, ఎంపీడీవో లు, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదనికి గురైన పంటను పరిశీలించిన అధికారులు



**చింతకాని మే02 ప్రజాజ్యోతి ప్రతినిధి** షేక్ సైదులు :తెలంగాణ ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో చింతకాని మండల వ్యాప్తంగా నిన్న జరిగిన అగ్ని ప్రమాదంతో రైతులు పంట నష్టంకి ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు నష్టపరిహారాన్ని అందించేటందుకు అధికారులతో పంట నష్టాన్ని అంచనా వేశారు. నిన్న మండల వ్యాప్తంగా జరిగిన అగ్ని ప్రమాదాల విషయమై స్థానిక శాసనసభ్యులు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకు వెళ్లిన నేపథ్యంలో.ఈరోజు బస్వాపురం గ్రామంలో మరియు పలు గ్రామాల్లో మండల రెవెన్యూ అధికారులు ఆయా గ్రామాలలో జరిగిన పంట నష్టాన్ని అంచనా వేశారు. ఈ కార్యక్రమంలో.మండల రెవెన్యూ అధికారి ఏకవీర, గ్రామ జిపిఒ మౌనికతో పాటుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నెబోయిన గోపి,బస్వాపురం సర్పంచ్ ఆవుల నరసింహారావు సయ్యద్ ఉస్మాన్, బొడ్డు కొండలరావు, దొడ్డ రాంబాబు, కన్నెబోయిన పాండురంగారావు, మామిడాల వెంకటేశ్వర్లు,లోయ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో మిస్ట్ అగ్రికల్చర్ డిప్లమా విద్యార్థుల ప్రతిభ



**సత్తుపల్లి మే02(ప్రజా జ్యోతి)** 2024-26విద్యా సంవత్సరంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీ- హైదరాబాద్ వారు నిర్వహించిన అగ్రికల్చర్ డిప్లమా2వ సంవత్సరం ఫైనల్ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో స్థానిక మదర్ తెరిసా అగ్రికల్చర్ డిప్లమో కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరిచి 100 శాతం ఫలితాలను సాధించారని మదర్ తెరిసా విద్యాసంస్థల ప్రెసిడెంట్ శ్రీ చలసాని సాంబశివరావు శనివారం తెలియజేశారు. అదేవిధంగా 2026 -2028 విద్యా సంవత్సరంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీ ద్వారా అగ్రికల్చర్ డిప్లమాలో ప్రవేశాలు పొందాలంటే తెలంగాణ ప్రభుత్వం మే 13 వ తారీకు,2026 లో నిర్వహించే పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షలో బైపిసి విభాగం నుండి అర్హత సాధించాలని, ఆ తర్వాత మెరుగైన ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీ హైదరాబాద్ వారు కౌన్సిలింగ్ ద్వారా ప్రవేశాలను కల్పిస్తారని, మా కళాశాలలో అగ్రికల్చర్ డిప్లమా మొదటి సంవత్సరం కు కౌన్సెలింగ్ ద్వారా 60 అడ్మిషన్స్ ఉన్నాయని, మీ సందేహాలను నివృత్తి చేసుకొనుటకు మా కళాశాలకు సంబంధించిన ఈ క్రింది మొబైల్ నెంబర్ సంప్రదించాలని 9640389819 ఆయన తెలియజేశారు. పరీక్షా ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులను, మదర్ తెరిసా విద్యాసంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ చలసాని హరి కృష్ణ అధ్యాపక బృందం అభినందించారు.

## అంగన్వాడి సెంటర్‌లో టిహెచ్ ఆర్ పంపిణీ చేసిన సర్పంచ్ తాళ్లూరి స్వప్న



**చింతకాని మే02ప్రజాజ్యోతి** ప్రతినిధి షేక్ సైదులు :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జగన్నాధపురం అంగన్వాడి సెంటర్లో టిహెచ్ ఆర్ గ్రామ సర్పంచ్ తాళ్లూరి స్వప్న పంపిణీ చేశారు. ఎండల తీవ్రత ఎక్కువ కావడంతో రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ సెంటర్లకు సెలవు దినాలు ప్రకటించింది. ఈనెల 1నుండి 31.వరకు కేంద్రాలకు సెలవులు ఇవ్వడంతో ఈ నెల మొత్తం రేషన్ శనివారం గర్భిణీ లకు,బాలింతలకు,6నెలల పిల్లల నుండి మూడు సంవత్సరాల వయసు పిల్లలకు,ప్రి స్కూల్ పిల్లలుకు(టిహెచ్ ఆర్ )బియ్యం పప్పు నూనె పాలు కోడిగుడ్లు లను టేక్ హోమ్ రేషన్ పంపిణి చేసారు ఈ కార్యక్రమంలో.అంగన్వాడీ టీచర్ కాసిమాల వెంకమ్మ,ఏఎన్ఎం రజిని,ఆశవర్కర్ బందెల అరుణ, ఆయా యరమాల పద్మ, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## బీపీఎల్ కుటుంబానికే ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం గృహం మంజూరు

- హౌసింగ్ పీడీ శ్రీనివాస్ - సమగ్ర విచారణలో ఆరోపణలు నిరాధారం
- అసత్య ప్రచారాలను నమ్మవద్దు
- పాలేరులో మంజూరైన ఇందిరమ్మ ఇంటిపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ




**పాలేరు ఆర్.సి మే 02 ప్రజా జ్యోతి** బీపీఎల్ కుటుంబానికే ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం గృహం మంజూరు చేసినట్లు, అసత్య ప్రచారాలను నమ్మవద్దనీ హౌసింగ్ పీడీ శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.పాలేరు గ్రామ పంచాయతీ పరిధిలో ఏప్రిల్ 29న నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఇందిరమ్మ లబ్ధిదారు నీలమ్మ మాట్లాడిన అంశంపై వివిధ మాధ్యమాలలో వస్తున్న ప్రచారాలపై లబ్ధిదారుని అర్హతపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు సమగ్ర విచారణ నిర్వహించారనీ, ఈ మేరకు కూసుమంచి మండల అభివృద్ధి అధికారి టి. జశ్వంత్ కుమార్ పంచాయతీ కార్యదర్శి, హౌసింగ్ ఏఈలతో కలిసి సంబంధిత లబ్ధిదారు పిల్లి నీలమ్మ ఇంటిని ప్రత్యక్షంగా సందర్శించి అర్హతలను పరిశీలించి జిల్లా కలెక్టర్ కు నివేదిక సమర్పించినట్లు తెలిపారు.విచారణలో లబ్ధిదారు కుటుంబం బీపీఎల్ వర్గానికి చెందినదిగా నిర్ధారించబడింది అని, వారి కుటుంబానికి ప్రస్తుతం ఎటువంటి భూమి యాజమాన్యం లేదని తేలిందన్నారు. ఫీల్డ్ విజిట్ సమయంలో గమనించిన నివాస గృహం గతంలో పాడు బడిన స్థితిలో ఉన్నట్లు గుర్తించారు.ఇందిరమ్మ కమిటీతో పాటు సంబంధిత అధికారుల సిఫార్సుల మేరకు గృహం మంజూరు చేపట్టినట్లు, కుటుంబ నేపథ్యం పరిశీలించగా, పిల్లి మల్లయ్య వృత్తిరీత్యా మత్స్యకారుడు కాగా, నీలమ్మ దినసరి కూలి కార్మికురాలిగా జీవనం సాగిస్తున్నారని తెలిసింది. గతంలో జీవనోపాధి అవసరాల కోసం కొంత భూమిని విక్రయించినట్లు, అలాగే ఒక సంతానాన్ని విదేశాలకు పంపేందుకు కొంత మొత్తం రుణం తీసుకున్నట్లు విచారణలో వెల్లడైందనీ, కుటుంబంలోని కుమార్తె ఇంజినీరింగ్ (జుజుజు) పూర్తి చేసినప్పటికీ ప్రభుత్వ ఉద్యోగంలో లేరనీ తెలిపారు.పై అంశాలన్నింటిని సమగ్రంగా పరిశీలించిన అనంతరం, గృహ మంజూరు పూర్తిగా ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే జరిగిందని, అర్హత లేని వారికి ఇళ్లు మంజూరు చేశారనే ఆరోపణలు అసత్యమని హౌసింగ్ పీడీ స్పష్టం చేశారు.ఇంకా, కుటుంబంలోని కుమారుడు ఉన్నత విద్య కోసం లండన్‌కు వెళ్లిన సందర్భంలో, మొత్తం 16,560 పౌండ్ల ట్యూషన్ ఫీజులో 16,000 పౌండ్లు యూనివర్సిటీ ఆఫ్ సాల్ఫోర్డ్ మాంచెస్టర్ నుండి గ్లోబల్ గోల్డ్ ఎక్సెన్స్ స్కాలర్‌షిప్ రూపంలో లభించినట్లు విచారణలో వెల్లడైందన్నారు. ఇది విద్యార్థి ప్రతిభను ప్రతిబింబించే అంశమని హౌసింగ్ పీడీ పేర్కొన్నారు.విచారణ సందర్భంగా పిల్లి నీలమ్మ మాట్లాడుతూ తాను మొదటిసారి వేదికపై మాట్లాడడంతో పొరపాటు పడ్డానని తెలిపారు. తమ కుమారుడు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన తర్వాతే లండన్‌కు వెళ్లారని, కుమారుడిని విదేశాలకు పంపేందుకు రుణం, తమ అత్త మామలకు సంబంధించిన సుమారు 1.25 గుంటల భూమిని అమ్మి బంధువులు డబ్బులు సమకూర్చారని వివరించారు.తమ కుమార్తె ఇంజినీరింగ్ పూర్తి చేసి ప్రైవేట్ రంగంలో పని చేస్తోందని, ప్రభుత్వ ఉద్యోగంలో లేదని స్పష్టం చేశారు. తమ కుటుంబం ఎన్నో కష్టాలు అనుభవించిందని, కొన్నిసార్లు ఆహారం కూడా లేక ఇబ్బందులు పడ్డామని, భర్త మత్స్యకారుడిగా పనిచేస్తుండగా తాను కూలి పనులు చేసి పిల్లలను చదివించా మని, ఎవరినీ మోసం చేయలేదని, దయచేసి తమపై తప్పుడు ప్రచారం చేయవద్దని ఆమె కోరారు.ఈ విషయంపై అసత్య ప్రచారాలను నమ్మవద్దని హౌసింగ్ పీడీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



**ఇల్లందు, మే 2, ప్రజాజ్యోతి:** మండలంలోని ఒడ్డుగూడెం గ్రామపంచాయతీలో అగ్నిప్రమాదంలో నష్టపోయిన మొక్కజొన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం అగ్నిప్రమాదంలో తీవ్ర నష్టం వాటిల్లిన్న పంటలను బిఆర్ఎస్ నాయకులు, మాజీ పిఏసిఎస్ వైస్ చైర్మెన్ బండారి శ్రీనివాస్, చల్లసముద్రం సర్పంచ్ ఏపే శంకర్, ఉప సర్పంచ్ గుగ్గిళ్ల నరేష్, చల్లసముద్రం మాజీ యంపిటిసి పూనెం లింగమ్మ లు పరిశీలించి రైతులను ఓదార్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరుగాలం కష్టించి పండించిన మొక్కజొన్న పంట చేతికొచ్చే సమయానికి అగ్నిప్రమాదంలో దగ్ధం అవడం ఆ రైతులను తీవ్ర కష్టాలపాలు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒడ్డుగూడెం పంచాయతీలో అగ్నిప్రమాదంలో నష్టపోయిన మొక్కజొన్న రైతులను ప్రభుత్వం ఆదుకొని ఆ రైతు కుటుంబానికి భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువజన నాయకులు భూక్య సురేష్, అయిలు నారాయణ గౌడ్, సోలం జనార్దన్, బానోత్ బనిషా, గుగ్గిళ్ల పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా బాధ్యతలు స్వీకరణ



**ఇల్లందు, మే 2, ప్రజాజ్యోతి:** ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి గా కాటం స్వరూప శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ బి. రవికుమార్ వద్ద నుండి బాధ్యతలు స్వీకరించారు. నూతన జడ్జి కి ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భూక్యా రవికుమార్ నాయక్, కార్యవర్గ సభ్యులు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం జడ్జి మాట్లాడుతూ బార్ అండ్ బెంచ్ పరస్పరం సహకారంతో కక్షిదారులకు న్యాయ సేవలు అందించాలని తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భూక్యా రవికుమార్ నాయక్, కార్యవర్గ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామివారికి లక్ష రూపాయల బంగారు ప్రతిమల సమర్పణ

- ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సమక్షంలో పర్సా వెంకట్ బంగారు ప్రతిమల అందజేత

**అన్నపురెడ్డిపల్లి, మే 2, ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం కాంగ్రెస్ నాయకుడు పర్సా వెంకట్ స్వామివారికి లక్ష రూపాయల విలువగల బంగారు ప్రతిమలను భక్తి పూర్వకంగా సమర్పించాడు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సమక్షంలో దేవాలయ అధికారులకు ఈ ప్రతిమలను అందజేశారు. ఈ సందర్భంగా పర్సా వెంకట్ మాట్లాడుతూ స్వామివారి కృపతో ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించాడు. దేవాలయ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమం భక్తి భావంతో నిర్వహించబడింది.




## అమరవాది సభ ఆంధ్రా వాళ్ళదే!

### ఆర్యవైశ్య మహాసభ అట్టర్ ఫ్లాప్!!
### తెలంగాణ నేతల బహిష్కరణ!!!
### రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం నేత మిడిదుడ్డి శ్యామ్ సుందర్



హైదరాబాద్, మే 2(ప్రజజ్యోతి): తెలంగాణ ఆర్యవైశ్య మహాసభలో ఆంధ్రా పెత్తనమే కొనసాగుతోందని, తెలంగాణ వైశ్యనేతలు దూరంగా ఉండటమే ఇందుకు కారణమని రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం నేత మిడిదుడ్డి శ్యాంసుందర్ ఆరోపించారు. రాష్ట్ర మహాసభ అధ్యక్షుడిగా అమరవాది లక్ష్మీనారాయణ హైదరాబాద్‌లో శనివారం పదవీ స్వీకార ప్రమాణం చేయగా, జరిగిన సభ ఆశించిన స్థాయిలో సాగకపోగా, అట్టర్ ఫ్లాప్ అయిందని ఆయన అన్నారు. కేవలం ఆంధ్ర నాయకులకే పరిమితమైన ఈ సభకు తెలంగాణ నేతలెవరూ హాజరు కాలేదని ఆయన చెప్పారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటనను విడుదల చేశారు. అమరవాది ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని తెలంగాణ ఆర్యవైశ్య నేతలు, ఆర్యవైశ్య ప్రముఖులు, ప్రజాప్రతినిధులు ముక్తకంఠంతో బహిష్కరించడం ద్వారా అమరవాది వర్గానికి గట్టి బుద్ధి చెప్పారని శ్యామ్ విమర్శించారు. ముఖ్యంగా వైశ్య పితామహుడు గంజి రాజమౌళి గుప్తా, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే గణేష్ గుప్త, వైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ సుజాత, వంటి హేమాహేమీలతో పాటు వైశ్య కార్పొరేషన్ మాజీ చైర్మన్లు కోలేటి దామోదర్, ఉప్పల శ్రీనివాస్ గుప్త, బొల్లం సంపత్ వంటి వారు అమరవాది ప్రమాణ స్వీకారానికి హాజరు కాలేదన్నారు. ప్రోటోకాల్ ఉన్న నాయకులు సైతం ఈ 'అక్రమ ఎన్నిక'ను నిరసిస్తూ దూరంగా ఉండటం, అమరవాది వర్గం పట్ల ఉన్న వ్యతిరేకతకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

గత 11 ఏళ్లుగా అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న అమరవాది వర్గానికి తెలంగాణ వైశ్య సమాజం ఈ విధంగా చెంపదెబ్బ కొట్టిందని శ్యాంసుందర్ మండిపడ్డారు. నిన్నటి వరకు ఆంధ్ర నేతలను విమర్శించిన వారే, నేడు టీజీ వెంకటేష్, కనకరాజు వంటి ఆంధ్ర నాయకుల అండ కోసం పాకులాడటం వారి ద్వంద్వ నీతికి నిదర్శనమని ధ్వజమెత్తారు. గతంలో శ్రీశైలం సత్రం విషయంలో ప్రాంతీయవాదాన్ని రెచ్చగొట్టిన అమరవాది, ఇప్పుడు తన పదవి కోసం ఆంధ్ర నేతలను ఆశ్రయించడం విడ్డూరంగా ఉందన్నారు. కేవలం 2–3 ఓట్ల సాంకేతిక మెజారిటీతో, అంగబలం, అర్థబలంతో గెలిచినంత మాత్రాన అది నిజమైన విజయం కాదని, తనకు వచ్చిన 520 ఓట్లు నీతినిజాయితీకి ప్రతీకలని ఆయన స్పష్టం చేశారు.

కేవలం కొద్దిమంది రైస్ మిల్లర్ల నాయకులతో తూతూమంత్రంగా సభ జరుపుకోవడం హాస్యాస్పదమని, ఈ అక్రమ పదవి శాశ్వతం కాదని ఆయన హెచ్చరించారు. వైశ్య మహాసభలో జరిగిన అక్రమాలు, అన్యాయంపై త్వరలోనే న్యాయస్థానం ద్వారా పోరాటం చేస్తామని, తప్పు చేసిన వారికి కోర్టు ద్వారా బుద్ధి చెబుతామని శ్యాంసుందర్ హెచ్చరించారు. పదవుల కోసం, వ్యాపారాల కోసం కొందరు బానిసలుగా మారవచ్చు కానీ, ఆత్మాభిమానం ఉన్న ఆర్యవైశ్య జాతి అన్యాయాన్ని ఎప్పుడూ సహించదని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ పేరుతో ఆంధ్రా నేతలతో సభ నిర్వహించి అమరవాది వర్గం ఏకాకిగా మిగిలిపోయిందని, భవిష్యత్తులో తమ సత్తా ఏంటో చూపిస్తామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

## కర్మన్ ఘాట్ ఆంజనేయుడి సేవలో అభిశేక్ శర్మ

మొదటిపేజీ తరువాయి..

ఉండగా, ఐపీఎల్ 2026లో సన్‌రైజర్స్ హైదరాబాద్ అద్భుత ప్రదర్శనలు చేస్తోంది. ఆడిన తొమ్మిది మ్యాచుల్లో ఆరు గెలిచి పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో ఉంది. టోర్నీ ఆరంభంలో కాస్త తడబడినప్పటికీ.. తిరిగి పుంజుకుని గత ఐదు మ్యాచుల్లో వరుసగా విజయాలు సాధించింది. కాగా అభిషేక్ శర్మ 9 మ్యాచుల్లో 425 పరుగులు చేశాడు. ఇందులో 40 ఫోర్లు, 31 సిక్సులు ఉన్నాయి. ఈ సీజన్‌లో అభిషేక్.. ఒక సెంచరీ, రెండు హాఫ్ సెంచరీలు బాది అద్భుతమైన ఫామ్‌ను కనబరుస్తున్నాడు.

## నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

### రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్గొండ మే 02(ప్రజాజ్యోతి ప్రతినిధి): నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ



శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని "న్యాక్" (నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్) లో నిర్వహించిన మెగా జాబ్ మేళాను ఆయన ప్రారంభించారు. అనంతరం నిరుద్యోగ యువతను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగ సమస్య అతిపెద్ద సమస్యగా ఉందని, అయితే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చదివిన చదువుకు ఉద్యోగం ఇచ్చే విధంగా కార్యచరణ ప్రణాళిక రూపొందించి ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన– ప్రగతి ప్రణాళికలో భాగంగా వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నదని, అందులో భాగంగా అన్ని జిల్లాలలో మెగా జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా ద్వారా 5000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించి అపాయింట్మెంట్ ఆర్డర్ ఇవ్వాలని ఆయన కంపెనీలతో కోరారు. యువత పెద్ద ఎత్తున జాబ్ మేళాకు వస్తున్నందున ఆదివారం కూడా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. నల్గొండ జిల్లా వ్యాప్తంగా సిమెంటు కంపెనీలు, రైస్ ఇండస్ట్రీస్, ఫార్మా తదితర అనేక కంపెనీలు ఉన్నాయని, అందువల్ల స్థానికులకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగం తో పాటు, కంపెనీలపై కూడా ఉందని అన్నారు. నిరుద్యోగ యువత ఎలాంటి ఉద్యోగం వచ్చినా ముందుగా చేరాలని, అనవసరంగా సమయం వృధా చేసుకోవద్దని, ఉద్యోగం చేస్తూ ఉన్నత ఉద్యోగాల కోసం చదువుకోవాలని, ప్రత్యేకించి గ్రూపు ఇతర ఉద్యోగాలకు చదువుకోవాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎంఎస్ ఎం ఈ కింద పరిశ్రమలు స్థాపించేందుకు అవకాశం ఉందని, దీని ద్వారా కూడా స్వయం ఉపాధి పొందవచ్చని అన్నారు. గతంలో తన హయాంలో నిర్వహించిన జాబ్ మేళా ద్వారా 18,400 మందికి ఉద్యోగాలు





ఇచ్చినట్లు ఆయన గుర్తు చేశారు. నల్గొండ జిల్లాలోని న్యాక్ సంస్థ అతిపెద్దదని, దీని ద్వారా అనేక వృత్తులలో శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. పట్టణంలో రోడ్లు, డ్రైన్లు, తాగునీటి సౌకర్యం అన్ని కల్పించామని అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదాలలో అనేక మంది చనిపోతున్నారని రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు రోడ్డు భద్రతను చట్టాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆయన జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. అదేవిధంగా ఇటీవల జిల్లాలో ఫార్మా కంపెనీలో సంభవించిన ప్రమాదాల పై మాట్లాడుతూ అన్ని కంపెనీలు భద్రత చర్యలను తప్పకుండా పాటించాలని చెప్పారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక ద్వారా నిర్వహిస్తున్న జాబ్ మేళాలో నిరుద్యోగ యువత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సుమారు 124 కంపెనీలు జాబ్ మేళాలో ఉద్యోగాలు ఇచ్చేందుకు రావడం జరిగిందని, ఇందులో ఐటి, బ్యాంకింగ్, కంప్యూటర్, బిజినెస్ సర్వీస్ వంటి రంగాలలో ఉద్యోగాలు పొందేందుకు అవకాశం ఉందని తెలిపారు. కంపెనీలు వారి వద్ద ఉన్న అన్ని ఖాళీలను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ మాట్లాడుతూ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం రావడం ద్వారా కుటుంబ ఆర్థిక పరిస్థితి మారుతుందని, ఇది మంచి అవకాశం అని అన్నారు. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ డైరెక్టర్ రాజేందర్రెడ్డి తదితరులు మాట్లాడారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ కలెక్టర్ వై. అశోక్ రెడ్డి డిప్యూటీ మేయర్ అష్రాఫ్ అలీ, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్ ,జిల్లా క్రీడలు, యువజన సర్వీసులు అభివృద్ధిలో శాఖ అధికారి అక్బర్ అలీ, పరిశ్రమల శాఖ జిఎం సతీష్, న్యాక్ అధికారులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## లక్షల్లో లావాదేవీలు..

మొదటిపేజీ తరువాయి..

రోజురోజుకు పెరుగుతున్న ఈ అలవాటు మానసిక ప్రశాంతతను దెబ్బతీస్తూ జీవితాలను నాశనం చేసే పరిస్థితికి తీసుకెళ్తోంది. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల భవిష్యత్తుపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### త్వరగా విజయం సాధించాలి" అనే ఆవేశం

ప్రస్తుత పరిస్థితుల్లో యువత దారి తప్పే ప్రధాన కారణాల్లో ఒకటి "త్వరగా విజయం సాధించాలి" అనే ఆవేశం. ఈ ఆలోచన సరైన దిశలో ఉంటే అభివృద్ధికి దారి తీస్తుంది. కానీ అది తప్పు మార్గాల్లోకి మళ్లితే వ్యక్తిగతంగా, కుటుంబ పరంగా, సమాజపరంగా నష్టాన్ని కలిగిస్తుంది. ఆన్‌లైన్ వ్యసనాలు, మోసపూరిత ఆఫర్లు, అసత్య ప్రచారాలు వంటి అంశాలు యువతను ప్రభావితం చేస్తూ ఉన్నాయి.

### అవగాహన – చర్యలే పరిష్కారం

ఈ సమస్యను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు. అక్రమ బెట్టింగ్ యాప్స్‌పై నిఘా పెంచి, సంబంధిత నెట్వర్క్‌లను ఛేదించాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు. అలాగే యువతలో అవగాహన పెంపు అత్యవసరమని అవగాహనే పరిష్కార మార్గం అని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా చెడు వ్యసనాలపై చైతన్యం తీసుకురావాలని నిపుణులు చెబుతున్నారు. "త్వరగా డబ్బు సంపాదన" అనే మాయలో పడకూడదని హెచ్చరిస్తున్నారు. బెట్టింగ్ యాప్స్‌లో గెలుపు కంటే నష్టాలే ఎక్కువగా ఉంటాయని గుర్తు చేస్తున్నారు. చదువు, నైపుణ్యాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచిస్తున్నారు.




### సామాజిక బాధ్యత అందరిదీ

ప్రభుత్వాలు గ్యాంబ్లింగ్, బెట్టింగ్ గంజాయి వంటి వ్యసనాలపై ఎంత కఠినంగా వ్యవహరించిన, ప్రజలలో చైతన్యం కోసం సామాజిక మాధ్యమాల్లో అవగాహన కార్యక్రమాలు చేస్తున్న కూడా సమాజంలో మార్పు రావలసిన అవశ్యకత ఎంతైనా ఉంది. సమాజంలోని ప్రతి ఒక్కరూ కలిసి ఈ సమస్యపై చైతన్యం తీసుకురావాల్సిన అవసరం లేకపోలేదు. తల్లిదండ్రులు పిల్లల మొబైల్ వినియోగాన్ని పర్యవేక్షించడం, ఉపాధ్యాయులు అవగాహన కల్పించడం, పోలీసులు కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా మాత్రమే ఈ ప్రమాదాన్ని తగ్గించవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్ ఆకర్షణ కాదు... భవిష్యత్తును నాశనం చేసే ఉచ్చు అని గుర్తుంచుకోవాలి.

## హర్మూజ్ జలసంధిపై కొత్త నియమాలు

మొదటిపేజీ తరువాయి..

మీడియా పేర్కొంది. అరేబియా గల్ఫ్, హోర్ముజ్ జలసంధి మీదుగా విస్తరించి ఉన్న దాదాపు 2 వేల కిలోమీటర్ల ఇరాన్ తీర ప్రాంతంపై తమ పర్యవేక్షణ ఉంటుందని ఐఆర్‌జీసీ నావికా దళ కమాండర్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఆ మార్గంలో రవాణాపై త్వరలోనే కొత్త నిబంధనలను అమలు చేస్తామని తెలిపారు. తమ చర్యలు ఇరాన్ ప్రజలకు గర్వకారణంగా ఉంటాయన్నారు. సముద్ర భద్రతను బలోపేతం చేయడం, విదేశీ జోక్యాన్ని తగ్గించడం, ప్రాంతీయ నియంత్రణను పెంచడం, వాణిజ్య మార్గాలను తమ ఆధీనంలో ఉంచడమే ఆ నిబంధనల లక్ష్యాలని తెలిపారు. హోర్ముజ్ జలాలు భద్రత, అభివృద్ధికి మూలంగా మారాలని తాము కోరుకుంటున్నట్టు ఐఆర్‌జీసీ పేర్కొంది . కాగా, 'పర్షియన్ గల్ఫ్ కేవలం నీలి జలాల కేంద్రం మాత్రమే కాదు. అది మన గుర్తింపు. మన నాగరికతలో ఒక భాగం. ప్రపంచ దేశాల మధ్య అనుసంధాన కేంద్రం. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు కీలక మార్గం' అని ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ ఓ ప్రకటన విడుదల చేశారు. పర్షియన్ గల్ఫ్‌ను లక్ష్యంగా చేసుకుని కుట్రలు పన్నుతున్న విదేశీ బలగాలకు ఇది ఓ హెచ్చరికగా చూడాలి. పర్షియన్ గల్ఫ్, హర్మూజ్ జలసంధి విషయంలో కొత్త అధ్యాయం మొదలుకానుందని ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఐఆర్‌జీసీ నౌకాదళ విభాగం కీలక ప్రకటన చేసింది. పర్షియన్ గల్ఫ్, హర్మూజ్ జలసంధిలోని కీలక సముద్ర మార్గాలపై తమ నియంత్రణను బలోపేతం చేయాలనుకుంటున్నట్లు తెలిపింది. దీనికి సంబంధించిన సమీకరణాలు, నిబంధనలు సిద్ధమయ్యాయని.. సుప్రీం లీడర్ ఆదేశాలకు అనుగుణంగా వాటిని అమలుచేస్తామని వెల్లడించింది. ఇరాన్ ప్రజల శక్తిసామర్థ్యాలు,



గొప్పతనానికి ప్రతీకగా, జీవనోపాధి, ప్రాంతీయ భద్రతకు ఆధారంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం అని ఐఆర్‌జీసీ నౌకాదళం ఓ ప్రకటన చేసినట్లు ఇరాన్ అధికారిక మీడియా 'ప్రెస్ టీవీ' తెలిపింది. మరోవైపు.. హర్మూజ్‌లో అమెరికా తన దిగ్బంధనాన్ని కొనసాగిస్తోంది. ఇప్పటివరకు 42 నౌకలను అడ్డుకున్నామని యూఎస్ సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. ఇటీవల పర్షియన్ గల్ఫ్ దినోత్సవం సందర్భంగా హర్మూజ్ జలసంధికి సంబంధించి ఇరాన్ సుప్రీం లీడర్ ఓ సమగ్ర వ్యూహాత్మక ప్రణాళికను ఆవిష్కరించారు. ఈ కీలక జలమార్గంపై ఇరాన్ అధికారం, నిర్వహణ అంశాలను అందులో ప్రస్తావించారు. జలసంధి నుంచి వచ్చే ఆదాయాన్ని ఇరాన్ రియాల్స్‌లో వసూలుచేయడం, ఇరాన్‌పై ఆంక్షలు విధించిన, దురాగతాలకు పాల్పడిన దేశాల నౌకలు పరిహారం చెల్లించేలా చూడటం, నౌకల రాకపోకలను మా సైనికులే నియంత్రించేలా చూడటం వంటివి ప్రణాళికలో ఉన్నాయి.

## మందుపాతర పేలి ముగ్గురు జవాన్ల మృతి

కాంకేర్,మే2(ప్రజాజ్యోతి): కాంకేర్ జిల్లాలో భూమిలో ఉన్న మందు పాతరలను తొలగించే క్రమంలో ఓ మందుపాతర (ఐఇడి) పేలి ముగ్గురు జవాన్లు మృతి చెందారు. ఈ ఘటన శనివారం కాంకేర్–నారాయణ్‌పూర్ సరిహద్దు సమీపంలో జరిగింది. ఛోటేబెతియా పోలీస్ స్టేషన్‌కు చెందిన పోలీసుల బృందం మావోయిస్టులు అమర్చిన మందుపాతరలను తొలగించే క్రమంలోనే ఈ ఘటన జరిగింది. మృతి చెందిన వారు జిల్లా రిజర్వ్ గార్డ్ (డిఆర్‌జి)లు. ఇన్‌స్పెక్టర్ సుఖ్రామ్ వట్టి, కానిస్టేబుల్ కృష్ణ కొమ్రా, కానిస్టేబుల్ సంజయ్ గఢ్‌పాలేలు పోలీసులు ధృవీకరించారు. ఈ ఘటనలో మరొక కానిస్టేబుల్ పరమానంద్ కోమ్రా తీవ్ర గాయాలపాలయ్యారు. ఆయన ప్రస్తుతం చికిత్స తీసుకుంటున్నారు.







## డ్రగ్స్ నిర్మూలనకు ఉమ్మడి కృషి

సిరిసిల్ల,మే2(ప్రజాజ్యోతి): డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించి భావితరాలకు మంచి భవిష్యత్తు అందిద్దామని సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేశ్ బి. గితే పిలుపునిచ్చారు. డ్రగ్స్ రహిత తెలంగాణ వారోత్సవాల సందర్భంగా శనివారం సిరిసిల్లలో నిర్వహించిన 2ఐ రన్‌లో విద్యార్థులు, క్రీడాకారులతో కలిసి పాల్గొన్నారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. డ్రగ్స్, గంజాయి నిర్మూలన కోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి పౌరుడూ బాధ్యతగల వారిగా వ్యవహరించి, డ్రగ్స్ రహిత తెలంగాణగా మార్చడంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి పక్కా ప్రణాళికతో చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. డ్రగ్స్ వినియోగం వల్ల మెదడు, కిడ్నీలు, ఊపిరితిత్తులు దెబ్బతినడంతో పాటు, ఆరోగ్యం క్రమంగా క్షీణిస్తుందని చెప్పారు.

## అమెరికాలోనే ఇంధన ధరల మోత

మొదటిపేజీ తరువాయి..

ఇప్పటికే ఆర్థిక కష్టాల్లో ఉన్నామని, ఇంధన ధరలు విపరీతంగా పెరుగుతుండటంతో మరోదారి లేక ఈ నిర్ణయం తీసుకున్నామని సంస్థ వెల్లడించింది. 'అన్ని స్పిరిట్ ఎయిర్‌లైన్స్ సర్వీసులను రద్దు చేశాము. మా ప్రయాణికులు ఎయిర్‌పోర్టులకు వెళ్లవద్దని సూచిస్తున్నాము' అని ఎయిర్‌లైన్స్ మాతృసంస్థ స్పిరిట్ ఏవియేషన్ హోల్డింగ్స్ ఒక ప్రకటనలో తెలిపింది. కస్టమర్ సర్వీస్ అందుబాటులో లేదని కూడా సంస్థ వెబ్‌సైట్‌లో నోటీసు కనిపించింది. అయితే, ఇప్పటికే టికెట్లు కొన్న వారికి డబ్బుల రీఫండ్ పక్రియను త్వరలో ప్రారంభిస్తామని కూడా సంస్థ తెలిపింది.ఇక స్పిరిట్ ఎయిర్‌లైన్స్ కార్యకలాపాల నిలిపివేతపై కంపెనీ అధ్యక్షుడు, సీఈఓ డేవ్ డేవిస్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే కష్టాల్లో ఉన్న సంస్థ పునర్వ్యవస్థీకరణ ఎ÷–లాన్‌పై బాండ్ హోల్డర్స్‌తో మార్చి నెలలో అంగీకారం కుదిరిరిందన్నారు. అయితే, అకస్మాత్తుగా విమాన ఇంధన ధరలు పెరగడంతో పరిస్థితి చేయిదాటి పోయిందని అన్నారు. కంపెనీ కార్యకలాపాలను నిలిపివేయడం మినహా మరో దారి లేకుండా పోయిందని విచారం వ్యక్తం చేశారు. 'వ్యాపారాన్ని కొనసాగించేందుకు వందల మిలియన్ల నిధులు కావాలి. మా వద్ద అంత డబ్బు లేదు. నిధులను సమీకరించే అవకాశం కూడా లేదు. ఇది చాలా విచారకరమైన పరిణామం' అని అన్నారు. ఇరాన్‌తో యుద్ధం మొదలయ్యాక అమెరికాలో విమాన ఇంధన ధరలు రెండింతలు అయ్యాయి. దీంతో, అనేక ఎయిర్‌లైన్స్ ఇప్పటికే ఈ ఏడాది లాభాల అంచనాలను తగ్గించుకున్నాయి. కార్యకలాపాల విస్తరణపై పెట్టుబడులకు కూడా బ్రేక్ చెప్పాయి. అప్పుల భారం, కార్యనిర్వహణ వైఫల్యాల కారణంగా స్పిరిట్ ఎయిర్‌లైన్స్ 2024 నవంబర్‌లోనే దివాలా తీసినట్టు ప్రకటించింది. ఆ తరువాత పునర్వ్యవస్థీకరణ ఎ÷–లాన్‌లో భాగంగా మళ్లీ కార్యకలాపాలను ప్రారంభించింది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967